www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083




# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 10 గురువారం | ఏప్రిల్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 206
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal, Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




# ట్రేడ్ వార్ మొదలు

- అమెరికా-చైనా మధ్య ముదురుతోన్న ట్రేడ్ వార్
- చైనాపై 104% సుంకాలు విధించిన ట్రంప్ ప్రభుత్వం
- ట్రంప్ తోక కత్తిరించిన డ్రాగన్ కంట్రీ..!!
- యుఎస్ వస్తువులపై అదనంగా 84% సుంకాలు విధించిన చైనా
- చైనా ప్రకటనతో కుప్ప కూలిన అమెరికా స్టాక్స్

2



**వాషింగ్టన్ డిసి- నవభూమిబ్యూరో**

అమెరికా చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరింది. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చైనా వస్తువులపై విధించిన 104% సుంకాలను ఎదుర్కొంటూ,బీజింగ్ బుధవారం అమెరికా వస్తువులపై భారీ ప్రతీకార చర్యలు చేపట్టింది. చైనా ప్రభుత్వం అమెరికన్ వస్తువులపై అదనంగా 84% సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది. ఇది గతంలో విధించిన 34% సుంకంతో పోలిస్తే రెండింతలు ఎక్కువ. ఈ నిర్ణయం ఏప్రిల్ 10వ తేదీ నుండి అమలులోకి వస్తుందని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

చైనా ప్రకటనతో కుప్ప కూలిన అమెరికా స్టాక్స్ రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రకారం,చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మరో కీలక ప్రకటన చేసింది. 12 అమెరికన్ సంస్థలను ఎగుమతి నియంత్రణ జాబితాలో చేర్చడంతోపాటు, 6 అమెరికాకు చెందిన సంస్థలను జాబితా నుంచి తొలగించింది. ఈ చర్యలు అమెరికా కంపెనీలకు మరింత ఇబ్బంది కలిగించే అవకాశం ఉంది.చైనా ప్రకటన వెలువడిన వెంటనే, అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. స్టాక్ సూచిక ఫ్యూచర్స్ ఒక్కసారిగా భారీగా పడిపోవడంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందారు.


**ట్రంప్‌కు డ్రాగన్ షాక్**

ట్రంప్ ప్రభుత్వం చైనాపై 104% సుంకాలు విధించిన మరుసటి రోజే చైనా ఈ ప్రతీకార చర్యలు తీసుకుంది.ట్రంప్ విధించిన సుంకాలు ఏప్రిల్ 9వ తేదీ బుధవారం నుండి అమల్లోకి వస్తాయని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ తెలిపారు.చైనా గతంలో విధించిన సుంకాలను ట్రంప్ తప్పుబట్టారు. చైనా ప్రతిస్పందన కోసం ఎదురు చూస్తున్నానని, ఆ తర్వాత 100%

# సుంకాలతో చుక్కలు!

- అమెరికా టారిఫ్‌లు.. భారత్ వృద్ధికి ముప్పు?
- అమెరికా సుంకాలపై ఆర్‌బీఐ ఆందోళన
- వాణిజ్య యుద్ధ భయాలు, అమెరికా సుంకాల పెంపు
- భారత ఆర్థిక వ్యవస్థ ముందున్న సవాళ్లు
- మాకు ద్రవ్యోల్బణం కంటే వృద్ధి పట్ల ఆందోళన ఎక్కువ:ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

2





**న్యూఢిల్లీ- నవభూమిబ్యూరో**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సుంకాల (టారిఫ్‌ల) విధానం ప్రస్తుతం గ్లోబల్ వాణిజ్య వ్యవస్థపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. చైనా లాంటి దేశాలు అమెరికాకు ప్రతిగా సుంకాలు విధిస్తూ గట్టి సమాధానం ఇస్తుంటే, కొన్ని దేశాలు చర్చల బాట పడుతున్నాయి. ఈ పరిణామాలు అంతర్జాతీయంగా మాత్రమే కాక దేశీయంగా కూడా ఆర్థిక ఆందోళనలకు కారణమవుతున్నాయి. ఇప్పటివరకు ద్రవ్యోల్బణాన్ని ప్రధానంగా లక్ష్యంగా పెట్టుకుని కఠిన మానిటరీ పాలసీకి కట్టుబడి ఉన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా తీరుగా మారింది. ఇప్పుడు ద్రవ్యోల్బణం కంటే అమెరికా విధించిన సుంకాల వల్ల దేశ వృద్ధిపై పడే ప్రభావం గురించి ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే, 2025-26 ఆర్థిక సంవత్సరానికి దేశ వృద్ధి అంచనాలను 20 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.5 శాతంగా పరిమితం చేసింది. వృద్ధిపై ముప్పులు రెపో రేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గిస్తూ కేంద్ర బ్యాంక్ తీసుకున్న నిర్ణయాలపై మాట్లాడిన ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా, "ఇప్పుడు మాకు ద్రవ్యోల్బణం కంటే వృద్ధి పట్ల ఆందోళన ఎక్కువగా ఉంది" అన్నారు. అమెరికా టారిఫ్‌లు, వాణిజ్య యుద్ధం భయాలు, భౌగోళిక అస్థిరతలు వంటి అంశాలు

# 40 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ

- రూ. 2,737 కోట్లతో తెలంగాణ రైల్వే స్టేషన్ల అభివృద్ధి
- సీఎం రేవంత్‌రెడ్డికి గుడ్ న్యూస్ చెప్పిన ప్రధాని
- "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" ద్వారా అమలు
- ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు

2




**వాషింగ్టన్ డిసి- నవభూమిబ్యూరో**

భారతీయ రైల్వేను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" ద్వారా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తోంది. ఈ పథకం కింద, తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను రూ. 2,737 కోట్లతో ఆధునీకరించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2023 ఆగస్టు, 2024 ఫిబ్రవరిలో ముఖ్యమైన శంకుస్థాపనలు చేశారు. ఈ విస్తృత ప్రణాళికలో భాగంగా భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ కూడా అత్యాధునిక సౌకర్యాలతో పునర్నిర్మాణం చేపట్టారు. ఈ స్టేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉంది. ఇది కేవలం రవాణా కేంద్రంగా మాత్రమే కాక, ప్రసిద్ధ శ్రీ రామచంద్ర స్వామి ఆలయంకు ప్రవేశ ద్వారంగా ప్రసిద్ధి చెందింది. ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు, పర్యాటకులు ఈ స్టేషన్ ద్వారా భద్రాచలాన్ని సందర్శిస్తారు. "వేసవి ప్రత్యేక రైళ్లకు ఏపీలో హాల్ట్ స్టేషన్లు" చారిత్రక ప్రాధాన్యత భద్రాచలం రోడ్ స్టేషన్‌కు గొప్ప చరిత్ర ఉంది. నిజాం హయాంలో బొగ్గు రవాణా కోసం ఈ స్టేషన్ నిర్మించబడింది. అనంతరం హైదరాబాద్, విజయవాడ, వరంగల్ వంటి నగరాలతో కనెక్టివిటీ పెరిగి, ఇది కీలకమైన రైల్వే హబ్‌గా మారింది. ఇటీవల భద్రాచలం రోడ్ – సత్తుపల్లి మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మించబడింది, ఇది సింగరేణి కాలరీస్ కంపెనీ , దక్షిణ మధ్య రైల్వే సంయుక్త ప్రాజెక్టుగా అభివృద్ధి చెందింది. పురోగమిస్తున్న అభివృద్ధి పనులు ఈ స్టేషన్‌ను రూ. 25.41 కోట్ల అంచనా వ్యయంతో మరింత ఆధునికంగా

# తాగుతూ సినిమా చూడొచ్చు!

- మందు బాబులకు గుడ్ న్యూస్..
- ఇకపై సినిమా హాళ్లలో మద్యం అమ్మకాలు
- పీవీఆర్ ఐనాక్స్ వంటి కొన్ని మల్టీప్లెక్స్ చైన్‌లు
- థియేటర్లలో మద్యం అమ్మకాలకు అనుమతికై
- ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకున్న యజమానులు
- అభిమానులకు అద్భుతమైన ప్రీమియర్ అనుభూతిని అందించేందుకూ మద్యం విక్రయాలన్న యజమానులు

2



**న్యూఢిల్లీ- నవభూమిబ్యూరో**

భారతదేశంలో సినిమా హాళ్లలో మద్యం అమ్మకాలకు సంబంధించి స్పష్టమైన జాతీయ విధానం లేదు. ఈ విషయంలో నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుంది. అందువల్ల, వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు నియమాలు అమల్లో ఉన్నాయి.కొన్ని రాష్ట్రాల్లో సినిమా హాళ్లలో మద్యం అమ్మకాలను అనుమతిస్తే, మరికొన్ని రాష్ట్రాల్లో నిషేధించారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక అనుమతులు నిబంధనల ప్రకారం మాత్రమే మద్యం అమ్మకాలు జరుగుతాయి. ఇటీవల, పీవీఆర్ ఐనాక్స్ వంటి కొన్ని మల్టీప్లెక్స్ చైన్‌లు తమ థియేటర్లలో మద్యం అమ్మకాలకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నాయి. బెంగళూరు, గుర్గావ్‌లోని పీవీఆర్ ఐనాక్స్ థియేటర్లలో మద్యం అమ్మేందుకు అనుమతి కావాలని ప్రభుత్వాన్ని

# చంద్రబాబు సొంతింటి నిర్మాణం

- చంద్రబాబు రాజకీయ జీవితంలో కీలక అడుగు..!!
- కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన
- సచివాలయం వెనుక ఈ 9 రహదారి వద్ద ఇంటి స్థలం కొనుగోలు
- 5 ఎకరాల స్థలంలో 1,455 చ.గ విస్తీర్ణంలో జి ప్లస్ 1 నిర్మాణం

2



**అమరావతి - నవభూమిబ్యూరో**

అమరావతిలో సొంతింటి నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రాజధానిలో సొంతింటి నిర్మాణ కోసం చంద్రబాబు గతంలోనే నిర్ణయం తీసుకున్నారు. సచివాలయం వెనుక ఈ 9 రహదారి సమీపంలో ఇంటి స్థలం కొనుగోలు చేసారు. ఈ ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. అయిదు ఎకరాల స్థలంలో ఇంటి నిర్మాణం కోసం నిర్ణయం తీసుకున్నారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో 1,455 చదరపు గజాల విస్తీర్ణంలో జి ప్లస్ 1 ఇంటి నిర్మాణానికి ఇవాళ శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టు అప్పగింత సంవత్సరంలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని చంద్రబాబు కాంట్రాక్టర్ కు సూచించారు. స్థలం కొనుగోలు సమయంలోనే వాస్తుకు అనుకూలత పరిశీలించారు. స్థలంలో నైరుతి మూలన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కువ భాగం పచ్చదనం, మొక్కల కోసం కేటాయిం చారు. నిర్మాణ

# తెలంగాణకు చల్లని కబురు

- రాష్ట్రంలో 2 రోజులపాటు వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ
- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం
- భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్,
- భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు వర్ష సూచన

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. రాష్ట్రంలో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది. చక్రవాత ఆవర్తనం, క్యుములో నింబస్ మేఘాల వల్ల బుధవారం, గురువారం రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. భూపాల పల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు వర్ష సూచన చేసింది. ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో బలపడ్డ -ఆవర్తనం- ఏపీలో వర్షాలు" సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గురువారంనాడు సిద్దిపేట, హనుమకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, హైదరాబాద్, యాదాద్రి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. మరోవైపు, గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవడంతో పాటు ఉక్కపోత ప్రభావం అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది ఇలావుండగా, భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలంగాణతో

## ఇక 4 గంటల్లోనే

# అమరావతికి..

- హైదరాబాద్ నుంచి అమరావతికి తరిగిన దూరం
- అమరావతి నుంచి హైదరాబాద్ వరకు
- గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవేకు ఆమోదం
- డీపీఆర్ రూపకల్పనకు చర్యలు:హోంశాఖకు ఆదేశం

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర విభజన సమయం నుంచి పెండింగ్ లో ఉన్న అంశాల పరిష్కారం దిశగా అడుగులు వేస్తోంది.

# మాజీ మంత్రి కాకాణికి హైకోర్టులో షాక్

- క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసులో చుక్కెదురు
- కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు
- క్వాష్ పిటిషన్‌పై విచారణ 2 వారాలకు వాయిదా

2


**అమరావతి - నవభూమిబ్యూరో**

క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో

# ముజ్రా పార్టీ భగ్నం

- ఏతబర్‌పల్లి వద్ద హాలీడే ఫామ్‌హౌస్‌లో
- పుట్టినరోజు వేడుకల పేరుతో ముజ్రా పార్టీ
- అమ్మాయిలతో అర్ధనగ్నంగా నృత్యాలు
- నృత్యాల కోసం ముంబై నుంచి యువతులు
- అమ్మాయిలు,అబ్బాయిలు అర్ధనగ్నంగా నృత్యం చేస్తుండగా దాడి చేసిన పోలీసులు
- అమ్మా యిలు, అబ్బాయిలు కలిసి గంజాయి, హుక్కా పీలుస్తూ ఎంజాయ్

2





**మొయినాబాద్-నవభూమి ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఏతబర్‌పల్లి గ్రామ శివారులోని హాలీడే ఫామ్‌హౌస్‌లో జరుగుతున్న ముజ్రా పార్టీని పోలీసులు భగ్నం చేశారు. పుట్టినరోజు వేడుకల పేరుతో కొందరు యువకులు ముజ్రా పార్టీ ఏర్పాటు చేసినట్టు పోలీసులు గుర్తించారు. పార్టీ కోసం నిర్వాహకుడు ముంబై నుంచి యువతులను రప్పించినట్టు వెల్లడించారు. ఈ క్రమంలోనే అర్ధ నగ్నంగా నృత్యాలు చేస్తున్న అమ్మాయిలు, అబ్బాయిలను అరెస్ట్ చేశారు.

# కూలిన పైకప్పు

- సాంటో డొమింగో నగరంలో ఘోర విషాదం
- ప్రముఖ నైట్ క్లబ్‌లో సంగీత కచేరీ సందర్భంగా పైకప్పు కూలి 66 మంది దుర్మరణం
- 160 మందికి పైగా తీవ్రంగా గాయాలు

2



**సాంటో డొమింగో-నవభూమి** నగరంలోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న జెట్ సెట్ నైట్ క్లబ్‌లో బుధవారం రాత్రి ఈ ఘోర ప్రమాదం జరిగింది. డొమినికన్ రిపబ్లిక్‌లో పెను విషాదం చోటు చేసుకుంది. రాజధాని సాంటో డొమింగోలోని ఓ ప్రముఖ నైట్ క్లబ్‌లో జరిగిన సంగీత కచేరీ సందర్భంగా పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో కనీసం 66 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో దాదాపు 160 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ హృదయ విదారక ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. సాంటో డొమింగో నగరంలోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న జెట్ సెట్ నైట్ క్లబ్‌లో బుధవారం రాత్రి ఈ ఘోర ప్రమాదం జరిగింది. అక్కడ జరుగుతున్న సంగీత కచేరీకి పెద్ద సంఖ్యలో యువకులు, ప్రముఖులు ఎ

# యంగ్ గాళ్..ఛీర్స్ ఫస్ట్

- విస్కీ తాగే అమ్మాయిలు పెరిగారంట..
- ఇది మన దేశంలోనేనని ఓ సర్వే వెల్లడి
- అంతేకాదు 2030నాటి దేశంలో సగానికి
- కంటే ఎక్కువ జనాభా మిడిల్‌క్లాస్‌లోకి మార్పు
- బ్యూటిక్ కల్చరల్ సంస్థ 'ఫోకస్ ఫ్రీక్వెన్సీ'నివేదిక

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**


2030లో ఇండియా అంతా మిడిల్ క్లాసే! వచ్చే కొన్నేళ్లలో ఇండియాలో సగం కంటే ఎక్కువ మంది మిడిల్ క్లాస్ వాళ్లే అయితే? అవును, ఓ రిపోర్ట్ ప్రకారం 2030 నాటికి దేశంలో సగానికి పైగా జనాభా మిడిల్ క్లాస్‌లోకి మారిపోతారట.

ఇండియాలో చాలామందిది మధ్యతరగతి కుటుంబాలే. వీళ్లందరి జీవన విధానం, తినే తిండి, ఖర్చు పెట్టే అలవాట్లు దాదాపు ఒకేలా ఉంటాయి. మిడిల్ క్లాస్ అంటేనే ఏదైనా ఆలోచించి, లెక్కలేసుకుని ఖర్చు పెట్టడం. కానీ ఊహించండి.. వచ్చే కొన్నేళ్లలో ఇండియాలో సగం కంటే ఎక్కువ మంది మిడిల్ క్లాస్ వాళ్లే అయితే? అవును, ఓ రిపోర్ట్ ప్రకారం 2030 నాటికి దేశంలో సగానికి పైగా జనాభా మిడిల్ క్లాస్‌లోకి మారిపోతారట. పేదరికం నుంచి బయటపడుతున్న జనం బ్యూటిక్ కల్చరల్ సంస్థ 'ఫోకస్ ఫ్రీక్వెన్సీ' తన రిపోర్ట్‌లో ఈ విషయం చెప్పింది. 2030 నాటికి ఇండియాలో సగానికి పైగా మిడిల్ క్లాస్ కుటుంబాలే ఉంటాయట. వాళ్ల ఖర్చు పెట్టే విధానం కేవలం అవసరాల మీదే కాకుండా అనుభవాల మీద కూడా ఆధారపడి ఉంటుందట. రిపోర్ట్ ప్రకారం క్యాజువల్ డైనింగ్, ఫైన్ డైనింగ్ లాంటి వాటికి డిమాండ్ బాగా పెరుగుతుందట. మిడిల్ క్లాస్‌లో తరతరాలుగా ఉన్న పేదరికం నుంచి చాలామంది బయటపడుతున్నారు. తమ కుటుంబంలో చదువుకున్న మొదటి వ్యక్తిగా కూలి పనికి బదులు మంచి ఉద్యోగాలు చేస్తున్నారు. - ఆ విషయంలో ఏపీని ఫాలో చేస్తున్న తెలంగాణ! 57 శాతం ఇంటర్నెట్ యూజర్లు పల్లెటూర్ల నుంచే ఇండియాలో 57 శాతం ఇంటర్నెట్



# రాష్ట్రంలోకి 604 కొత్త మద్యం బ్రాండ్లు

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ మద్యం మార్కెట్‌లో అడుగుపెట్టేందుకు 92 కంపెనీలకు చెందిన 604 కొత్త బ్రాండ్లు ఉవ్విళ్లూరుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా తమ బ్రాండ్లను తెలంగాణలో విక్రయిస్తామని ఆ కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో 331 ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లు, మరో 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లు ఉన్నాయి. దేశ, విదేశీ మద్యం బ్రాండ్ల కోసం టీజీబీసీఎల్ ఈ ఏడాది ఫిబ్రవరి 23న దరఖాస్తులను ఆహ్వానించిన విషయం విదితమే. ఆ నోటిఫికేషన్ మేరకు ఇప్పటికే మద్యం సరఫరా చేస్తున్న 45 కంపెనీలు 218 కొత్త రకాల మద్యం బ్రాండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. తెలంగాణలో తొలిసారి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టేందుకు 47 కొత్త కంపెనీలు సంసిద్ధత వ్యక్తం చేశాయి. లిక్కర్ కంపెనీల నుంచి మార్చి 15 వరకు దరఖాస్తులు తీసుకుంటామని తొలుత స్పష్టం చేసిన టీజీబీసీఎల్.. ఆ తర్వాత ఆ గడువును ఏప్రిల్ 2 వరకు పొడిగించింది. దీంతో ఏప్రిల్ 2 వరకు 92 కంపెనీల నుంచి 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్‌శాఖ కమిషనర్ చెవ్వూరి హరికిరణ్ ధ్రువీకరించారు. ఈ దరఖాస్తుల పరిశీలన అనంతరం ప్రభుత్వ ఆమోదం మేరకు కొత్త బ్రాండ్లను అనుమతి ఇస్తారు.



## సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట



**హైదరాబాద్-నవభూమి:** సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించిన ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణీప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

## తెలంగాణలో మరో మూడురోజులు వానలే.. ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ రాగల రెండు మూడురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే, రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు నుంచి మూడు డిగ్రీలకు పెరిగే ఛాన్స్ ఉందని పేర్కొంది. బుధవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. గురువారం పలుచోట్ల తేలికపాటి జల్లులు పడుతాయని చెప్పింది. ఈ నెల 11న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## పోలీస్ వాహనంతో యువకుల రీల్స్.. అయినా కేసు నమోదు చేయని పోలీసులు, ఎందుకంటే..?

**హైదరాబాద్-నవభూమి:** యువతలో సోషల్ మీడియా రీల్స్ పిచ్చి పెరిగిపోతుంది. వ్యూస్ కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. కొన్నిసార్లు ప్రమాదకర స్టంట్స్ చేస్తుంటే.. మరికొన్ని సార్లు చట్ట విరుద్ధ పనులు చేస్తున్నారు. గతంలో హైదరాబాద్ నగరంలో కొందరు యువకులు ఏకంగా పోలీస్ స్టేషన్‌లోనే రీల్స్ చేశారు. అదీ కూడా రేప్ కేసులో పట్టుబడిన స్నేహితుడిని కలిసేందుకు వచ్చి. ఈ ఘటన అప్పట్లో చర్చనీయాశంగా మారింది. పోలీస్ స్టేషన్‌లో.. పోలీసుల ముందు రీల్స్ చేయటం ఏంట్రా..? అని నెటిజన్లు తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. తాజాగా.. నాగర్‌కర్నూల్ జిల్లాలో కొందరు యువకులు ఏకంగా పోలీస్ పెట్రోలింగ్ వెహికిల్‌తోనే రీల్స్ చేశారు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇద్దరు యువకులు పోలీసు వాహనం నడుపుతూ.. దాంతో రీల్స్‌చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఈగలపెంట మండల కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈగలపెంట పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఇన్నోవా వాహనాన్ని మంగళవారం (ఏప్రిల్ 8) ఇద్దరు యువకులు తీసుకెళ్లి రీల్స్ చేశారు. దోమలపెంట సమీపంలోని శ్రీశైలం%-%హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఓ హోటల్ వద్ద రీల్స్ చేశారు. అదిరిపోయే లెవల్‌లో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ యాడ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. ఏకంగా పోలీస్ వాహనం ఎత్తుకెళ్లి రీల్స్ చేయటని నెటిజన్లు ప్రశ్నించారు. వీడియో వైరల్‌గా మారడంతో జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులకు సీఐ ఫిర్యాదు చేశాడు. తాజాగా పోలీస్ వాహనంలో రీల్స్‌పై నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ స్పందించారు. ఈగలపెంట పీఎస్ ఎస్ఐ వీరమల్లు మనవడు టిఫిన్స్ తెచ్చుకోవడానికి పోలీస్ వాహనాన్ని తీసుకెళ్లి రీల్స్ చేసినట్లు చెప్పారు. పోలీస్ వాహనం దొంగతనం జరగలేదని అన్నారు. ఈ ఘటనలో ఎవరిపైనా కేసు నమోదు చేయలేదని అన్నారు. ప్రభుత్వ వాహనాన్ని దుర్వినియోగం చేసినందుకు ఎస్ఐ వీరమల్లుపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఇది పూర్తిగా నిర్లక్ష్యంగా జరిగిన ఘటన అని ఎస్పైకి తెలిసే యువకులు వాహనం తీసుకెళ్లినట్లు చెప్పారు. అందుకే వారిపై కేసు పెట్టకుండా ఎస్పైపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశించినట్లు ఎస్పీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు.

## డ్రగ్స్‌పై నియంత్రణ ఏదీ?

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలోకి వచ్చే డ్రగ్స్‌ను కట్టడి చేయడంలో పోలీసు అధికారులు చురుకైన పాత్ర పోషించాలని డీజీపీ జితేందర్ ఆదేశించారు. హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో జిల్లాల ఎస్పీలు, సీపీలతో అర్ధవార్షిక నేర సమీక్షను మంగళవారం కొనసాగించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అధికారులు ఇలానే స్తబ్ధుగా పనిచేస్తే.. డ్రగ్స్‌ను ఎప్పటికి నియంత్రిస్తారని ప్రశ్నించారు. డ్రగ్స్ విషయంలో ఇప్పటికే స్పష్టమైన సూచనలు ఇచ్చామని, వాటిని ఎస్పీలు, సీ పీలు కఠినంగా అమలు చేయాలని, లేకపోతే చర్యలు తప్పవని ఆదేశాలు జారీచేశారు. స్థానికులతో మమేకమై.. అనుమానాస్పద ప్రాంతాల్లో నిఘా పెంచాలని సూచించారు. ముఖ్యంగా విద్యాసంస్థలలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వ్యవస్థీకృత నేరాలను ముందే పసిగట్టాలని డీజీపీ చెప్పారు.

## తెలంగాణ ప్రజలకు గుడ్‌న్యూస్.. ఇకపై అన్నీ ఒకేచోట



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ ప్రజలకు తీపి కబురు. ఇకపై ఇంట్లోకి అవసరమైన కూరగాయలు, పండ్లు, పూలు ఒకేచోట దొరకనున్నాయి. ఎక్కడెక్కడో వెళ్లకుండా వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కూరగాయలు, పండ్లు, పూల క్రయవిక్రయాలు ప్రారంభించాలని తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు లాభదాయకమైన ధరలు అందించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా ఈ కార్యక్రమానికి సర్కార్ శ్రీకారం చుట్టింది. వ్యవసాయ మార్కెట్ యార్డులను మరింత సమర్థవంతంగా ఉపయోగించడం,వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడం కూడా ప్రభుత్వ ఉద్దేశాలలో ఒకటి. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పెద్ద యార్డుల్లో మాత్రమే వీటిని ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ ఆదేశించింది.కొత్త కూరగాయల మార్కెట్లు, రైతుబజార్లకు స్థలాల కొరత ఉండటం వల్ల ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న మార్కెట్ యార్డుల్లోని స్థలాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా మార్కెట్ యార్డుల, రైతుల ఆదాయం పెరుగుతుందని, వినియోగదారులకు కూడా అన్నిరకాల పంట ఉత్పత్తులు ఒకేచోట లభ్యమవుతాయని భావిస్తోంది. తొలి విడతలో మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్, నిజామాబాద్ వంటి జిల్లా కేంద్రాల్లోని పెద్ద మార్కెట్ యార్డుల్లో తాజా కూరగాయలు, పండ్లు, పూల మార్కెట్లను ప్రభుత్వం ప్రారంభిస్తుంది.

**రైతులకు ప్రయోజనాలు**

నేరుగా మార్కెట్ యార్డుల్లో విక్రయించడం వల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గి రైతులకు వారి ఉత్పత్తులకు మంచి ధర లభిస్తుంది. ఎక్కువ మంది కొనుగోలుదారులు అందుబాటులో ఉండటం వల్ల ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. సమీపంలోని మార్కెట్ యార్డులకు తరలించడం వల్ల రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయి. ఒకే చోట అన్ని రకాల ఉత్పత్తులను విక్రయించే అవకాశం ఉంటుంది.

వినియోగదారులకు ప్రయోజనాలునేరుగా రైతుల నుండి వచ్చే అవకాశం ఉండటం వల్ల తాజా కూరగాయలు, పండ్లు, పూలు లభిస్తాయి. మధ్యవర్తులు లేకపోవడం వల్ల ధరలు కొంత వరకు తగ్గే అవకాశం ఉంది. ఎలాంటి టెన్షన్ లేకుండా వివిధ రకాల ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులో ఉంటాయి. నేరుగా కొనుగోలు చేయడం వల్ల ఉత్పత్తి యొక్క నాణ్యతను పరిశీలించే అవకాశం ఉంటుంది.

## మొయినాబాద్: ఫాంహౌస్‌లో ముజ్రా పార్టీ భగ్నం



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లో ముజ్రా పార్టీని పోలీసులు భగ్నం చేశారు. ఏడుగురు యువతులు, 14 మంది యువకులను అరెస్ట్ చేశారు. ఓ ఫామ్ హౌస్‌లో తెల్లవారుజామున అకస్మాత్తుగా దాడులు చేసిన ఎస్వోటీ పోలీసులు ముజ్రా పార్టీని భగ్నం చేశారు. దాడుల్లో మద్యం బాటిళ్లతో పాటు 70 గ్రాముల గంజాయిని సైతం స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమ బెంగాల్, ముంబైతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన యువతులను తీసుకొచ్చి ఫాంహౌస్‌లో పాడు పనులు చేయిస్తున్నట్లు గుర్తించారు. వారితో అర్ధనగ్నంగా డాన్సులు చేయించిన్నట్లు తెలిసింది. ఈ మేరకు పార్టీ నిర్వహకులు, ఫాంహౌస్ యజమానులపై కేసులు నమోదు చేశారు.

**ముజ్రా పార్టీ అంటే ఏంటి..?**

ముజ్రా పార్టీ అనేది ఒక రకమైన వినోద కార్యక్రమం. ఇది సాధారణంగా ప్రైవేట్ స్థలాలలో లేదా ఫామ్ హౌస్‌లలో నిర్వహిస్తారు. ఈ పార్టీలలో, కొంతమంది మహిళలు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అతిథులను అలరిస్తారు. కొన్ని సందర్భాల్లో, ఈ నృత్యాలు అసభ్యకరంగా కూడా ఉంటాయి. ముజ్రా పార్టీలలో మద్యం, ఇతర మత్తు పదార్థాల వినియోగం కూడా ఉండవచ్చు. చాలా సందర్భాలలో, ముజ్రా పార్టీలు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్నాయి. వీటిలో వ్యభిచారం, మాదకద్రవ్యాల వినియోగం వంటి నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ముజ్రా అనేది చారిత్రాత్మకంగా మొఘల్ కాలంలో ఆస్థానాలలో ప్రదర్శించే ఒక సాంప్రదాయ నృత్య రూపం. అయితే, ఆధునిక కాలంలో ముజ్రా పార్టీలు ఆ సంస్కృతికి భిన్నంగా, కేవలం వినోదం, కొన్నిసార్లు చట్టవిరుద్ధమైన కార్యకలాపాల కోసం ఏర్పాటు చేస్తున్నారు. అందువల్ల పోలీసులు తరచుగా ఇలాంటి పార్టీలపై దాడులు చేస్తూ నిర్వాహకులను, పాల్గొనేవారిని అరెస్టు చేస్తారు.

డ్రగ్స్, మత్తుపై ఉక్కుపాదం తెలంగాణలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, వినియోగం వంటి వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి రేవంత్ సర్కార్ ప్రత్యేకంగా తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో (%ఊూచీదీ%)ను ఏర్పాటు చేసింది. ఇది పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక కార్యచరణలు నిర్వహిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు తరచూ డ్రగ్స్, గంజాయి సరఫరా చేసే ప్రాంతాలపై, అనుమానాస్పద స్థావరాలపై దాడులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా విద్యా సంస్థల పరిసరాల్లో నిఘా పెంచారు. డ్రగ్స్, గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. డ్రగ్స్ కేసుల విచారణను వేగవంతం చేయడానికి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.

# యంగ్ గాళ్..ఛీర్స్ ఫస్ట్

**(1వపేజీ తరువాయి)** యూజర్లు పల్లెటూర్లు, చిన్న పట్టణాల (టీయర్-2ం) నుంచే ఉన్నారని రిపోర్ట్‌లో పేర్కొన్నారు. అయినా అడ్వర్టైజ్‌మెంట్ చేసేవాళ్లు మాత్రం మెట్రో సిటీస్, ఇంగ్లీష్ మాట్లాడేవాళ్లకే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. దీనివల్ల %ూ×% అల్గారిథమ్‌లలో ప్రాంతీయ భాషల విషయంలో పక్షపాతం ఉంటోంది. చాలామంది యూజర్లను పట్టించుకోవడం లేదు. ఒకవేళ నిజంగా ఇండియాలోని అందరి హృదయాలను చేరుకోవాలంటే లోకల్ విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిజిటల్ మార్కెట్‌లకు ఈ రిపోర్ట్ హెచ్చరిక జారీ చేసింది. %ూశ్రీంశీ =ఖుం% - రాజకీయాల్లోకి రావాలని రామగిరి ఎస్ఐ ప్లాన్? ఖర్చు పెట్టే అలవాట్లలో మార్పు ఇప్పుడు కేవలం అవసరమైన వస్తువులు మాత్రమే కొనడం లేదు. ప్రజలు ఎక్స్‌పీరియన్స్ ఉన్న సర్వీసులు, ప్రీమియం లైఫ్‌స్టైల్‌కు అలవాటు పడుతున్నారని రిపోర్ట్‌లో చెప్పారు. అందుకే క్యాజువల్ డైనింగ్‌లో 49శాతం, ఫైన్ డైనింగ్‌లో 55శాతం పెరుగుదల కనిపించింది. ఇప్పుడు ఖర్చు కేవలం అవసరాలు తీర్చడమే కాదు, నెమ్మదిగా ఒక స్టైల్ స్టేట్‌మెంట్‌గా కూడా మారుతోంది. మహిళల పెరుగుతున్న పాత్ర ఇండియాలో చదువుకున్న వాళ్ల సంఖ్య పెరిగింది. దీనివల్ల పేదరికం కూడా తగ్గింది. 2011లో 22.5 శాతంగా ఉన్న పేదరికం 2019 నాటికి 10.2 శాతానికి పడిపోయింది. ఇండియాలో సగానికి పైగా మెడికల్ స్టూడెంట్స్, చాలామంది మహిళలే ఉన్నారని రిపోర్ట్ సూచిస్తోంది. ఇప్పుడు 14శాతం బిజినెస్‌లు మహిళల ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయి. సింగిల్ మాల్ట్ విస్కీ అమ్మకాలు 64శాతం పెరిగాయి, ఇందులో మహిళల పాత్ర చాలా కీలకం. ఇప్పటి జనరేషన్ %గ%, ఆల్ఫా జనరేషన్. 25 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న యువత ఖర్చు పెట్టే విషయంలో చాలా ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నారు. %ూశ్రీంశీ =ఖుం% - మార్క్ శంకర్ ఇప్పుడు ఎలా ఉన్నాడంటే.. ఫొటో వైరల్ 2030 నాటికి కొత్త దిశలో ఇండియా కాబట్టి 2030 నాటికి ఇండియా కేవలం టెక్నాలజీ, ఆర్థికంగానే కాదు.. సామాజిక, సాంస్కృతిక, వినియోగదారుల మార్పుల్లోనూ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. పెరుగుతున్న మిడిల్ క్లాస్, మహిళా సాధికారత, డిజిటల్ డిమాండ్, కొత్త ఆలోచనలు, అనుభవాల ఆధారంగా ఖర్చు పెట్టే అలవాట్లు, చైతన్యవంతమైన యువత.. ఇవన్నీ కలిసి ఇండియాను ఒక కొత్త దిశలో ముందుకు తీసుకెళ్లడానికి పనిచేస్తున్నాయి.

# ఇక 4 గంటల్లోనే అమరావతికి..

**(1వపేజీ తరువాయి)**రెండు రాష్ట్రాల మధ్య తీసుకోవాల్సిన నిర్ణయాల పైన పలు సూచనలు చేసింది. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయాలకు రూపకల్పన జరుగుతోంది. తాజాగ ఏపీ రాజధాని అమరావతి నుంచి హైదరాబాద్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే కు ఆమోదం లభించటంతో.. రెండు రాష్ట్రాల ప్రయాణీకులకు వరంగా మారనుంది. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రాష్ట్ర విభజన వేళ నుంచి పరిష్కారం కాని సమస్యల పైన కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి పచ్చజెండా ఊపింది. ఈ మేరకు డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని హోంశాఖను ఆదేశించింది. అదే విధంగా త్వరలో అమరావతి రింగ్ రోడ్డు ప్రక్రియ ప్రారంభం కానుంది. మరోవైపు తెలంగాణలో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ మొదలైంది. ఈ డీపీఆర్ కార్యరూపం దాల్చితే.. అమరావతి - హైదరాబాద్ మధ్య నాలుగు గంటల్లోగానే గమ్య స్థానం చేరుకునే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ రిఫైనరీ ఇప్పటికే అమరావతికి ప్రత్యేక రైల్వే లైన్ కు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ఈ లైన్ గురించి భూ సేకరణ ప్రక్రియ పైన కసరత్తు కొనసాగుతోంది. కేంద్రం నిధులను మంజూరు చేసింది. దీంతో, ఇక రవాణా వ్యవస్థ మరింతగా అందుబాటులోకి రానుంది. ఇదే సమయంలో.. ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటును పరిశీలించాలని పెట్రోలియం శాఖను కేంద్రం ఆదేశించింది. అదేవిధంగా విశాఖ, విజయవాడ, హైదరాబాద్, కర్నూల్ కారిడార్ల ఏర్పాటును రైల్వేశాఖ పరిశీలించనుంది. పలు సమస్యల పరిష్కారానికి పలు శాఖలకు హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. పెట్రోలియం రంగం లో అనేక రాష్ట్రాల్లో పెట్టుబడులు వస్తున్నాయనీ కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. ఆ అవకాశాలను వినియోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్ రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని వెల్లడించారు.

## తెలంగాణకు చల్లని కబురు

**(1వపేజీ తరువాయి)**పాటు దేశంలోని పలు రాష్ట్రాలకు రెయిన్ అలర్ట్ జారీ చేసింది. బుధవారం నుంచి ఏప్రిల్ 12 వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు దక్షిణాది రాష్ట్రాలకు వర్ష సూచన ఉందని పేర్కొంది. పలుచోట్ల పిడుగుపాటు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని ఐఎండీ వెల్లడించింది. ఏప్రిల్ 9 నుంచి 12 వరకు వర్షాలతో ప్రభావితమయ్యే జాబితాలో తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, కోస్తాంధ్ర, యానాం, కేరళ, మాహే, తెలంగాణ, కర్ణాటక ఉన్నాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న కొన్ని రోజుల పాటు తూర్పు, ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాల్లో పలుచోట్ల బలమైన ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## రేవంత్ రెడ్డి ఆ బిల్లును కేంద్రానికి పంపించారు... దానిపై చర్యలేవి?: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ-నవభూమి:** తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించామన్న రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల రిజర్వేషన్లను పెంచుతూ కేంద్రానికి బిల్లు పంపించగా, దానిపై కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ సమస్యలు తీర్చాలంటే దేశాన్ని ఎక్స్‌రే తీయాలని అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధంగా లేదని ఆరోపించారు. చనిపోయాక తన గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరమని, తాను అనుకున్న పనులు పూర్తిచేశాక ప్రజలు తనను మరిచిపోయినా ఫర్వాలేదని అన్నారు.

## మాజీ మంత్రి కాకాణికి

**(1వపేజీ తరువాయి)** ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ముందస్తు బెయిల్ ను నిరాకరించింది. పోలీసుల అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ఆయన దాఖలు చేసిన మరో పిటిషన్ (క్వాష్ పిటిషన్)పై విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

## చంద్రబాబు సొంతింటి నిర్మాణం

**(1వపేజీ తరువాయి)**బాధ్యతను ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించారు. తాత్కాలిక హైకోర్టు, సచివాలయం మధ్యన ఉన్న ఈ స్థలానికి నాలుగు వైపులా రోడ్లు ఉండటంతో దీనిని ఎంపిక చేసుకున్నారు. తూర్పున ఎన్10 రోడ్డు, ఉత్తరం వైపు ఈ6 రహదారులు ఉన్నాయి. పశ్చిమం, దక్షిణాన లేఅవుట్‌లోని అంతర్గత రోడ్లు వెళ్తాయి. %ూశ్రీంశీ =ఖుం% ఇక నాలుగు గంటల్లోనే అమరావతి టు హైదరాబాద్..!! రైతుల పట్టు వస్త్రాలు చంద్రబాబు ఇంటి శంకుస్థాపన కార్యక్రమం వేళ రాజధాని రైతులు అక్కడకు చేరుకున్నారు. అమరావతికి అనుకూలంగా నినాదాలు చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి వెలగపూడి గ్రామస్థులు పట్టు వస్త్రాలు సమర్పించారు. నిర్మాణంలో భాగంగా ఈశాన్యంలో ఉండడంతో వాస్తు కోసం తీసుకున్నట్లు సమాచారం. దీన్ని సెక్యూరిటీ పోస్టు, సందర్శకుల వాహనాలు నిలిపేందుకు వినియోగించనున్నారు.

## తాగుతూ సినిమా చూడొచ్చు!

**(1వపేజీ తరువాయి)**కోరారు. ఆదాయం పెంచేందుకూ, అభిమానులకు అద్భుతమైన ప్రీమియర్ అనుభూతిని అందించేందుకూ ఇలాంటి పథకాలు కావాలని, అందుకే ఇలాంటి కొత్త ఐడియాలు ప్రవేశపెట్టేందుకు ముందుకొచ్చామని ఆ సంస్థ తెలిపింది. మొదట్లో కొన్ని థియేటర్లలో మాత్రమే దీన్ని అమలు చేయడానికి అనుమతి కోరారు. తద్వారా వచ్చిన ఫలితాలను బట్టి దీని కార్యాచరణపై ఆలోచన చేస్తామని పీవీఆర్ ఐనాక్స్ యాజమాన్యం తెలిపింది. అయితే ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సినిమా హాళ్లలో మద్యం అమ్మకాలకు అనుమతి ఇవ్వడం వల్ల థియేటర్ల ఆదాయం పెరుగుతుందని కొందరు వాదిస్తుండగా, ఇది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తుందని, మహిళల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని మరికొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కానీ ఈ పథకం అమలైతే థియేటర్లు మద్యం దుకాణాలుగా మారిపోతాయని నెటిజన్లు విమర్శిస్తున్నారు. మరి ఈ నిర్ణయంపై ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

## సుంకాలతో చుక్కలు!

**(1వపేజీ తరువాయి)**దేశ ఎగుమతులపై, వాణిజ్య కార్యకలాపాలపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం స్థిరమే... కానీ జాగ్రత్త అవసరం ప్రస్తుతం ద్రవ్యోల్బణం లక్షిత స్థాయిలో ఉన్నప్పటికీ, బాహ్య ముప్పుల దృష్ట్యా వృద్ధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని మల్హోత్రా అభిప్రాయపడ్డారు. "ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యంలో ఇంకా అడ్డంకులు పెరుగుతుంటే, భారత్ వృద్ధి మార్గంలో ఆటంకాలు తలెత్తుతాయి" అని ఆందోళన వ్యక్తం చేశారు. రూపాయి విలువపై భరోసా డాలరుతో రూపాయి మారకం విలువపై కూడా మల్హోత్రా స్పందించారు. "ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే మన రూపాయి స్థిరంగా కొనసాగుతోంది. ఇకపై మరింత ఒత్తిడికి తావుంటే, వద్ద తగిన విదేశీ మారకం నిల్వలున్నాయి. అవసరమైతే వాటిని వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నాం" అన్నారు. వాణిజ్య యుద్ధ భయాలు, అమెరికా సుంకాల పెంపు వంటివి భారత ఆర్థిక వ్యవస్థ ముందు సవాళ్లుగా మారుతున్నాయి. వృద్ధికి ముప్పుగా మారే ఈ పరిణామాలపై అప్రమత్తంగా ఉండటంతో పాటు, ప్రభుత్వంతో కలసి ముందుకెళ్లే వ్యూహాన్ని రూపొందిస్తోంది. వృద్ధి-స్థిరత్వం మధ్య సమతౌల్యం కాపాడే ప్రయత్నమే ప్రస్తుతం కేంద్ర బ్యాంక్ ధ్యేయంగా పెట్టుకున్నది.

## ట్రేడ్ వార్ మొదలు

**(1వపేజీ తరువాయి)**మించిన సుంకాలు విధిస్తానని ట్రంప్ ప్రకటించారు.ట్రంప్ ప్రభుత్వం భారీ సుంకాలు విధిస్తామని ప్రకటించిన కొద్ది రోజులకే, చైనా ఏప్రిల్ 10వ తేదీ నుండి అమెరికా వస్తువులపై 34% సుంకం విధిస్తున్నట్లు తెలిపింది. అంతేకాకుండా, కంప్యూటర్ చిప్స్, ఎలక్ట్రిక్ వాహన బ్యాటరీలు వంటి ఆధునిక సాంకేతిక ఉత్పత్తులలో ఉపయోగించే రేర్ ఎర్త్ మూలకాల ఎగుమతులను కూడా నియంత్రిస్తామని డ్రాగన్ కంట్రీ ప్రకటించింది.ఈ చర్యలపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందించింది.చట్ట ప్రకారం ఎగుమతి నియంత్రణలను అమలు చేయడం వెనుక ముఖ్య ఉద్దేశ్యం జాతీయ భద్రత, ప్రయోజనాలను పరిరక్షించడం అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చడమే అని తెలిపింది.చైనా విధించిన 34% సుంకాలపై ట్రంప్ తీవ్రంగా స్పందించారు. చైనా ఈ నిర్ణయం తీసుకుని చాలా పెద్ద తప్పు చేసిందని ట్రంప్ అన్నారు.చైనా మోసపూరితంగా వ్యవహరించిందని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకుంటుందని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు.

అయితే, ట్రంప్ వ్యాఖ్యలను పట్టించుకోకుండా, చైనా సుంకాన్ని మరింత పెంచడం ద్వారా (34% నుండి 84%కి) ట్రంప్ సుంకాలపై చివరి వరకు పోరాడతామనే సంకేతాన్ని పంపింది.అమెరికాకు ఎగుమతులపై 104% పన్ను అమలులోకి రావడంతో,రెండు దేశాల మధ్య వాణిజ్యం సమతుల్యంగా ఉందని చైనా వాదించింది.జిన్‌పింగ్ ప్రభుత్వం, ఇతర దేశాలు చేస్తున్నట్లుగా, వైట్ హౌస్‌తో చర్చలు జరుపుతుందా లేదా అనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు.

## 40 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ

**(1వపేజీ తరువాయి)**తీర్చిదిద్దుతున్నారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం లిఫ్టులు, ఎస్కలేటర్లు, అధునాతన వెయిటింగ్ హాల్స్, మరుగుదొడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతం 45% పైగా పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు వేగంగా పూర్తిచేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. స్టేషన్ ముఖద్వారం నూతన రూపంలో మెరుగుదల ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ప్రవేశ ద్వారాన్ని ఆకర్షణీయంగా రూపుదిద్దుతున్నారు. 12 మీటర్ల వెడల్పు ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఒక లిఫ్టు, ఒక ఎస్కలేటర్, ప్లాట్‌ఫారాల ఉపరితల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అంతే కాకుండా అదనపు కప్పులు ఏర్పాటు, టాయిలెట్ల మెరుగుదల, కొత్త టాయిలెట్ బ్లాకులు (దివ్యాంగులకు అనుకూలంగా), గ్రీనరీ పెంపకం, ట్రాఫిక్ నిర్వహణ కోసం ప్రాంగణంలో మార్పులు, స్థానిక కళలు, సంస్కృతి ప్రతిబింబించే చిత్రాలు వంటి వర్క్ వేగంగా జరుగుతుంది. స్పష్టమైన కోచ్ , రైలు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.

### కూలిన పైకప్పు

**(1వపేజీ తరువాయి)**జరయ్యారు. ఆనందోత్సాహాలతో నిండిన వాతావరణం ఒక్క క్షణంలో భీతావహంగా మారిపోయింది. పెద్ద శబ్దంతో పైకప్పు ఒక్కసారిగా కూలిపోవడంతో అక్కడ ఉన్నవారంతా శిథిలాల కింద చిక్కుకున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in





## ఒకే రాష్ట్రం.. ఒక ఆర్ఆర్‌బీ అమలుకు ముహూర్తం

**న్యూఢిల్లీ-నవభూమి:** ఒకే రాష్ట్రం ఒక ఆర్ఆర్‌బీ విధానం ఈ ఏడాది మే ఒకటి నుంచి అమలులోకి రానున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. ఇందుకు సంబంధించి టిఫికేషన్ విడుదల చేసింది. దాంతో 11 రాష్ట్రాల్లోని 15 ప్రాంతీయ బ్యాంకులను కన్సాలిడేట్ చేయనున్నది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా 11 రాష్ట్రాల్లోని 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణకు సంబంధించిన ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇది పూర్తయితే ఈ బ్యాంకుల సంఖ్య 43 నుంచి 28కి తగ్గనున్నది. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం 2004-05 ఆర్థిక సంవత్సరంలో ఆర్ఆర్‌బీల నిర్మాణాత్మక ఏకీకరణను మొదలుపెట్టింది. ఇందులో ఇప్పటి వరకు మూడు దశల్లో 2020-21 నాటికి ఆర్ఆర్‌బీల సంఖ్య 196 నుంచి 43కి తగ్గింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం.. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు చట్టం-1976లోని సెక్షన్ 23 (1) ప్రకారం, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఉన్న ఆర్ఆర్‌బీలు ఒకే సంస్థగా మారనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌లు.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ విలీనం చేయబడి.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌గా మారతాయి. కొత్త బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో అమరావతిలో ఉండనుండగా.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేయనున్నది. యూపీలోని బరోడా యూపీ బ్యాంక్, ఆర్యవర్ట్ బ్యాంక్, ప్రథమ యూపీ గ్రామీణ బ్యాంక్ ఉత్తర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో విలీనవుతాయి.

## డేరా చీఫ్‌కు మరోసారి పెరోల్.. ఈసారి ఎన్నిరోజులంటే..?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇద్దరు మహిళలపై లైంగికదాడికి పాల్పడ్డాడన్న కేసులో దోషిగా తేలిన 'డేరా సచ్చా సౌదా' చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌అలియాస్ డేరా బాబా మరోసారి జైలు నుంచి బయటకు వచ్చారు. అతనికి ఈ సారి 21 రోజుల పెరోల్ లభించడంతో సింగ్ హర్యానాలోని రోహ్‌తక్‌లో గల సునారియా జైలు నుంచి బుధవారం ఉదయం విడుదలయ్యారు. అనంతరం సిర్సాలో ఉన్న డేరా ప్రధాన కార్యాలయానికి ఆయన వెళ్లిపోయారు. ఈ 21 రోజుల పెరోల్ సమయంలో ఆయన అక్కడే గడపనున్నారు. 2017లో ఇద్దరు శిష్యులపై అత్యాచారానికి పాల్పడిన కేసులో దోషిగా నిర్ధారణ అయిన తరువాత కోర్టు అతనికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. రెండు అత్యాచారాలకు సంబంధించిన కేసులో దోషిగా శిక్ష అనుభవించడంతో పాటు పలు హత్యల్లో జీవిత ఖైదు ఎదుర్కొంటున్నాడు. ప్రస్తుతం అతడు హర్యానాలోని రోహ్‌తక్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే, ఆయన వివిధ కారణాలతో పలుమార్లు పెరోల్‌పై బయటకు వస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆయన పెరోల్ లభించడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ముందు అంటే జనవరిలో అతడికి 30 రోజుల పెరోల్ లభించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి పెరోల్ లభించింది.

## అయోధ్య ఆలయంలో రామ్ దర్బార్ .. జూన్ 6వ తేదీ నుంచి భక్తులకు ప్రవేశం



**లక్నో-నవభూమి:** అయోధ్యలో నిర్మించిన రామాలయంలో.. రామ్ దర్బార్ భక్తులకు అందుబాటులోకి రానున్నది. జూన్ ఆరవ తేదీ నుంచి ఆ దర్బార్‌లోకి భక్తుల్ని అనుమతించనున్నారు. అయితే రామ్ దర్బార్ ఓపెనింగ్ కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఈ ప్రక్రియతో అయోధ్య రామాలయ నిర్మాణం పూర్తి అయినట్లు అవుతుందన్నారు. 2020లో అయోధ్య ఆలయ నిర్మాణం ప్రారంభించిన విషయం తెలిసిందే. 2024లో రామ్‌లల్లా ప్రతిష్టాపన జరిగింది. ప్రధాని మోదీ ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. %రామ్ లల్లాకు ప్రాణ ప్రతిష్ట గత ఏడాదే జరిగిందని, అయితే ఇప్పుడు రాజారాంగా రాముడి విగ్రహాన్ని రామ్ దర్బార్‌లో ప్రతిష్టించనున్నట్లు నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఫస్ట్ ఫ్లోర్‌లో నిర్మిస్తున్న దర్బార్‌లో రాజా రామ్‌ను ప్రతిష్టిస్తారు. మే 23వ తేదీన జరిగే కార్యక్రమంలో రాముడు, సీత, రాముడి సోదరుల విగ్రహాలను ఆ రోజున ప్రతిష్టిస్తారని మిశ్రా వెల్లడించారు. దర్బార్‌లో రాముడి విగ్రహాన్ని ప్రతిష్టించిన సమయంలో పూజలు నిర్వహిస్తామని, కానీ అది ప్రాణ ప్రతిష్ట తరహాలో ఉండదన్నారు. భక్తులకు రామ్ దర్బార్‌లోకి ప్రవేశం కల్పించడానికి ముందు పూజలు జరుగుతాయని మిశ్రా చెప్పారు. రకరకాలు పూజలు నిర్వహిస్తామని, అవి జూన్ 5వ తేదీన పూర్తి అవుతాయన్నారు. మే 23, జూన్ 5వ తేదీలను మంగళకరమైన రోజులగా భావిస్తున్నట్లు వెల్లడించారు. పూజ ముగిసిన తర్వాత జూన్ 6వ తేదీ నుంచి రామ్ దర్బార్‌లోకి భక్తుల్ని అనుమతిస్తారన్నారు. జైపూర్ వైట్ మార్బుల్ తో చెక్కిన 5 అడుగుల ఎత్తు అయిన రాముడి విగ్రహాన్ని రామ్ దర్బార్‌లో ప్రతిష్టించనున్నారు. ఆ రాముడి విగ్రహంతో పాటు సీత, లక్ష్మణ, భరత, శత్రుఘ్న, హనుమాన్ విగ్రహాలు కూడా ఉంటాయన్నారు. పూజా కార్యక్రమాలను నిరాడంబరంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూన్ ఆరో తేదీ వరకు ఆలయంలోని రెండవ ఫ్లోర్ కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రధాన ఆలయానికి చెందిన నిర్మాణ పనులు పూర్తి అవుతాయని, అయితే కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. జూన్ ఆరో తేదీ వరకు రామాలయంతో పాటు ఆలయ ప్రాంగణంలో ఉన్న మరో ఏడు ఆలయాలు కూడా పూర్తి అవుతాయన్నారు. దీంట్లో మహర్షి వాల్మీకి ఆలయం కూడా ఉన్నది.

## దేశవ్యాప్తంగా భానుడి భగభగలు..

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి . పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే భారీగా నమోదవుతున్నాయి. భానుడి భగభగలకు జనాలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వృద్ధులు, పిల్లలు ఉక్కపోతకు అల్లాడిపోతున్నారు. దేశంలోని పలు రాష్ట్రాలను మంగళవారం వేడిగాలులు వణికించాయి. దేశరాజధాని ఢిల్లీ సహా గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా ఎడారి రాష్ట్రం రాజస్థాన్ లోని బార్మర్ లో దేశంలోనే అత్యధికంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అక్కడ మంగళవారం 46.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైటనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇది సాధారణం కంటే 7.6 డిగ్రీలు ఎక్కువ అని పేర్కొంది. బార్మర్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. జైసల్మేర్‌లో 45 డిగ్రీల సెల్సియస్, చిత్తోర్‌గఢ్‌లో 44.5 డిగ్రీల సెల్సియస్, బికనీర్‌లో 44.4 డిగ్రీల సెల్సియస్, గంగానగర్‌లో 44.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆయా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 7 నుంచి 9 డిగ్రీల సెల్సియస్ ఎక్కువ అని ఐఎండీ తెలిపింది. ఇక దేశరాజధాని ఢిల్లీలోని ప్రాథమిక వాతావరణ కేంద్రం సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. దీంతో రాజధానిలో ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. సోమవారం సఫ్దర్‌జంగ్‌లో ఉష్ణోగ్రతలు 40.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు ఐఎండీ పేర్కొంది. ఇది సాధారణం కంటే 5.1 డిగ్రీలు ఎక్కువ. గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని మొత్తం 27 స్టేషన్లలో 43 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. వాటిలో కనీసం 19 స్టేషన్లలో వేడిగాలులు నుండి తీవ్రమైన వేడిగాలులు నమోదైనట్లు పేర్కొంది. మరోవైపు గుజరాత్‌లోని సురేంద్ర నగర్‌లో 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజ్‌కోట్‌లో 44 డిగ్రీల సెల్సియస్, అమ్రేలిలో 43.8 డిగ్రీల సెల్సియస్, మహువ, కాండ్లాలో 43.4 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మహువలో సాధారణం కంటే 8.3 డిగ్రీలు ఎక్కువ అని ఐంఎడీ పేర్కొంది. మహారాష్ట్రలోని అకోలాలో 44.1 డిగ్రీల సెల్సియస్, నందూర్‌బార్‌లో 43.5 డిగ్రీల సెల్సియస్, జల్గావ్‌లో 43.3 డిగ్రీల సెల్సియస్, అమరావతరిలో 43 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని గుణ, రత్లామ్‌లలో ఉష్ణోగ్రతలు వరుసగా 43.4, 43.2 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యాయి. ఏప్రిల్ 10, 11 తేదీల్లో గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వేడిగాలుల పరిస్థితుల నుంచి ఉపపశమనం లభించొచ్చని ఐఎండీ అంచనా వేసింది.

## 59వ ఏట అమెరికా వెళ్లి.. ప్రపంచ విజ్ఞాన గతిని మార్చిన తెలుగువాడు.. సీఆర్ రావు ప్రస్థానం ఇదీ..!



**న్యూఢిల్లీ-నవభూమి:** వందేళ్లు పైబడిన వయసులో, స్టాటిస్టిక్స్‌లో నోబెల్ బహుమతితో సమానంగా పరిగణించే 'ఇంటర్నేషనల్ ప్రైజ్ ఇన్ స్టాటిస్టిక్స్' అందుకున్న అరుదైన మేధావి ఆయన. అంకెల గారడీతో ప్రపంచ విజ్ఞాన గతిని మార్చిన శాస్త్రవేత్త. తన పరిశోధనలతో ఆర్థికశాస్త్రం నుంచి వైద్యం వరకు, జన్యుశాస్త్రం నుంచి ఇంజనీరింగ్ వరకు అనేక రంగాలను ప్రభావితం చేసిన మహనీయుడు. ఆయనే కల్యంపూడి రాధాకృష్ణ రావు, ప్రపంచం ముద్దుగా సి.ఆర్. రావు అని పిలుచుకునే మన తెలుగు తేజం. ఆయన కథ.. గణాంకాలతో నిర్మించిన ఒక అద్భుత సౌధం లాంటిది, తరతరాలకు స్ఫూర్తినిచ్చేది.

**ప్రస్థానం మొదలైంది ఇలా..**

సి.ఆర్. రావు 1920 సెప్టెంబర్ 10న అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని బళ్లారి జిల్లా, హడగళిలో (ప్రస్తుతం కర్ణాటక) ఒక తెలుగు కుటుంబంలో జన్మించారు. ఆయన పుట్టింది ప్రస్తుత కర్ణాటక ప్రాంతమైనప్పటికీ, ఆయన ఇంటి పేరు, కుటుంబ నేపథ్యం, సంస్కృతి అన్నీ అచ్చమైన తెలుగే. ఆయన బాల్యం ఏపీలోని గూడూరు, నందిగామ, నూజివీడుల్లో గడిచింది. చిన్నతనం నుంచే గణితంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన రావు.. విశాఖపట్నంలోని ప్రతిష్టాత్మక ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్‌ను ఫస్ట్ క్లాస్‌లో పూర్తిచేశారు. ఆ తర్వాత కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి స్టాటిస్టిక్స్‌లో ఎంఏ పట్టా పొందడం ఆయన జీవితాన్ని కీలక మలుపు తిప్పింది. అక్కడే, ప్రఖ్యాత ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులైన పి.సి. మహలనోబిస్ లాంటి దిగ్గజాల ప్రభావం ఆయనపై పడింది. ఐఎస్ఐతో సుదీర్ఘ అనుబంధం..

సి.ఆర్. రావుకు కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ తో సుదీర్ఘ అనుబంధం ఉంది. 1943లో అక్కడ చేరిన రావు.. 1979 వరకు పనిచేశారు. దాదాపు 36 సంవత్సరాల పాటు ఆయన కోల్‌కతాలో గణాంక శాస్త్ర పరిశోధన, బోధన మరియు పరిపాలనలో కీలక పాత్ర పోషించారు. 1972-1976 వరకు ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ లో అత్యున్నత పదవి అయిన డైరెక్టర్‌గా సీఆర్ రావు పనిచేశారు. అంతకు ముందు అదే సంస్థలో రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ స్కూల్‌కు హెడ్‌గా, ప్రొఫెసర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

జవహర్‌లాల్ నెహ్రూ ప్రొఫెసర్, నేషనల్ ప్రొఫెసర్ లాంటి అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవాలతో సీఆర్ రావును భారత ప్రభుత్వం సత్కరించింది. భారతదేశంలో ఒక విద్యావేత్త చేరే అత్యున్నత స్థాయిలుగా వీటిని పరిగణిస్తారు. అంతేకాదు.. 1968లో రావుకు పద్మభూషణ్ ప్రకటించిన భారత ప్రభుత్వం.. 2001లో పద్మవిభూషణ్‌తో సత్కరించింది.

గణాంక శాస్త్రంలో విప్లవాత్మక ఆవిష్కరణలు:

సీఆర్ రావు కేవలం గణాంకాలను విశ్లేషించడమే కాదు, ఆ శాస్త్రానికి కొత్త మార్గాలను నిర్దేశించారు. ఆయన పరిశోధనల ఫలితంగా పుట్టిన సిద్ధాంతాలు స్టాటిస్టిక్స్‌కు మూలస్తంభాలుగా మారాయి.

క్రామెర్-రావు బౌండ్ : ఒక అనిశ్చిత పరిమాణాన్ని అంచనా వేయడంలో సాధించగల కచ్చితత్వానికి ఒక కనీస హద్దును ఇది నిర్దేశిస్తుంది. సిగ్నల్ ప్రాసెసింగ్ నుంచి ఎకనామెట్రిక్స్ వరకు ఎన్నోచోట్ల ఇది కీలకం.

రావు-బ్లాక్‌వెల్ థీరమ్ : ఒక అంచనాను మెరుగుపరచడానికి ఒక పద్ధతిని ఇది అందిస్తుంది. గణాంక అంచనాల సామర్థ్యాన్ని పెంచడంలో ఇది విప్లవాత్మక మార్పు తెచ్చింది.

**రావుస్ స్కోర్ టెస్ట్ :** గణాంక నమూనాలపై పరికల్పనలను పరీక్షించడానికి ఉపయోగించే మూడు ప్రాథమిక పద్ధతుల్లో ఇది ఒకటి.

ఇవే కాక, మల్టీవేరియేట్ అనాలిసిస్, డిజైన్ ఆఫ్ ఎక్స్‌పెరిమెంట్స్ లాంటి అనేక విభాగాలలో ఆయన చేసిన కృషి అపారం. ఆయన పరిశోధనల ప్రభావం ఎంతగా ఉందంటే, ఆయన పేరు మీదుగా అనేక గణాంక భావనలు, సిద్ధాంతాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి.

**అమెరికాలో ప్రస్థానం:**

ఇండియాలోని ISIలో కీలక పాత్ర పోషించిన తర్వాత.. సి.ఆర్. రావు తన పరిశోధనా పరిధిని విస్తరింపజేస్తూ 1979లో అమెరికాకు పయనమయ్యారు. అమెరికాలో కూడా సి.ఆర్. రావు విద్యాసంబంధ మరియు పరిశోధనా ప్రస్థానం అత్యంత ఉన్నత స్థాయిలో కొనసాగింది. 1979లో యూనివర్సిటీ ఆఫ్ పిట్స్‌బర్గ్‌లో 'యూనివర్సిటీ ప్రొఫెసర్'గా చేరిన ఆయన.. 1988లో పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీకి మారారు. అక్కడ ఆయనకు 'ఎబెర్లీ ఫ్యామిలీ చైర్ ఇన్ స్టాటిస్టిక్స్' లభించింది. అక్కడే ప్రఖ్యాత 'సెంటర్ ఫర్ మల్టీవేరియేట్ అనాలిసిస్'ను స్థాపించి, దానికి డైరెక్టర్‌గా వ్యవహరించారు. తర్వాత 'ప్రొఫెసర్ ఎమెరిటస్' అయ్యారు. పెన్ స్టేట్ నుంచి అధికారికంగా వైదొలిగిన తర్వాత కూడా, ఆయన పరిశోధనలు ఆపలేదు. యూనివర్సిటీ ఎట్ బఫెలో లో రీసెర్చ్ ప్రొఫెసర్‌గా కొనసాగారు. వయసు పైబడినప్పటికీ ఆయనలోని పరిశోధనా తృష్ణ తగ్గలేదు. తన 100వ ఏట కూడా పరిశోధనా పత్రాలను ప్రచురించారంటే ఆయన అంకితభావం అర్థం చేసుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా 39 విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు, అమెరికా 'నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్', లండన్ 'రాయల్ సొసైటీ ఫెలోషిప్', 'ఇండియా సైన్స్ అవార్డు' వంటి అసంఖ్యాకమైన పురస్కారాలు ఆయన్ను వరించాయి. వీటన్నింటికంటే మిన్నగా.. 102 ఏళ్ల వయసులో (2023 లో) 'ఇంటర్నేషనల్ ప్రైజ్ ఇన్ స్టాటిస్టిక్స్' ఆయన్ను వరించింది. ఇది ఆయన జీవితకాల కృషికి దక్కిన అత్యున్నత గౌరవం.

**వ్యక్తిగత జీవితం..**

సీఆర్ రావు వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. రావు, భద్రంబ దంపతులకు ఇద్దరు సంతానం. కుమారుడు వీరేంద్ర, కుమార్తె తేజస్విని. సీఆర్ రావు పరిశోధనల్లో బిజీగా ఉంటే.. పిల్లల పెంపకం, కుటుంబ బాధ్యతను భద్రంబ భుజానికెత్తుకున్నారు. సీఆర్ రావు పిల్లలిద్దరూ అమెరికాలోనే సెటిలయ్యారు. కుమార్తెకు దగ్గరగా ఉండొచ్చనే భావన కూడా ఆయన 59 ఏళ్ల వయసులో అమెరికా వెళ్లడానికి కారణమైంది. 1989లో ఆయనకు అమెరికా పౌరసత్వం లభించింది.

**తెలుగు వారసత్వం - గర్వకారణం:**

సీఆర్ రావు తన పూర్తి సమయాన్ని, శక్తిని గణాంక శాస్త్ర పరిశోధన, బోధనలకే అంకితం చేశారు. ప్రపంచస్థాయిలో ఆయన సాధించిన విజయాలు.. ఆయన తెలుగు మూలాలు అమెరికాలోని తెలుగువారితో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ఎల్లప్పుడూ గర్వకారణంగా నిలిచాయి. ఆయన సాధించిన విజయాలు తెలుగువారి ప్రతిభకు నిదర్శనం నిలిచింది. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో చదివిన ఒక తెలుగు బిడ్డ, ప్రపంచ విజ్ఞాన రంగంలో ఇంతటి ఉన్నత స్థాయికి చేరడం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఆయన స్థాయి మేధావి మన తెలుగువాడు కావడం గర్వించదగ్గ విషయం. 2023 ఆగస్టులో, 103 ఏళ్ళ వయసులో సి.ఆర్. రావు భౌతికంగా దూరమైనప్పటికీ.. గణాంక శాస్త్రానికి ఆయన అందించిన సేవలు, ఆయన పేరు మీద ఉన్న సిద్ధాంతాలు, శిష్య పరంపర ద్వారా ఆయన ఎప్పటికీ జీవించే ఉంటారు. గణాంక ప్రపంచంలో ఆయన ఒక ధ్రువతార, తెలుగు వారు సగర్వంగా తలెత్తుకునేలా చేసిన విజ్ఞాన యోధుడు.

## 19 ఏళ్ల యువతిపై గ్యాంగ్‌రేప్.. 6 రోజుల పాటు 23 మంది అత్యాచారం..!



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర సంఘటన వెలుగులోకి వచ్చింది. వారణాసిలో ఒక 19 ఏళ్ల యువతిపై కొందరు గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. మొదట ఓ వ్యక్తి ఆ యువతిని కెఫేకు తీసుకెళ్లి అక్కడి నుంచి తన ఫ్రెండ్స్, తెలిసిన వాళ్లకు అప్పగించి.. ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇంట్లో నుంచి వెళ్లిన కుమార్తె తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఆ యువతిని వెతికి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అయితే ఆ సమయంలో తనపై జరిగిన దారుణాన్ని వివరించని యువతి.. ఇంటికి వెళ్లిన తర్వాత తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఆ యువతి ఇచ్చిన సమాచారం ఆధారంగా నిందితులను వెతకగా.. మొత్తం ఇప్పటివరకు 9 మంది దొరికారు. మిగిలిన 14 మందిని పట్టుకునేందుకు పోలీసు బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. మార్చి 29వ తేదీన ఆ యువతి కొంతమంది యువకులతో కలిసి బయటికి వెళ్లింది. అయితే ఏప్రిల్ 4వ తేదీ వరకు కూడా ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎట్టకేలకు ఆ యువతిని గుర్తించగా.. తనపై అత్యాచారం జరిగినట్లు చెప్పలేదు. అయితే ఏప్రిల్ 6వ తేదీన బాధితురాలు.. తనపై గ్యాంగ్‌రేప్ జరిగినట్లు కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు వచ్చి మళ్లీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే మొత్తం 23 మంది నిందితులు ఉన్నారని బాధితురాలు చెప్పగా.. అందులో 12 మంది పేర్లను గుర్తించారు. మరో 11 మంది గుర్తుతెలియని వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత-బీఎన్ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల పేర్లు రాజ్ విశ్వకర్మ, సమీర్, ఆయుష్, సోహైల్, దానిష్, అన్మోల్, సాజిద్, జహీర్, ఇమ్రాన్, జైబ్, అమన్, రాజ్ ఖాన్ అని ఏసీపీ విదూష్ సక్సేనా వెల్లడించారు. మార్చి 29వ తేదీన మొదట రాజ్ విశ్వకర్మ ఆ యువతిని తన కేఫేకు తీసుకెళ్లాడు. అక్కడ రాజ్ విశ్వకర్మ, మరో వ్యక్తి ఆమెకు మాయమాటలు చెప్పి నమ్మించారు. ఆ తర్వాత రోజు సమీర్ అనే యువకుడు ఆమెను బైక్‌పై తీసుకెళ్లి మార్గమధ్యలో అత్యాచారం చేశాడు. మార్చి 31వ తేదీన ఆయుష్, అతని ఐదుగురు మిత్రులు ఆ యువతిని ఒక కేఫేకు తీసుకెళ్లి డ్రగ్స్ ఇచ్చి.. గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. ఆ తర్వాత ఏప్రిల్ 1వ తేదీన ఆ యువతిని హోటల్‌కు తీసుకెళ్లిన సాజిద్.. మరికొంతమందితో కలిసి ఆ యువతిపై అత్యాచారం చేశారు. అనంతరం ఇమ్రాన్ అనే యువకుడు కూడా మత్తు మందు ఇచ్చి హోటల్‌లోనే ఆమెపై అత్యాచారం చేసినట్లు బాధితురాలు పోలీసులకు వివరించింది. ఇక ఏప్రిల్ 2వ తేదీన రాజ్ ఖాన్ అనే వ్యక్తి.. ఆ యువతిని హుకుల్గంజ్‌లోని తన ఇంటిపైన టెర్రస్ మీదకు తీసుకెళ్లి అత్యాచారం చేయబోగా.. బాధితురాలు గట్టిగా అరిచింది. దీంతో ఆమెను అస్సీ ఘాట్ వద్ద వదిలిపెట్టాడు. అనంతరం ఏప్రిల్ 3వ తేదీన దానిష్ తన ఫ్రెండ్ రూమ్‌కు ఆ యువతిని తీసుకెళ్లగా.. అక్కడ కూడా మళ్లీ పలువురు వ్యక్తులు ఆమెపై అత్యాచారం చేసి.. చివరికి ఆమెను చౌక్‌ఘాట్ దగ్గర వదిలిపెట్టారు. అప్పుడే ఆ యువతిని పోలీసులు గుర్తించి.. కుటుంబ సభ్యులకు అప్పగించగా.. ఆ తర్వాతి రోజు వారికి జరిగిన విషయం మొత్తం వెల్లడించింది.


## అతి త్వరలో ఫార్మా ఉత్పత్తులపై సుంకాలు.. మరో బాంబు పేల్చిన ట్రంప్



**అమెరికా-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ . ప్రతీకార సుంకాలతో వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. భారత్ సహా పలు దేశాలపై టారిఫ్‌లు ప్రకటించారు. తాజాగా మరో బాంబు పేల్చారు అధ్యక్షుడు. త్వరలోనే ఔషధ ఉత్పత్తులపై సుంకాల మోత మోగించనున్నట్లు ప్రకటించారు. అమెరికాకు దిగుమతయ్యే ఔషధ ఉత్పత్తులపై భారీ ఎత్తున టారిఫ్‌లు విధించనున్నట్లు తెలిపారు. మంగళవారం రాత్రి నేషనల్ రిపబ్లికన్ కాంగ్రెషనల్ కమిటీ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. అమెరికాలో ఫార్మా ఉత్పత్తులు తయారు కావడం లేదన్నారు. అందుకే ఇతర దేశాల నుంచి వచ్చే ఔషధ ఉత్పత్తులపై సుంకాలు విధించనున్నట్లు తెలిపారు. ఈ చర్యతో చైనా సహా వివిధ దేశాల్లోని ఫార్మా కంపెనీలన్నీ అమెరికాకు తరలివస్తాయని, ఇక్కడ తమ ప్లాంట్లను తెరుస్తాయని వ్యాఖ్యానించారు. కాగా, ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, వీటిలో ఔషధ ఉత్పత్తులకు తాత్కాలికంగా మినహాయింపు లభించింది. ఇప్పుడు వాటిపై కూడా త్వరలోనే సుంకాలు విధించనున్నట్లు అధ్యక్షుడు ప్రకటించారు. ట్రంప్ నిర్ణయంతో భారత్‌కు పెద్ద ఎదురుదెబ్బే అని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే.. భారత ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులకు అమెరికా అతిపెద్ద ఎగుమతి మార్కెట్‌గా ఉంది. అమెరికా ప్రజలకు సరసమైన ధరలకే నాణ్యమైన ఔషధాలు అందడంలో భారతీయ ఫార్మా కంపెనీలది కీలకపాత్ర. భారత్ అమెరికాకు చేసే ఔషధ ఎగుమతులు ఎక్కువగా జనరిక్ మందులే ఉన్నాయని నిపుణులు పేర్కొన్నారు. అమెరికాకు భారత్ నుంచి 9 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అవుతున్నాయి. భారత్ చేసుకుంటున్న దిగుమతులతో పోల్చితే ఇది 10 రెట్లు అధికం. అమెరికాలో లభించే జనరిక్ ఔషధాల్లో దాదాపు 70 శాతం దిగుమతి అయినవే. ఇందులో సుమారు 50 శాతం భారత్ నుంచి వచ్చినవే. సిప్లా, లుపిన్, సన్ ఫార్మా వంటి సంస్థలతో పోల్చితే జనరిక్ ఔషధాలను భారీగా ఉత్పత్తి చేస్తున్న జైడస్, అరబిందో, డాక్టర్ రెడ్డీస్ తదితర కంపెనీలపైనే అమెరికా టారిఫ్ పెంపు ప్రభావం ఎక్కువగా ఉంటుందన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో ఫార్మా కంపెనీలు.. అమెరికా మార్కెట్ నుంచి ఐరోపా, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్ల వైపునకు వెళ్లడమే ఉత్తమమని ఔషధ రంగ నిపుణులు భావిస్తున్నారు.

## బ్రిటిషర్ల వ్యూహాన్ని చిత్తు చేసిన సర్దార్ పటేల్..!

### నెహ్రూ లేని టైం చూసి ప్లాన్ అమలు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** స్వాతంత్ర భారత భారత తొలి ఉప ప్రధాని, హోమ్ మంత్రి బర్డోలీ వీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ . స్వాతంత్ర అనంతరం దేశంలో ఏర్పడ్డ అనిశ్చితిని, అనైక్యతను తన చతురతతో పటేల్ పరిష్కరించారు. తొలి నుంచి విభజించు పాలించు విధానాన్ని అవలంభించిన ఆంగ్లేయులు మత ప్రాతిపదికన అఖండ భారతావనిని రెండు ముక్కలుగా చేశారు. అలాగే వెళ్తూ వెళ్తూ దేశంలోని సంస్థానాలకు స్వయం నిర్ణయాధికారాన్ని కూడా కట్టబెట్టారు. దీని ప్రకారం తమకు నచ్చితే సంస్థానాధీశులు భారత్ యూనియన్‌లో విలీనం కావచ్చు లేదా స్వతంత్రంగా వ్యవహరించవచ్చు.

మీరు భారత్‌లో లేదా... పాకిస్థాన్‌లో విలీనం కావచ్చే లేదంటే మీకు మీరు సొంతంగా రాజ్యాలు ఏలుకోవచ్చు' అనే స్వేచ్ఛను ఇచ్చారు. దీంతో సంస్థానాధీశులకు ఎక్కడలేని శక్తి వచ్చింది. ఎవరికివారు జెండా ఎగరేయడం మొదలుపెట్టారు. అన్నింటికీ మించి హైదరాబాద్, జూనాగఢ్, కశ్మీర్ లాంటి కీలక సంస్థానాలపై పాకిస్థాన్ కన్నేసింది. ఒకవేళ అవి పాక్‌లో కలిసిపోతే నిత్యం అశాంతి, అస్థిరత, ఘర్షణే. ఒకే ఇల్లులా ఉండాల్సిన దేశంలో ఇన్ని వేరు కుంపట్ల మంటలు భరించాలా? ఇలా కుదరదు.. పిల్ల రాజ్యాలన్నింటి తల్లి భారతి ఒడిలో చేర్చాలి... దేశమంతా ఒక్కటిగా ఉండాలి.. ఇందుకు ఉక్కు సంకల్పం కావాలి.. అలా సంస్థానాలను దేశంలో విలీనం చేసే బాధ్యతను 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వీకరించారు. దీనికోసం ప్రత్యేకంగా కేంద్రంల 'రాష్ట్రాల శాఖ' ఏర్పాటైంది. ఈ సమస్యను తనదైన శైలిలో పరిష్కరించి ఇండియన్ బిస్మార్క్‌గా వల్లభాయ్ పటేల్ మన్ననలు అందుకున్నారు. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ పాత్ర ఎలాంటిందో భారత యూనియన్‌లో స్వదేశీ సంస్థానాలు వీలినంలో పటేల్ ఉక్కు సంకల్పం అలాంటిది. 1947లో స్వాతంత్రం వచ్చేనాటికి దేశంలో 565 స్వదేశీ సంస్థానాలు ఉన్నాయి. వీటిలో కశ్మీర్, జునాగఢ్, హైదరాబాద్ మినహా మిగిలినవి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో బేషరుతుగా భారత సమాఖ్యలో అంతర్భాగమయ్యాయి. మిగతా మూడు సంస్థానాలను భారత్ యూనియన్‌లో విలీనం చేయడానికి పటేల్ పట్టుదలతో వ్యవహరించారు. వీటిలో ముఖ్యమైంది హైదరాబాద్ సంస్థానం. ఇందులోని 80 శాతం ప్రజలు హిందువులు, మిగతా 20 శాతం ముస్లింలు ఇతర మతాలకు చెందినవారు. ప్రపంచంలో అత్యంత ధనికుడిగా పేరొందిన ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ హైదరాబాద్ సంస్థానాన్ని ముస్లిం రాజ్యంగా చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించాడు. తమ సంస్థానానికి సొంతంగా కరెన్సీ, రైల్వే, సైనిక వ్యవస్థలు ఉండటం వల్ల హైదరాబాద్‌ను స్వతంత్ర రాజ్యంగా ఉంచాలనే బలీయమైన కోరిక ఆయనది. స్వాతంత్ర్యం అనంతరం మరికొంత కాలం వేచి చూసిన తర్వాత ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేస్తానని ఏడో నిజామ్ ప్రతిపాదించాడు. కానీ నిజాం వైఖరిపట్ల అనుమానంగా ఉన్న పటేల్ అందుకు అంగీకరించలేదు. ఇదే సమయంలో నిజాం సంస్థానంలోని రజాకార్లు మతకల్లోలాన్ని సృష్టించి ఆ ప్రాంతంలోని ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. నిజాం సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేయడానికి ఇదే సరైన సమయంగా పటేల్ భావించారు. ఆపరేషన్ పోలో ద్వారా సైనిక చర్యను చేపట్టి హైదరాబాద్ సంస్థానాన్ని స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగానే 1947 సెప్టెంబరు 13న ప్రారంభమైన ఆపరేషన్ మూడు రోజులు పాటు కొనసాగి అదే నెల 17న ముగిసింది. సైనికచర్యను ప్రధాని నెహ్రూ వ్యతిరేకించినా ఆయన ఆదేశాలను పట్టించుకోకుండా హైదరాబాద్ ప్రజలకు కిసాన్ వీరుడు విముక్తి కలిగించారు. నెహ్రూ యూరప్ పర్యటనకు వెళ్లడంతో ఇదే సైనిక చర్యకు సరైన సమయంగా భావించిన పటేల్ ఇండియన్ ఆర్మీకి ఆదేశాలు జారీచేశారు. కశ్మీర్‌ది మరో విచిత్రమైన పరిస్థితి. ఈ సంస్థానాధీశుడు రాజా హరిసింగ్ భారత్ యూనియన్‌లో కశ్మీర్‌ను విలీనం చేస్తున్నట్లు ప్రకటించాడు. అయితే దాయాది పాకిస్థాన్ కశ్మీర్‌లోని వేర్పాటువాదులను ప్రోత్సహించి దీన్ని వ్యతిరేకించేలా చేసింది. దీనిపై కూడా సైనిక చర్య ద్వారా శాశ్వత పరిష్కారం చేయాలని పటేల్ భావించినా నాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దీనికి ఒప్పుకోలేదు.


## జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ఘర్షణ పడ్డ ఎమ్మెల్యేలు..



**జమ్మూ-నవభూమి:** వక్ఫ్ బిల్లుపై చర్చ చేపట్టాలని జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో మూడు రోజులగా వాయిదాల పర్వం నడు స్తోంది. అయితే ఇవాళ కొం దరు ఎమ్మెల్యేలు శాసనసభ ప్రాంగణంలో ఘర్షణ పడ్డారు. దీంతో సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. అసెంబ్లీలో లోపల ఆప్ ఎమ్మెల్యే మెహరాజ్ మాలిక్, పీడీపీ ఎమ్మెల్యే వహీద్ పారా మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. రెండు వర్గాలుగా మారిన ఎమ్మెల్యేలు.. ఒకరిపై ఒకరు దూషణలు చేసుకున్నారు. గత రెండు రోజుల నుంచి కూడా అసెంబ్లీని స్పీకర్ అబ్దుల్ రహీమ్ వాయిదా వేశారు. ఇవాళ కూడా అధికార నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లిన నినాదాలు చేపట్టారు. ఇటీవల కేంద్రం ఆమోదించిన వక్ఫ్ బిల్లుపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీకి చెందిన ప్రతిపక్ష నేత సునిల్ శర్మ కూడా వెల్‌లోకి దూసుకెళ్లిన ఎన్‌సీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొందరు ఎమ్మెల్యేలు సభలో ధర్నా చేపట్టారు. దీంతో ప్రతిష్టంభన ఏర్పడింది. ఆ సమయంలో హౌజ్‌ను స్పీకర్ వాయిదా వేశారు.

## మాజీ గవర్నర్ తమిళిసైకి పితృ వియోగం





**చెన్నై-నవభూమి:**తమిళనాడు కాంగ్రెస్ పార్టీ మాజీ చీఫ్, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ తండ్రి కుమారి అనంతన్‌కన్నుమూశారు. ఆయన వయసు 93 ఏళ్లు. చెన్నైలోని ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన ఇవాళ తెల్లవారుజామున ప్రాణాలు విడిచారు. వయసు సంబంధిత రుగ్మతలతో ఆయన బాధపడుతున్నారు. 1977లో నాగర్‌కోయిల్ నుంచి ఆయన లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన సాహితీవేత్తగా కూడా. తమిళనాడు అసెంబ్లీకి అయిదు సార్లు ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. చెన్నైలోని సాలిగ్రామంలో ఉన్న తమిళిసై సౌందర్యరాజన్ నివాసంలో ఇవాళ ఆయన పార్థీవదేహాన్ని ఉంచారు. కుమారి అనంతన్ మరణవార్తకు సంబంధించిన అంశాన్ని తమిళిసై తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. పార్లమెంట్‌లో తమిళంలో మాట్లాడిన తొలి వ్యక్తి తన తండ్రి అని ఆమె పేర్కొన్నారు.

## జాతీయ విద్య లో త్రిభాషా సూత్రం తిరకాసు

త్రిభాషా సూత్రం ఇప్పు డు మళ్లీ ప్రధాన సమస్య గా ముం దుకు వచ్చిం ది. తమిళనాడు ప్రభుత్వం కేం ద్ర ప్రభుత్వం ప్రతిపాదిం చిన పి.ఎమ్.శ్రీ ఒప్పం దంపైసం తకం పెట్టకపోవడం , త్రిభాషా సూత్రాన్ని అమలు చేయడానికి నిరాకరిం చడం , అసలు 'జాతీయ విద్యా విధానం2020'ని తిరస్క రిం చడం తోకేం ద్రం తమిళనాడుకు ఇవ్వ వలసిన విద్యా రం గ నిధులు రెం డువేల కోట్ల రూపాయిలు నిలిపివేసిం ది. దీం తో ఇది పెద్దచర్చ గా మారిం ది. కేం ద్రం ఒకవిద్యా విధానాన్ని రూపొం దిం చి, దానిని రాష్ట్రాలు తప్ప నిసరిగా అమలు జరపాలని నిర్బం ధిం చడం , అమలు చేయకపోతే నిధులు ఆపివేస్తామనడంఅన్యా యమైన విషయం. ఇంతకు ముం దెన్నడూ ఇలా జరగలేదు. రాజ్యాం గకర్తలు విద్యను రాష్ట్ర జాబితాలో పెట్టారు. ఎమర్జెన్సీ కాలం లోఇందిరాగాం ధీ ప్రభుత్వం 42వ రాజ్యాం గ సవరణ ద్వా రా విద్య ను ఉమ్మ డి జాబితాలోకి మార్చిం ది. తిరిగి విద్యను రాష్ట్ర జాబితాకు మార్చా లనేడిమాం డు ముం దుకు వస్తున్న తరుణం లో కేం ద్ర విద్యా విధానాన్ని ప్రతి రాష్ట్రం విధిగా అమలు జరపాలని నిర్బం ధం చేయడం ప్రస్తుత చర్చ కు కారణంఅయిం ది.కేం ద్ర ప్రభుత్వం జూలై 29, 2020న 'జాతీయ విద్యా విధానం2020' (ఎన్.ఇ.పి2020) పేరున ఒక విధాన పత్రాన్ని ప్రకటిం చిం ది. దీనిని ఏదశలో కూడా పార్లమెం టులో చర్చ కు పెట్టలేదు. అటువం టప్పు డు వివిధ రాష్ట్రాల చట్టసభల్లో చర్చ కు పెట్టడం అనే సమస్యే తలెత్తదు. దీనిని జాతీయవిద్యా విధానం అనడం కం టే కేం ద్ర ప్రభుత్వ విద్యా విధానం అనడం సబబుగా ఉం టుం ది. ఈ విద్యా విధానంలో చాలా సమస్య లున్నా యి. ఎ) ఇదివిద్యా వ్యా పారాన్ని రద్దు చేయలేదు సరికదా, ప్రభుత్వ విద్యా సం స్థలకు నిధులు నిరాకరిస్తూ, ప్రతి విశ్వ విద్యా లయం తనకు అవసరమైన నిధులను తానేసమకూర్చు కోవాలని చెప్తుం ది. ఇది ప్రభుత్వ విద్యా సం స్థల్లో ఫీజుల పెం పుదలకు, పేద బడుగు, బలహీన వర్గాల విద్యా ర్థులకు విద్య నిరాకరణకుకారణమవుతున్నది. ఈ మధ్య విడుదల అయిన యు.జి.సి ముసాయిదా విధానంలో విశ్వ విద్యా లయాల్లో పదోన్నతులు కోరే అభ్య ర్థులువిశ్వ విద్యా లయాలకు నిధులు సమకూర్చే ప్రాజెక్టులను చేపట్టాలని, పదోన్నతి కల్పిం చడం లో వివిధ రూపాల్లో వారు సమకూర్చ గల నిధులు ఒక ప్రధానఅం శం గా ఉం టాయని ప్రతిపాదిం చిన విషయం విదితమే. బి) ఈ విధానం విద్యా రం గ విషయాలపై అధికారాన్ని కేం ద్ర ప్రభుత్వం చేతుల్లోకేం ద్రీకరిస్తుం ది. పాఠశాల పాఠ్య పుస్తకాలను సొం తం గా రాసుకునే హక్కు కూడా రాష్ట్రాలకు లేదు. వాటిని కేం ద్రమే రూపొం దిస్తుం ది, రాష్ట్రాలుఉపయోగిం చుకోవాలి. ఈ కేం ద్ర విద్యా విధానం ప్రకారం దేశవ్యా ప్తం గా అన్ని విశ్వ విద్యా లయాల్లో కోర్సు లు, చివరికి పరిశోధనలు (నేషనల్ రీసెర్చ్‌ఫౌం డేషన్ ద్వా రా) కూడా కేం ద్రమే నిర్ణయిస్తుం ది. ముం దుగా సూచిం చిన యు.జి.సి సర్క్యు లర్ 'రాష్ట్రాలు స్థాపిం చి నిర్వ హిస్తున్న విశ్వ విద్యా లయాలకుఉప కులపతుల నియామకం లో' రాష్ట్ర ప్రభుత్వా లకు పాత్రలేని విధానాన్ని ప్రతిపాదిం చిం ది. అయితే ఈ విషయం కొత్తది కాదు. ఇది ఎన్.ఇ.పి2020లో ఉం ది. సి) ఈ విద్యా విధానం సామాజిక న్యా యానికి పాతర వేసిం ది. 66 పేజీల విధాన పత్రం లో 'సామాజిక న్యా యం' అన్నపదబం ధం గాని, రిజర్వేషన్లు అనే పదం గాని కనిపిం చదు. మరల యు.జి.సి సర్క్యు లర్‌లోనే రిజర్వే షన్లు నీరుగార్చ డానికి సాక్ష్యా లు కనిపిస్తాయి. యు.జి.సి సర్క్యు లర్‌లో ఎస్సీ , ఎస్టీ,స్టీ నాన్ క్రీమీలేయర్ బీసీ, ఇ.బి.సి, అం గవైకల్యం ఉన్న వారికి నిర్దిష్ట శాతాల్లో రిజర్వే షన్ ఇస్తున్నట్లు పేర్కొ నలేదు.5శాతం మార్కు లు వెసులుబాటు మాత్రం ప్రతిపాదిం చారు. డి) ఈ విద్యా విధానం 'భారత జ్ఞాన వ్య వస్థ' పేరుతో కాషాయీకరణకు, చరిత్రవక్రీకరణకు, కాలం చెల్లిన భావాల వ్యా ప్తికి, చివరికి భూత వైద్యా నికి ప్రాతిపదికలు ఏర్పా టు చేసిం ది. ఇ) ఎన్.ఇ.పి2020 పాలక పార్టీ వ్య క్తులువారికి ఎటువం టి విద్యా సం బం ధమైన అర్హతలు లేకపోయినా ప్రొఫెసర్‌లు కావడానికి దారులు వేసిం ది. ఈ విషయానికి కూడా మనం జాతీయవిద్యా విధానం పత్రం చదవవలసిన అవసరం లేదు. యు.జి.సి సర్క్యు లర్‌లోనే 'ఎటువం టి విద్యా సం బంధమైన అర్హతలు లేని వారికి' వారి 'ఇతరసమర్థతలను' దృ ష్టిలో ఉం చుకుని 'ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్'గా విశ్వ విద్యా లయాలు నియమిం చవచ్చ ని ప్రతిపాదిం చారు. విశ్వ విద్యా లయాల్లో పాలక పార్టీవ్య క్తుల (ప్రస్తుతం బి.జె.పిబీ ఆర్.ఎస్.ఎస్) చొరబాటుకు ఇది రాజమార్గం . మరి ఇది ఒక్క తమిళనాడు సమస్య ఎలా అవుతుం ది. ఈ సమస్య లతో పాటుభాషా విధానం కూడా ప్రధానంగా ఉం ది.భాషా విధానం దీర్ఘకాలం గా మన దేశం లో ఒక సమస్య గా ఉం ది. 'వైవిధ్యం లో ఐక్య త' అనే భావం ఔన్నత్యం చూడలేకపోవడం , ఏకత్వం ద్వా రానేఐక్యత సాధ్య మవుతుం దని అనుకోవడం వల్ల సమస్య వస్తున్నది. దేశ ప్రజలం దరూ హిం దీ నేర్చు కుం టే దేశ ప్రజల ఐక్య త, ప్రాదేశిక సమగ్రత సాధ్యంఅవుతాయనే భావన ఆనాటి కాం గ్రెస్‌లో కూడా ఉన్నది. కమ్యూ నిస్టులు ఈ భావనకు గురి కాలేదు కాని, కొన్ని రకాల సోషలిస్టులు కూడా ఈభావజాలానికి నీరు పోశారు. అనేక చర్చ ల తరువాత 'భారత రాజ్యాం గ పరిషత్' హిం దీని అఖిల భారత అధికార భాషగా గుర్తిం చి, 1965 వరకుఆం గ్లం కూడా అధికార భాషగా కొనసాగిం చవచ్చ ని పేర్కొం ది. సహజం గానే 1965లో ఈ సమస్య మళ్లీ ముం దుకొచ్చిం ది. తమిళనాడులో హిం దీవ్య తిరేక ఉద్య మం తీవ్రం గా పెరిగిం ది. ఇతర దక్షిణాది రాష్ట్రాల ప్రజలు కూడా గొం తు కలిపారు. కేం ద్రం వెనక్కి తగ్గిం ది. అధికార భాష అనే సమస్య తోపాటు మరి రెం డు సమస్య లున్నా యి ఒకటి బోధనా మాధ్య మం , రెం డవది భాషల బోధన. బోధనా మాధ్య మం విషయానికి వస్తే కొఠారీ కమీషన్,'1986 నాటి జాతీయ విద్యా విధానం' మాతృ భాషా మాధ్య మాన్నే అత్యు న్నత స్థాయి వరకు సిఫారసు చేశాయి. 2010 ఏప్రిల్ 1 నుం చి అమలులోఉన్న 'బాలల ఉచిత నిర్బం ధ విద్యా హక్కు చట్టం 2009' ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలన్నిం టిలో 8వ తరగతి వరకు మాతృ భాషా మాధ్య మాన్నేనిర్దేశిస్తున్నది. 'జాతీయ విద్యా విధానం 2020' మాత్రం 5వ తరగతి వరకు మాత్రమే మాతృ భాషా మాధ్య మాన్ని సిఫారసు చేసి, 'వీలయితే 8వ తరగతివరకు' అనే మాట చేర్చిం ది.కొఠారీ కమిషన్, ఇంకా 1986లో వచ్చి న జాతీయ విద్యా విధానం కూడా త్రిభాషా విధానాన్నే సిఫారసు చేశాయి. కొన్ని ప్రధానమైన, ఆపైనప్రమాదక రమైన వెసులుబాట్లతో మోడీ 2.0 కాలం లో వచ్చి న 'జాతీయ విద్యా విధానం 2020' కూడా త్రిభాషా విధానాన్ని ప్రతిపాదిం చిం ది. ఈత్రిభాషా విధానంలో మాతృ భాష కాని ఆం గ్లం కాని తప్ప నిసరి కాదు! తాము తమిళ్, ఆం గ్లం విద్యా ర్థులకం దిస్తామని, మూడవ భాష తప్ప నిసరి చేయమని తమిళనాడు తెగేసి చెప్పిం ది. ఎన్.ఇ.ఎ2020లో కనీసం రెం డు దేశీయ భాషలు నేర్చు కోవాలని ఉం ది గాని, అం దులో ఒకటి వాడుకలో లేని సం స్కృ తం కూడా కావచ్చు . సం స్కృ తాన్ని ప్రోత్స హిం చడానికే ఇటువం టి విధానాన్ని తీసుకువచ్చా రు.

# సాంస్కృతిక విప్లవ కేతనం కానూరి వెంకటేశ్వరరావు




తెలుగు నేలలో సాంస్కృతిక రంగంలో ఎన్నటికీ చెరగని తనదైన ముద్ర వేసిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు కానూరి వెంకటేశ్వరరావు 1916 లో కృష్ణా గుడివాడ తాలూకాకోడూరు గ్రామంలో పేద రైతు కుటుంబంలో మాణిక్యమ్మ, సిద్దయ్య దంపతులకు జన్మించారు. ఆయనచిన్ననాటి నుండి జానపద కళారూపాలపై ముఖ్యంగా భజనలు, బుర్రకథ, పాట, పౌరాణిక నాటకాలుమరియు పద్యాలు మొదలైన వాటి పట్ల ఆయన ప్రత్యేక ఆసక్తిని పెంచుకొని సాంస్కృతిక కళాకారునిగాఎదిగారు.కానూరి వెంకటేశ్వరరావు 1940 వ దశకంలో కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావానికి లోనయ్యారు. 1943లో కోడూరులో పున్నయ్య దళం ప్రదర్శించిన కష్టజీవి అనే బుర్రకథ ప్రభావంతో ఆయనప్రజానాట్యమండలి సాంస్కృతిక సంస్థ నిర్వహించే ప్రదర్శనల పట్ల ఆకర్షితులయ్యారు. 1944 లోవిజయవాడలో నిర్వహించిన ప్రజా నాట్యమండలి బుర్రకథ శిక్షణా శిబిరం ద్వారా ద్వారా ఆయన బుర్రకథకళాకారునిగా రంగప్రవేశం చేసి బుర్రకథల ద్వారా అనేక ఉద్యమాలకు ఊపిరి పోశారు. కానూరివెంకటేశ్వరరావు 1945 లో ప్రజానాట్యమండలిలో చేరి 1950 వరకు క్రియాశీలకంగా పనిచేశారు. 1946లో తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతుగా ఆయన అనేక కళా ప్రదర్శనలు నిర్వహించారు.కమ్యూనిస్టు పార్టీపై తీవ్ర నిర్బంధం ఉన్న కాలంలో ఆయన అజ్ఞాత జీవితాన్ని అనుభవించారు.కానూరి వెంకటేశ్వరరావు 1956 లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు తాలూకా ఘనపురంగ్రామానికి వలస వెళ్లి వ్యవసాయ జీవితాన్ని ప్రారంభించారు. 1960 – 1970 కాలంలో ఆయన ప్రగతిబాగోతం అనే నాటకాన్ని రాసి పల్లెల్లో విస్తృతంగా ప్రదర్శించారు. 1968 నుంచి ఆయన క్రమంగావిప్లవపథం వైపు పయనించారు. కానూరి వెంకటేశ్వరరావు 1970 లో విప్లవ రచయితల సంఘం(విరసం) లో చేరి సాంస్కృతిక సేనానిగా పనిచేశారు. బుర్రకథలు, నాటికలు, నాటకాలు మొదలైకళారూపాలను ఆయన విప్లవ రచయితల సంఘం సభ్యులకు నేర్పారు. 1974లో జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్ సహకారంతో కానూరి వెంకటేశ్వరరావు 'అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య'ను స్థాపించి ఆ సంస్థద్వారా సాంస్కృతిక విప్లవాన్ని సృష్టించాడు అని చెప్పవచ్చు.



కానూరి వెంకటేశ్వరరావు బుర్రకథకి విస్తృత ప్రాచుర్యాన్ని తీసుకువచ్చి సాంస్కృతిక రంగంలో సరికొత్త చరిత్రని సృష్టించారు. ఉద్యమ లక్ష్యల సాధన కోసం ఆయన బుర్రకథని విరివిగాఉప యోగించారు. ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్‌సింగ్ చరిత్రలను ఆయన బుర్రకథలుగా మలిచారు. అలాగేజార్జిరెడ్డి, విప్లవ సింహం రామనర్సయ్య, కాచనపల్లి అమరవీరుల రక్తగానం, నెల్లిమర్ల కార్మికుల పోరాటబుర్రకథలు ఆయన రాశారు. అలాగే యక్షగానాలు, ఒగ్గు కథలు, హరికథ, చిందు భాగవతం మరియుపిట్టలదొర మొదలైన ఎన్నో రకాల కళారూపాలను ప్రజలను చైతన్యపరచడానికి ఆయన ప్రదర్శించారు. ప్రజా నాట్యమండలి బుర్రకథ దళంలో కలిసి కానూరి వెంకటేశ్వరరావు ఎన్నో ప్రదర్శనలిచ్చారు. బుర్రకథలో హాస్యం చెప్పటంలో ఆయన సమయస్ఫూర్తి అనన్యసామాన్యం.వ్యంగ్యాన్ని మేళవించి వర్తమాన రాజకీయాలపై కానూరి వెంకటేశ్వరరావు రాసిన పాటలు ఎంతోఖ్యాతి గడించాయి. ఆయన వ్యంగ్య రచయితగాను కూడా కీర్తింపబడి బహుళ ప్రచారం పొందారు. పాటలు,గేయరూపకాలు, నాటకాలు, నాటికలు రాయడం, పాడడం, శిక్షణ ఇవ్వడంలోనూ ఆయనకుమరెవ్వరూ సాటి రారు. ఆ రకంగా ఆయన ఎందరికో కళారంగపు మెలకువలు నేర్పి సాంస్కృతిక వారసత్వానికి వారధిగా నిలిచారు. ప్రఖ్యాత గాయకులుగా గుర్తింపు పొందిన అరుణోదయ రామారావు,విమలక్కలు ఆయన శిక్షణలో ఉత్తమ కళాకారులుగా రూపుదిద్దుకోవడం గమనార్హం.కానూరి వెంకటేశ్వరరావు కథకాని కథ అంటూ తన జీవిత చరిత్రను తానే స్వయంగారాసుకున్నారు. ఆయన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యతో పాటు విభిన్న సాంస్కృతిక సంఘాలలోసమాంతరంగా కొనసాగారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సాంస్కృతిక కార్యకర్తగా జీవితాన్నిఆరంభించి ఏడు దశాబ్దాల పాటు సాంస్కృతికోద్యమానికి సేవలు చేసి కానూరి తాతగా పేరు పొందినకమ్యూనిస్ట్ కురువృద్ధుడు కానూరి వెంకటేశ్వరరావు ఎంతోమంది కళాకారులకు పురుడు పోసి తనఅనుభవాలను రంగరించి మూడు తరాలకు పంచి 2015 ఏప్రిల్ 10 నాడు తన 99 వ యేట ఖమ్మంలోనిసి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో మరణించారు. నేడు ఆయన లేని లోటు సాంస్కృతికరంగంలో చాలా స్పష్టంగా కనిపిస్తుంది.కానూరి వెంకటేశ్వరరావు తన ప్రజా జీవితకాలపు ప్రారంభం నుండి తుది శ్వాస దాకా సాంస్కృతికరంగంలో ప్రజా కళాకారుడుగా అంకితభావంతో కొనసాగారు. చేతిలో కర్ర, చంకలో సంచి, భుజాన దోవతితప్ప ఆయన తనకంటూ ప్రత్యేకంగా ఏమి మిగుల్చుకోకుండా కేవలం సంచీలో కళా సాహిత్యంమాత్రమేకలిగి ఉండడం అతి సామాన్య మరియు నిరాడంబర జీవితానికి అద్దం పడుతుంది. ఆయన విప్లవసాంస్కృతిక జీవితం మొత్తం న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం లోనే సాదాసీదాగా గడిచిపోవడం చాలాఅరుదైన విషయం. ఆయన స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ ని నిరాకరించారు. అతి నిరాడంబరజీవితాన్ని గడిపిన కానూరి వెంకటేశ్వరరావు విప్లవ సాంస్కృతిక రంగంలో నిఖార్సైన కార్యకర్తగా జీవించిఎందరికో మార్గదర్శిగా నిలిచారు. అంతిమంగా ఆయన జీవితం నుండి భావితరాలు ముఖ్యంగా కమ్యూనిస్ట్‌సమాజ స్వాప్నికులు నేర్చుకొని ఆచరించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయి.( ఏప్రిల్ 10 కానూరి వెంకటేశ్వరరావు 10 వ వర్ధంతి )

**– జె.జె.సి.పి. బాబూరావు**
**రీసెర్చ్ స్కాలర్,**
**సెల్: 94933 19690.**


# ముస్లింలపై మరో దాడి




వక్ఫ్ చట్టం 2025లో అనేక సవరణలు తీసుకురావడం ద్వా రా ముస్లిం మత సం స్థలు మరియు వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ నియం త్రణ పెరిగిం ది. ఈ సవరణలు ముస్లిం ల హక్కు లను దృ ష్టిలో పెట్టుకుని నెమ్మ దిగా దాడి చేస్తున్న ట్లు వివాదాలను రేకెత్తిస్తున్నా యిస్వా తం త్ర్య తొలి దశాబ్దం లో తీసుకువచ్చి న వక్ఫ్ చట్టం 1954ను రద్దు చేస్తూ పార్లమెం టు 1995లో కొత్త వక్ఫ్ చట్టాన్ని ఆమోదిం చిం ది. ఈ చట్టానికి2013లో ప్రధాన సవరణలు చేశారు. జరిగిన సవరణలు 57 అని నా లెక్కలో తేలిం ది. దాదాపు 12 సం వత్స రాలు గడిచిపో యాయి. ఎవరిప్రయోజనాల కోసమయితే ఆ చట్టాన్ని చేశారో వారు ఏమైనా ఫిర్యా దులు చేస్తే వాటి ఆధారం గా కొత్త సవరణలు తప్ప నిసరి అని లేదా లాభదాయకమనిప్రభుత్వం విశ్వ సిం చిన పక్షంలో సవరణల బిల్లు ద్వా రా సదరు చట్టం లో సం స్క రణలు తీసుకురావచ్చు . అయితే వక్ఫ్ (సవరణ) బిల్లు2025 చేసిం దివక్ఫ్ చట్టాన్ని సం స్క రిం చడం ఎం త మాత్రం కాదు. అం దుకు విరుద్ధంగా ప్రస్తుతమున్న చట్టాన్ని , బీజేపీ నేతృ త్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం తన సొం తఉద్దేశాలతో గుర్తిం చడానికి వీలు లేకుం డా వికృ తం చేసిం ది. ఒక అసమగ్ర చట్టాన్ని తీసుకువచ్చింది. బహుళ మతాలు విలసిల్లుతున్న ఒక ప్రజాస్వా మిక దేశం లో గౌరవిం చవలసిన మొదటి సూత్రం అన్ని మతాలు సమానమే అన్నది కాదూ? ఏదైనా ఒక మతానికి చెం దిన మత సం స్థల నిర్వ హణ అనేదివిధిగా అదే మతస్థుల చేతుల్లో ఉం డితీరాలి. హిం దూ మతస్థులు అత్య ధికం గా ఉన్న భారత్‌లో ఆ సూత్రం హిం దూ దేవాదాయ, ధర్మా దాయ సం స్థలుఅన్ని టికీ ఎటువం టి మినహాయిం పు లేకుం డా వర్తిం ప చేస్తున్నా రు. 'మైనారిటీ' మతాల విషయంలోనూ ఈ సూత్రాన్ని భారత రాజ్యాం గం ప్రకారంవర్తిం ప చేస్తున్నా రు.మత సం స్థల నిర్వ హణలో స్వే చ్ఛ అనే విషయమై భారత రాజ్యాం గ అధికరణ 26 ఇలా నిర్దేశిం చిం ది: 'ప్రజా సంక్షేమం , ఆరోగ్య కరమైన నైతికతలకులోబడి మత సం స్థల నిర్వ హణకు సం బం ధిం చి ప్రతి మతానికి ఈ క్రిం ద ఉదహరిం పబడిన స్వే చ్ఛ ఉం టుంది మత, ధార్మి క సం స్థల సం స్థాపన,నిర్వ హణబీ మత విషయాల సం బం ధిత కార్య కలాపాలను తమకుతామే నిర్వ హిం చుకొనుటబీ స్థిర, చరాస్తులను సమకూర్చు కొనుటబీ చట్టం ప్రకారంసదరు స్థిర, చరాస్తుల నిర్వ హణ. హిం దూ మత సం స్థలు, దాతృ త్వ సం స్థల పాలనా వ్య వహారాలను హిం దువులు మాత్రమే నిర్వ హిస్తున్నా రు. హిం దూదేవాలయాలు, మత సం స్థలు, దాతృ త్వ సం స్థల నిర్వ హణ, పాలనా వ్య వహారాలలో హిం దూయేతరులకు పాత్ర కల్పిం చాలని ఎవరూ సూచిం చరు,హిం దువులు ఎవరూ అటువం టి సూచనను అం గీకరిం చబోరు. ఇది స్ప ష్టం . (అసలు హిం దూయేతరులు ఎవరినీ తిరుమలతిరుపతి దేవస్థానంలో కనీసం ఉద్యో గులుగా కూడా నియమిం చకూడదని ఆం ధ్రప్రదేశ్ ముఖ్య మం త్రి డిమాం డ్ చేశారు). ఇతర మతాలకు చెం దిన కోట్లాది అనుయాయులు కూడా అదే అభిప్రాయాన్ని కలిగివున్నా రు. ప్రస్తుతం హిం దూ, క్రైస్తవ, సిక్కు , బౌద్ధమతాలకు సం బంధిం చిన ఆరాధనా మం దిరాలు, దాతృ త్వసం స్థలలో ఏ ఇతర మతానికి చెం దిన వ్య క్తికి పాత్ర కల్పిం చేం దకు చట్టాలు అనుమతించడం లేదు. వక్ఫ్ చట్టం %–%1995 కిం ద ఆ సూత్రాన్నినిష్ఠాబద్ధం గా పాటిం చారు. వక్ఫ్ అం టే ముస్లిం చట్టం గుర్తిం చిన ధార్మి క, మత, దాతృ త్వ కార్య కలాపాల కోసం ఏ వ్య క్తి అయినా ఆస్తిని శాశ్వ తం గాసమర్పిం చడం . ముస్లిమేతరులు సృ ష్టిం చిన వక్ఫ్ లను సైతం న్యా యస్థానాలు గుర్తిం చడం జరిగిం ది. ఇందుకు అనేక ఉదాహరణలు ఉన్నా యి.అం తేకాకుం డా ప్రస్తుతమున్న చట్టం ప్రకారం ఒక వక్ఫ్ అనేది చాలవరకు స్వ తం త్ర, స్వ యంపాలిత ఆస్తి. రాష్ట్రాల స్థాయిలో వక్ఫ్ ఆస్తుల నియంత్రణకుఅత్యు న్నత సం స్థ వక్ఫ్ బోర్డు. ఇందులో సభ్యు లు అం దరూ విధిగా ముస్లిం లే ఉం టారు. ఛీఫ్ ఎక్జిక్యూ టివ్ అధికారి సైతం ముస్లిమే అయివుం డాలి. ఈబోర్డు తన అధికారాలను వక్ఫ్ ఆదేశాలకు, వక్ఫ్ లక్ష్యా లకు, వక్ఫ్ ఆచారాలు, ఉపయోగాలకు అనుగుణం గా చెలాయిం చాలి. వక్ఫ్ ఆస్తులపై న్యా యనిర్ణయాలు తీసుకునే అధికారం ఒక ట్రిబ్యునల్‌కే ఉం టుం ది. ఈ న్యా యాధికార సం స్థకు జిల్లా జడ్జి చైర్‌పర్స న్‌గా ఉం టారు. వివాదాస్ప ద సవరణ బిల్లుఎం తో కాలం గా ఉన్న సూత్రాలు, ఆచరణలను తలకిం దులు చేసిం ది: (1) 'ఏ వ్య క్తి అయినా' ఒక వక్ఫ్ ను సృ ష్టిం చలేడుబీ కనీసం ఐదు సం వత్స రాలుగాఇస్లాం ను ఆచరిస్తున్నా నని నిరూపిం చిన వ్య క్తి మాత్రమే ఒక వక్ఫ్ ను సృ ష్టిం చాలి. ఎం దుకు? ఒక వ్య క్తి తాను ఇస్లాం ను ఆచరిస్తున్నా నని ఎలానిరూపిం చాలి? సమాధానం లేదు. (2) ఒక వక్ఫ్ సృ ష్టికర్త తన చర్య వెనుక ఎటువం టి 'వం చనాపూర్వ క ఎత్తుగడ' లేదని నిరూపిం చాలి.'వం చనాపూర్వ క ఎత్తుగడ' అం టే ఏమిటి? సమాధానం లేదుబీ (3) వక్ఫ్ గా సమర్పిం చిన ఆస్తి 'ప్రభుత్వ ' ఆస్తి అని వాదన వస్తే దాని నిజానిజాలపైసీనియర్ ప్రభుత్వా ధికారి విచారణ నిర్వ హిం చాలి.సదరు వక్ఫ్ ప్రభుత్వ ఆస్తి అవునో కాదో ఆ విచరాణాధికారి నిర్ణయిస్తాడు. ప్రభుత్వ ఆస్తి అని నిర్ధారిం చినపక్షంలో ఆ అధికారి అం దుకు సం బంధిం చి రెవెన్యూ రికార్డులలో సవరణలు చేయాలి. ఇది న్యా యమూర్తి తన సొం త కేసులో తానే తీర్పు ఇవ్వ డం 'లాం టిది కాదా? ఈ ప్రశ్న కూ సమాధానం లేదు.(4) రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యు లు ముస్లిం లే అయి ఉం డాలన్న నిబంధనను తొలగిం చారు. ఈ ప్రకారం ముస్లిమేతరులను కూడా వక్ఫ్ బోర్డులో నియమితులవుతారు. మరి దురుద్దేశాలతో వ్య వహరిం చే ఒక ప్రభుత్వం ముస్లిమేతరులనే ఎక్కు వగా వక్ఫ్ బోర్డు సభ్యు లుగా నియమిం చవచ్చు . ఇదొకతిరోగామి నిబం ధన. మరి దీన్ని ఇతర మతాల సం స్థల పాలనావ్య వహారాలకు కూడా వర్తిం పచేస్తారా? హిందూ మత/ దాతృ త్వ సం స్థలలోహిం దూయేతరులను నియమిస్తారా? సమాధానం లేదుబీ (5) వక్ఫ్ (సవరణ) బిల్లు నమూనా అద్వి తీయమైనది. దీని స్ఫూ ర్తితో ఇతర మతాల సం స్థలకుసం బం ధిం చిన చట్టాలలో కూడా సవరణలు చేస్తారా? బీజేపీ నేతృ త్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం ముస్లిం లపై దాడిని జాతీయ పౌరుల పట్టిక/ పౌరసత్వసవరణ చట్టం తో ప్రారం భిం చిం ది.ఉమ్మ డి పౌర స్మృ తిని తొలుత ఉత్తరాఖం డ్‌లో ప్రయోగాత్మ కం గా ప్రవేశపెట్టారు. ముస్లిం లు మెజారిటీగా ఉన్న ఏకైక రాష్ట్రం జమ్మూ కశ్మీ ర్‌నువిభజిం చి కేం ద్ర పాలిత ప్రాం తాల స్థాయికి కుదిం చారు. 2019–20 నుం చి 2023–24 దాకా మైనారిటీలకు మొత్తం రూ.18,274 కోట్ల మేరకుబడ్జెట్ కేటాయిం పులు చేశారు. అయితే ఆ మొత్తం లో రూ. 3,574 కోట్ల ఖర్చు పెట్టనే లేదు. మౌలానా ఆజాద్ ఫెలోషిప్ ఫర్ మైనారిటీ స్టూడెం ట్స్ తోసహా ముస్లిం లకు అం దిస్తున్న విద్యా సం బం ధ సహాయాన్ని నిలిపివేశారు. వక్ఫ్ (సవరణ) బిల్లు ముస్లిం మతస్థులపై మరో దాడి, సం దేహం లేదు. అదొకదుష్టయోచన ఫలితమని స్ప ష్టమవుతోం ది. గత ఏడాది 18వ లోక్‌సభ ఎన్ని కలలో ఓటర్లు తమకు ఇచ్చిం ది 240 సీట్లు మాత్రమే అయినప్ప టికీ ప్రజల వైఖర్లు, అభిప్రాయాలు ఏమీ మారలేదని భారతీయ జనతా పార్టీ భావిస్తోం ది. 17వ లోక్‌సభ కాలం లో అనుసరిం చిన రాజకీయ అజెం డానే జాతీయ పాలక పార్టీ ఇప్పు డూ ఔదలదాల్చు తోం ది. మార్పు లేని ఆ అజెం డానే అమలు పరిచేం దుకు బీజేపీ నిశ్చ యిం చుకుం ది. అం దులో భాగమే పార్లమెం టు

# మన రాముడు ఆనంద స్వరూపుడు

భక్తి



ధర్మానికి ప్రతిరూపమైన రాముడు ఎందుకు ఎన్నో కష్టాలు అనుభవిం చాల్సి వచ్చిం ది అనే సం దేహం చాలామం దికికలు గుతుం ది. ధర్మా చరణలో వచ్చే కష్టాల పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్లే, ఎక్కు వ మం ది ధర్మం కన్నా సుఖాన్నేప్రాధాన్యం గా చూస్తున్నా రు.'రామో విగ్రహవాన్ ధర్మః ' అని రామాయణం చెబుతొంది. అం టే రాముడు ధర్మా నికి ప్రతిరూపం . రాముడుఅం త ధర్మ బద్ధం గా జీవిం చాడు. 'మరి అం త ధర్మ బద్ధంగా జీవిం చిన రాముడికి ఎం దుకు అన్ని బాధలు,కష్టాలు? ధర్మా చరణ అం టే అలా కష్టాలు, బాధలు అనుభవిం చాలా? సాక్షాత్తూ పరమాత్మ అయిన రాముడేధర్మా చరణ కోసం అన్ని కష్టాలు ఎదుర్కో వలసివస్తే మరి మనలాం టి సామాన్య మానవుల పరిస్థితి ఏంటి?ధర్మా చరణలో వచ్చే కష్టాలు, బాధలు మనం తట్టుకోగలమా?'– ఇలాం టి సం దేహాలు కొం దరికి కలుగుతూఉం టాయి. ఇదే విధం గా – 'ధర్మం కోసం ఆనందాన్ని పణం గా పెట్టడమా లేక ఆనందం కోసం ధర్మా న్నితప్ప డమా?' అనే సం కోచం కూడా కలుగుతుం ది. అలాం టి సం దర్భా లలో ఎక్కు వ మం ది రెం డో వైపే మొగ్గుచూపుతారు. దీనికి ప్రధాన కారణం – ధర్మా చరణ గురిం చి సరైన అవగాహన లేకపోవటమే!అం టే ఏమిటి?..ధర్మా చరణ అం టే శాస్త్ర నియమాలను పాటిం చడం . ప్రకృ తి నియమాలకు అనుగుణం గా జీవించడం ఇటువం టి జీవనం మనకు ఇహలోకం లో సుఖసం తోషాలు ఇవ్వ డమే కాకుం డా, మరణానంతరం ఉన్నతగతులను ప్రసాదిస్తుం ది. అం తేకాని ధర్మం అం టే కష్టాలు మోయడం కాదు, బాధలు అనుభవిం చడంఅం తకన్నా కాదు. నిజానికి ధర్మం వలన మాత్రమే మనం అసలైన ఆనందాన్ని పొం దగలం , సుఖప్రదమైన జీవితం అనుభవిం చగలం . అధర్మం వలన, అనగా ప్రకృ తి విరుద్ధచేష్టల వలన, మనకు వచ్చే ది కేవలంక్షణికమైన ఆనందం మాత్రమే. ఉదాహరణకు మద్య పానం మనకు ఆనందాన్ని , సుఖాన్ని ఇస్తుం ది. కానీ హ్యాం గోవర్‌లు మిగులుస్తుం ది.విషవలయంలోకి నెడుతుం ది. కానీ ధర్మం వలన వచ్చే ఆనందం అమృ తపానం లాం టిది. దానికి 'హ్యాం గోవర్'లాం టి దుష్ప్ర భావాలు ఉం డవు. నిలకడ అయిన ఆనందం లభిస్తుం ది.మరి మన రాముడు ధర్మా చరణ చేసి కూడా ఎం దుకు అన్ని కష్టాలు అనుభవిం చాడు? నిజానికి మనం ఊహించుకున్నట్లు రాముడు అన్ని కష్టాలూ పడలేదు, అం త దుః ఖమూ అనుభవిం చలేదు. రాముడు అయోధ్య నుపాలిం చే సమయంలో ప్రజలం దరూ ఆనం దంగా, సుఖసం తోషాలతో జీవిం చారు. అలానే రాముడూఆనందం గా జీవిం చాడు. కాకపోతే పట్టాభిషేకానికి ముం దు పద్నా లుగు ఏళ్ళు వనవాసం చేయవలసి వచ్చిం ది.విలాసవం తమైన రాజభోగాలు వదిలి ఆలా 14 ఏళ్ళు వనవాసానికి వెళ్లడం మనలాం టి మనుషులకు నిజం గాచాలా బాధాకరమైన విషయమే అవుతుం ది. కానీ రాముడు మహాజ్ఞాని, చిన్న వయస్సు లోనే వసిష్ఠుడు వంటి మహర్షుల నుం చి బ్రహ్మ జ్ఞానాన్ని పొం దినవాడు. అటువం టి జ్ఞానులకు రాజభోగాలు, అధికారం వం టివితృ ణప్రాయాలు. రాముని వం టి పరాక్రమవం తులకు వనవాసం ఒక విహారయాత్ర అవుతుం ది. కాబట్టిరాముడు వనవాసం చేసి బాధలు అనుభవిం చాడు అనుకోవడం పొరపాటు.ఇక పోతే తం డ్రి మరణం , సీతా వియోగం , రావణ పీడ... వాటి వలన రాముడు కొం త దుః ఖాన్నిఅనుభవిం చాడు. కానీ జ్ఞాని కాబట్టి తం డ్రి మరణాన్ని అర్థం చేసుకుని ముం దుకు సాగాడు, సీతా వియోగాన్నిసహనంతో భరిం చాడు. ధైర్యం గా శత్రువుతో పోరాడి విజయం సాధిం చాడు. రాముడు కూడా కొన్ని కష్టాలు,బాధలు, సవాళ్లు ఎదుర్కొన్నాడు. కానీ వాటిని తప్పిం చుకోడానికి ఆయన ధర్మా న్ని తప్ప లేదు.

## ఫంగస్ మాయం

వేసవిలో మొక్కలు ఎండిపోవద్దని మూడు పూటలా నీళ్లు పోస్తుంటారు కొందరు. ఇంకొందరు మాటిమాటికీ ఎందుకని.. ఒక్కసారే కుండీలను పూర్తిగా నింపేస్తుంటారు. అయితే, ఇలా పరిమితికి మించి నీళ్లు పట్టడం.. మొక్కలకు హాని కలిగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎప్పుడూ తడిగా ఉండే ప్రాంతంలో ఫంగస్ ఎక్కువగా పెరుగుతుంది.



%అది మొక్కలను నాశనం చేస్తుంది. మొక్కల ఆకులు, పై భాగాల్లోనేకాదు.. మొక్కల మూలాల్ని కూడా దెబ్బతీస్తుంది. కొన్నిరకాల ఫంగస్‌లు.. మొక్కలు చనిపోయేలా చేస్తాయి కూడా! అందుకే మొక్కలు ఎక్కువ తేమలో ఉండకుండా చూసుకోవాలి. కుండీల్లోని మట్టి పొడిగా ఉన్నప్పుడే నీళ్లు పట్టాలి. ఫంగస్ పట్టినట్లు గుర్తిస్తే.. దాల్చిన చెక్క పొడిని మొక్కల మొదట్లో చల్లాలి. ఇందులోని యాంటీ ఫంగల్ లక్షణాలు.. ఫంగస్‌ను సమూలంగా నిర్మూలిస్తాయి. అంతేకాదు.. ఫంగస్ మూలంగా దెబ్బతిన్న మొక్కల్ని కోలుకునేలా చేస్తాయి.

# అడ్రెస్ మారుతుందోచ్!



అమ్మాయిల షాపింగ్ అ'డ్రెస్' మారుతున్నది. చీరలు, చుడీదార్లను కాదని.. టీస్, హూడీస్, షర్టులను ఇష్టపడేవారి సంఖ్య పెరుగుతున్నది. వీటికోసం దుకాణాల్లో తెగ వెతికేస్తుండటంతో.. పురుషుల విభాగం కిటకిటలాడుతున్నది.

దుస్తుల విషయంలో అమ్మాయిలు మరింత సౌకర్యాన్ని కోరుకుంటున్నారు. తమకు నచ్చేవి-నప్పేవి కొనుగోలు చేసేందుకు.. అక్కడా, ఇక్కడా అనే తేడా లేకుండా వెతికేస్తున్నారు. ముఖ్యంగా దుస్తుల దుకాణాల్లో పురుషుల విభాగాన్ని అస్సలు వదలడం లేదు. అంతేకాదు, ఒత్తిడి లేని షాపింగ్ అనుభవాన్ని పొందాలని భావించినప్పుడల్లా.. పురుషుల విభాగంలోనే షాపింగ్ చేస్తామని చాలామంది అమ్మాయిలు చెబుతున్నారు. ఆఫీస్ కోసం ఫార్మల్ డ్రెస్ కావాలన్నా.. అబ్బాయిల బ్రాండ్స్‌నే కోరుకుంటున్నామని అంటున్నారు. కొన్ని లేడీస్ స్పెషల్ బ్రాండ్ల ఫిటింగ్స్‌లో తేడాలు కనిపిస్తుంటాయనీ, దాంతో ప్రతిరోజూ ఫిటెడ్ షర్ట్స్ ధరించాలంటే ఇబ్బందిగా ఉంటుందని ఫీలవుతున్నారు. అందుకు బదులుగా.. వదులుగా ఉండే అబ్బాయిల కాలర్ షర్టులను సౌకర్యంగా వాడుకుంటున్నామని కాలరెగరేసి మరీ చెబుతున్నారు. కాలేజీ అమ్మాయిలు కూడా.. బటన్లు ఉండే హూడీలు, కూల్ టీ షర్టులను కోరుకుంటున్నారు. ఇక వ్యాయామం కోసం ఉపయోగించే షార్ట్స్, ట్రాక్ ప్యాంట్స్‌ను కూడా మగవాళ్ల బ్రాండ్స్‌లోనే చూసుకుంటున్నారు. మహిళలతో పోలిస్తే.. పురుషుల అథ్లెటిక్స్ కలెక్షన్ మెరుగ్గా ఉండటమే ఇందుకు కారణం. పురుషుల షార్ట్స్, ట్రాక్ ప్యాంట్స్ ప్యాకెట్స్‌తో వస్తాయి. మహిళల దుస్తులలో చాలా బ్రాండ్‌లు ఇప్పటికీ ప్యాకెట్స్‌ను అందించడం లేదని అతివలు వాపోతున్నారు. వీటితోపాటు బటన్ డౌన్ షర్టులు, లాంగ్ టీ షర్టులు, హూడీలు, స్వెట్‌షర్టుల్లోనూ అబ్బాయిల కలెక్షన్ నుంచి తీసుకుంటున్న అమ్మాయిలు పెరుగుతుండటం విశేషం.

# ఆదివాసీ అందం ఢోక్రా!





ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ప్రత్యేకంగా ఉంటాయి. కొండకోనల్లో జీవించే గిరిజనులకు వనమంటే ప్రాణం. వారి జీవనవిధానంలో సహజ సౌందర్యం ప్రతిబింబిస్తుంది. ముఖ్యంగా ఈ అడవి బిడ్డలు ధరించే ఆభరణాలు.. ప్రకృతి సోయ'గాలాలు' వేస్తాయి! ఈ ఆభరణాల్లో ఒక్కో తెగవి ఒక్కో శైలిలో ఉంటాయి. వేటికవే ప్రత్యేకతను కలిగి ఉంటాయి. ఆధునిక అతివలను తెగ ఆకట్టుకుంటున్న ఢోక్రా ఆదివాసీ ఆభరణాల ముచ్చట్లు ఇవి..

ఢోక్రా నగలు భారతదేశంలోని ప్రాచీన కళారూపాలలో ఒకటి. వీటిది శతాబ్దాల చరిత్ర. ఈ నగలు సింధు నాగరికతలోనూ మనగడలో ఉన్నాయని చెబుతారు. తరతరాలుగా గిరిజనులు ఈ కళారూపాలను కాపాడుకుంటూ వస్తున్నారు. ప్రకృతి అందాలు, జంతువులు, పక్షులు, ఆదివాసీ దేవతల ఆకృతులు ఈ నగల్లో నిగనిగలాడుతూ ఉంటాయి. చేతులతో తీర్చిదిద్దిన ఈ ఆభరణాల్లో అణువణువూ అద్భుతం అనిపిస్తుంది. వీటిని సాధారణంగా కంచు, ఇత్తడితో తయారుచేస్తారు.

%లాస్ట్ వాక్స్ టెక్నిక్‌ను ఉపయోగించి కళాకారులు వీటిని తయారుచేస్తారు. ఈ పద్ధతిలో మొదట మైనంతో అచ్చు (మోల్డ్) తయారుచేసి దాని చుట్టూ మట్టి పూత పూస్తారు. తర్వాత మైనాన్ని కరిగిస్తారు. దాని స్థానంలో కంచు లేదా ఇత్తడిని కరిగించి పోసి నగకు ఓ రూపం తెస్తారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఝార?ండ్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లోని గిరిజన కళాకారులు వీటిని రూపొందిస్తున్నారు. ఇదే పద్ధతిలో ఇప్పుడు స్వచ్ఛమైన బంగారం, వెండి, ప్లాటినం లాంటి ఖరీదైన లోహాలతో తయారైన నగలు కూడా మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి.

ఢోక్రా ఆభరణాలు ప్రకృతి అందాలను, సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. సూర్యచంద్రులు, రాధాకృష్ణులు, చెట్లు, జంతువుల ఆకారాలు పొదిగిన హారాలు, వంకీలు, కంకణాలు, కమ్మలు, పట్టీలు.. ఇలా రకరకాల నగలు ఇందులో అందుబాటులో ఉన్నాయి. పర్యావరణ అనుకూలమైన ఢోక్రా నగలు ఆధునిక ఫ్యాషన్‌కు ఏమాత్రం తీసిపోవు. సంప్రదాయ దుస్తులతోపాటు ట్రెండీవేర్ పైకీ ఇట్టే నప్పుతాయి. నలుగురిలో ప్రత్యేకంగా నిలవాలనుకునేవారికి ఈ ఆభరణాలు సరైన ఎంపిక. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ ట్రై చేయండి!







# భావోద్వేగాలను బంధించేద్దాం!



కాండిడ్ ఫొటోగ్రఫీ.. అంటే, ఎదుటివారి నిజమైన భావోద్వేగాలను, సహజమైన వ్యక్తిత్వాన్ని చిత్రీకరించే కళ. వైవిధ్యానికి, సహజత్వానికి గౌరవం ఇచ్చే కళ. మీరు ఫొటో తీయాలనుకున్న వ్యక్తి సంతోషంగా నవ్వుతున్న సమయంలోనో, ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న సందర్భంలోనో, పిల్లలతో ఆడుతున్నప్పుడో.. ఇలా, కొన్ని ప్రత్యేక క్షణాలను వారికి తెలియకుండానే ఫొటోలు తీయడం. ఈ ఫొటోలు.. అనేక భావోద్వేగాలను పట్టిచూపుతాయి. నిజజీవిత సౌందర్యాన్ని ప్రదర్శిస్తాయి. ఆయా క్షణాలకు సంబంధించిన కథలను కలకాలం చెబుతూనే ఉంటాయి.

మొబైల్ ఫోన్ కెమెరాల అభివృద్ధి తర్వాత కాండిడ్ ఫొటోగ్రఫీ అందరికీ అందుబాటులోకి వచ్చింది. మొబైల్ ఫోన్‌తోనే కాండిడ్ ఫొటోగ్రఫీని ఎలా చేయవచ్చో.. ఆనందపు క్షణాలను అద్భుతంగా ఎలా ఒడిసి పట్టుకోవచ్చో తెలుసుకుందాం.

కాండిడ్ ఫొటోగ్రఫీ.. సంప్రదాయ పోర్ట్రెయిట్ ఫొటోగ్రఫీకి భిన్నంగా ఉంటుంది. ఇందులో ఎదుటి వ్యక్తులను.. 'ఫొటోలకు పోజులివ్వండి' అని అడగాల్సిన పనిలేదు. వారి సహజమైన స్థితిలో ఉన్నప్పుడే.. ఆ మూమెంట్స్‌ను, ఎక్స్‌ప్రెషన్స్‌ను చిత్రీకరించాలి.

**మొబైల్ ఫోన్‌నే ఎందుకు?**

అత్యాధునిక ఫీచర్లతో వస్తున్న మొబైల్ ఫోన్‌లు.. డీఎస్-ఎల్ఆర్ కెమెరాలకు ప్రత్యామ్నాయంగా మారాయి. కాండిడ్ ఫొటోగ్రఫీకి మొబైల్ ఫోన్‌లు సరైనవని చెప్పడానికి ఇక్కడ అనేక కారణాలు ఉన్నాయి.

సౌకర్యవంతంగా : స్మార్ట్‌ఫోన్లు తేలికగా ఉంటాయి. మన చేతిలోనే ఉంటూ.. ఏదైనా మంచి మూమెంట్ కనిపించగానే, 'క్లిక్' అనిపిస్తాయి. ఇక ప్రయాణాల్లోనూ కాండిడ్ ఫొటోలను తీయడాన్ని సులభం చేస్తాయి.

గమనించకుండా : కాండిడ్ ఫొటోగ్రఫీ అంటేనే.. ఎదుటి వ్యక్తికి తెలియకుండా ఫొటోలు తీయడం. డీఎస్ఎల్ఆర్ లాంటి పెద్ద కెమెరాలతో ఫొటోలు తీసేటప్పుడు.. ఆయా వ్యక్తులు గమనించే అవకాశం ఉంటుంది. అదే.. మొబైల్ ఫోన్ కెమెరాను గమనించడం, దానిని చూసి ప్రతిస్పందించే అవకాశం తక్కువ. దీనివల్ల కాండిడ్ క్షణాలను క్యాప్చర్ చేయడం సులభం అవుతుంది.

**ఎడిటింగ్‌తో మాయ..**

కాండిడ్ ఫొటోగ్రఫీ సహజంగా ఉంటుంది. అయితే కొంత ఎడిటింగ్ చేయడం వల్ల ఫొటోలు మరింత ప్రభావవంతంగా కనిపిస్తాయి.

**ఎక్స్‌పోజర్, కాంట్రాస్ట్‌ను సర్దుబాటు చేయండి**

ఫ్రేమింగ్ సరిగ్గా లేదని అనిపిస్తే.. ఫొటోను క్రాప్ చేయండి.

సులభంగా : మొబైల్ ఫోన్ కెమెరాలు యూజర్ ఫ్రెండ్లీగా ఉంటాయి. వీటి వాడకం చాలా సులభం. ఆటో ఫోకస్, ఇమేజ్ స్టెబిలైజేషన్, పోర్ట్రెయిట్ మోడ్ వంటి ఫీచర్లనూ కలిగి ఉంటాయి. పెద్దపెద్ద కెమెరాలతో పని లేకుండానే.. కొత్తవారు కూడా సులభంగా హై క్వాలిటీ ఫొటోలను తీసే అవకాశం ఉంటుంది.

అప్పటికప్పుడే : స్మార్ట్‌ఫోన్ కెమెరాతో కాండిడ్ ఫొటోలు తీసిన తర్వాత.. ఆయా చిత్రాలను అప్పటికప్పుడే ఎడిట్ చేసుకోవచ్చు. సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయవచ్చు. మీ ఫొటోలను సులభంగా ప్రాసెస్ చేయడానికి, షేర్ చేయడానికి స్మార్ట్‌ఫోన్లు బాగా సహకరిస్తాయి.

**ఆధునిక సాంకేతికత..**

ఇప్పుడొస్తున్న స్మార్ట్‌ఫోన్లు.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉంటున్నాయి. ఏఐ ఆధారిత ఫీచర్లతో..



ప్రొఫెషనల్ క్వాలిటీ చిత్రాలను అందిస్తున్నాయి.

మీ మొబైల్ ఫోన్‌తో అద్భుతమైన కాండిడ్ ఫొటోలు తీయడానికి కొన్ని చిట్కాలు ఇప్పుడు తెలుసుకుందాం!

కాండిడ్ ఫొటోలను తీయడానికి మంచి స్మార్ట్‌ఫోన్ కన్నా టెక్నిక్, ఓర్పుతోపాటు ఫొటోను ఎప్పుడు, ఎలా తీయాలనే దానిపై అవగాహన ఎక్కువగా ఉండాలి. అప్పుడే మీ మొబైల్ ఫోన్ కెమెరాను సరిగ్గా వినియోగించడానికి వీలవుతుంది. స్మార్ట్‌ఫోన్‌తో క్యాండిడ్ ఫొటోగ్రఫీలో నైపుణ్యం సాధించడంలో మీకు సహాయపడటానికి ఇక్కడ కొన్ని ముఖ్యమైన చిట్కాలు ఇస్తున్నాం.

**1. తెలియకుండానే..**

మీరు తమను ఫొటో తీస్తున్నారని అవతలివారికి తెలిస్తే.. వారు తమ ప్రవర్తనను మార్చుకోవచ్చు. దాంతో, కాండిడ్ అర్థమే మారిపోతుంది. క్వాలిటీ కూడా తగ్గుతుంది. కాబట్టి, ఫొటో తీసేటప్పుడు మీరు చాలా సీక్రెట్ మెయిన్‌టెయిన్ చేయాలి. అలా సరదాగా తిరుగుతున్నట్టే తిరుగుతూ.. ఫొటోలు తీయాలి.

చిట్కా 1 : ఫోన్‌ను ఛాతీ స్థాయిలోనైనా, దానికి దిగువన అయినా ఉంచి, దూరంనుంచే ఫొటోలు తీయండి. ఇది అవతలివారి దృష్టిని ఆకర్షించే అవకాశాన్ని తగ్గిస్తుంది.

చిట్కా 2 : మీ ఫోన్‌ని ఒక చేతిలో పట్టుకుని, నోటిఫికేషన్లను తనిఖీ చేస్తున్నట్టు నటిస్తూ.. యాప్‌లను స్క్రోల్ చేస్తూ, మరో చేత్తో మెల్లగా ఫొటోలు తీయండి.

2. మధుర క్షణాన్ని..

క్యాండిడ్ ఫొటోగ్రఫీ అంటేనే.. టైమింగ్, ఎమోషన్‌కి సంబంధించినది. సరైన పోజ్ కోసం ఎదురుచూడకుండా, నిజమైన హావభావాలను, మధుర క్షణాలను క్యాప్చర్ చేయడంపై దృష్టి పెట్టండి.

చిట్కా 1 : ఎమోషనల్ అట్మాస్ఫియర్‌పై శ్రద్ధ వహించండి. జోక్ అయినా, నిశ్శబ్దమైన క్షణమైనా, ఎవరైనా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసిన క్షణమైనా సరే.. ఫొటోల్లో బంధించండి. ఇలా ఎలాంటి ప్రణాళికలేని క్షణాలే.. అత్యంత శక్తిమంతమైన కాండిడ్ ఫొటోలను అందిస్తాయి.

**3. ఫ్లాష్ వద్దు..**

కాండిడ్ ఫొటోగ్రఫీలో బరస్ట్ మోడ్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పబ్లిక్ ప్లేస్‌లలో సహజ కాంతిలో ఫొటోలు తీయడమే బెటర్. మీరు ఫ్లాష్‌ను ఉపయోగించినట్టయితే.. మీరు ఫొటో తీసినట్టు ఎదుటివారికి తెలిసిపోతుంది. దాంతో వారినుంచి మరో ఫొటోను ఊహించలేం.

**4. ఓపికతో ఉండండి..**

కాండిడ్ ఫొటోగ్రఫీకి ఓపిక చాలా అవసరం. ఎప్పటికప్పుడు అప్రమత్తంగానూ ఉండాలి. ఎందుకంటే, బెస్ట్ మూమెంట్స్ అనేవి క్షణాల్లోనే కరిగిపోతాయి. అలాంటి క్షణాలు కనిపించినప్పుడు.. దాన్ని క్యాప్చర్ చేయడానికి సదా సిద్ధంగా ఉండాలి.

చిట్కా 1 : ఎదుటి వ్యక్తుల బాడీ లాంగ్వేజ్‌తోపాటు వారి చర్యలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. పిల్లల నవ్వులు, కేరింతలు.. ఇలాంటి ఆసక్తికరమైన క్షణాలు ఎప్పుడైనా.. ఎక్కడైనా జరగవచ్చు.

చిట్కా 2 : తొందరొద్దు. పరిసరాల్ని పరిశీలించడానికి ఎక్కువ సమయం తీసుకోండి. చిన్న చిన్న వివరాలను.. భావోద్వేగాలు, హావభావాలను నిశితంగా గమనించండి.

# వేసవిలో వ్యాయామం



మండుతున్నాడు. ఉదయం 9 గంటల నుంచే ప్రతాపం చూపిస్తున్నాడు. ఇక వ్యాయామం చేసేవారికైతే.. ముచ్చెమటలు పట్టిస్తున్నాడు. ఈ క్రమంలో రెగ్యులర్‌గా ఎక్సర్‌సైజ్ చేసేవాళ్లు.. వేసవిలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

భానుడు భగభగ మండుతున్నాడు. ఉదయం 9 గంటల నుంచే ప్రతాపం చూపిస్తున్నాడు. ఇక వ్యాయామం చేసేవారికైతే.. ముచ్చెమటలు పట్టిస్తున్నాడు. ఈ క్రమంలో రెగ్యులర్‌గా ఎక్సర్‌సైజ్ చేసేవాళ్లు.. వేసవిలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లేకుంటే.. తీవ్రమైన ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

ఉదయం 8 గంటలలోపే వ్యాయామం పూర్తయ్యేలా చూసుకోవాలి. ముఖ్యంగా జాగింగ్ చేసేవాళ్లు మరింత ముందే ఇంటికి తిరుగుముఖం పట్టాలి. సాయంత్రమైతే.. 6 గంటల తర్వాతే మొదలుపెట్టాలి.

మైదానాల్లో కాకుండా.. చెట్లు ఎక్కువగా ఉండే పార్కుల్లో వ్యాయామం చేయడం మంచిది.

ముదురు రంగులు కాకుండా.. తేలికపాటి, లేతరంగు దుస్తులతోపాటు తలకు టోపీ తప్పకుండా ధరించాలి.

వేసవిలో అతిగా వ్యాయామం చేయకపోవడమే మంచిది. ఈకాలంలో శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వడం చాలా ముఖ్యం.

రోజూ గంట వ్యాయామం చేసేవాళ్లు.. వేసవిలో 45 నిమిషాలు చేస్తే సరిపోతుంది.

ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం.. ఆరోగ్యానికి చేటు చేస్తుంది. కాబట్టి, వ్యాయామానికి వెళ్లేముందు, వచ్చిన తర్వాత కూడా తగినంత పోషకాహారం తీసుకోవాలి. సహజ ప్రొటీన్ వనరులకు ప్రాధాన్యం ఇవ్వాలి. శరీరం హైడ్రేటెడ్‌గా ఉండేలా చూసుకోవాలి.

వేసవిలో చెమట వల్ల శరీరం ఎక్కువగా నీటిని కోల్పోతుంది. దాంతో.. వేగంగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. కాబట్టి, వ్యాయామం చేసేటప్పుడు మధ్యమధ్యలో తగినన్ని నీళ్లు తీసుకుంటే మంచిది. అలాగే ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండే అరటిపండ్లు, నారింజ, అవకాడో తింటే మేలు.

వేడివల్ల అలసట, వడదెబ్బ లాంటి ప్రమాదాలను ముందుగానే అర్థం చేసుకోవాలి. అధిక చెమట, బలహీనత, తల తిరగడం,



వికారంతోపాటు తలనొప్పి లాంటి లక్షణాలు కనిపిస్తే.. వెంటనే వ్యాయామం నిలిపేయాలి.

ఇక జిమ్‌లో వ్యాయామం చేసేటప్పుడు ఛాతీనొప్పి, తలతిరగడం, ఊపిరి ఆడకపోవడం, గుండె వేగంగా కొట్టుకోవడం లాంటి లక్షణాలు కనిపించినా.. వ్యాయామాన్ని ఆపేయాలి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
10 | హైదరాబాద్ గురువారం 10 । ఏప్రిల్ । 2025



# ట్రంప్ టారిఫ్ వార్..! భారీ నష్టాల్లో మొదలైన భారత స్టాక్ మార్కెట్లు..!




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై 104శాతం సుంకాలను విధించనున్నట్లు ప్రకటించారు. అమెరికా సుంకాలపై చైనా వెనక్కి తగ్గకపోవడంతో తాజాగా కొత్త సుంకాలను ప్రకటించారు. ఈ క్రమంలో వాణిజ్య యుద్ధం భయాల నేపథ్యంలో మార్కెట్లు ఒక్కసారిగా నష్టాల్లోకి జారుకున్నాయి.

**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రారంభంలో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో మొదలయ్యాయి. మొన్నటి రికార్డు స్థాయి నష్టాల నుంచి మంగళవారం కోలుకున్న మార్కెట్లకు చైనాపై విధించిన సుంకాలతో మార్కెట్ మరోసారి ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి.మరో వైపు ఇవాళ ఆర్‌బీఐ ఎంపీసీ నిర్ణయాలను ప్రకటించనున్నది. బుధవారం మార్కెట్లు కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 73,673.06 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ప్రారంభంలోనే సెన్సెక్స్ 554.02 పాయింట్లు పతనమైంది. ప్రస్తుతం స్వల్పంగా కొలుకొని.. 184.62 పాయింట్లు నష్టంతో 74042.45 వద్ద ట్రేడవుతున్నది. నిఫ్టీ సైతం స్వల్పంగా కోలుకొని 72.7 పాయింట్ల నష్టంతో 22,463.15 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది. ట్రేడింగ్‌లో దాదాపు 364 షేర్లు లాభపడగా.. 422 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో హెచ్‌యూఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, మారుతి సుజుకి, టాటా మోటార్స్ ప్రధాన లాభపడగా.. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, సిప్లా, ఓఎన్‌జీసీ నష్టపోయాయి.




# సుంకాల పేరుతో అమెరికా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోంది.. 104 టారిఫ్‌లపై చైనా స్పందన



**న్యూఢిల్లీ-నవభూమి:**టారిఫ్‌ల విషయంలో అమెరికా-చైనా ఢీ అంటే ఢీ అంటున్నాయి. అమెరికా దిగుమతుల్లో చైనా వాటా 13.4 శాతంగా ఉన్నది. బుధవారం నుంచి అమల్లోకి వచ్చే అదనపు టారిఫ్‌ల్లో చైనాపై ట్రంప్ 34 శాతం విధించారు. దీనికి దీటుగా చైనా కూడా తమ దేశంలోకి వచ్చే అమెరికా వస్తూత్పత్తులపై గురువారం నుంచి మరో 34 శాతం సుంకాలుంటాయని తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో తన హెచ్చరికలను బేఖాతరు చేసిన బీజింగ్‌పై ట్రంప్ ఏకంగా 104 శాతం టారిఫ్‌లు విధించారు. దీంతో రెండు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రకటనపై చైనా తీవ్రంగా స్పందించింది. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని ఈ విషయంలో చివరి వరకూ పోరాడతామని పేర్కొంది.

మంగళవారం యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డిర్ లేయన్‌తో జరిగిన ఫోన్ కాల్ సందర్భంగా చైనా ప్రీమియర్ లీ కియాంగ్ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. సుంకాల పేరుతో అమెరికా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోందన్నారు. ఎలాంటి అనిశ్చితులనైనా తట్టుకునేలా తమ ఆర్థిక విధానాలను రూపొందించినట్లు చెప్పారు. తమ దేశంపై అధిక సుంకాలు విధిస్తున్న అమెరికాకు తగిన విధంగా బదులిచ్చేందుకు తమ వద్ద విధానపరంగా అన్ని ఆయుధాలు ఉన్నాయని వెల్లడించారు. అమెరికా వాణిజ్య భాగస్వాములపై ట్రంప్ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు.. ఏకపక్షవాదం, రక్షణవాదం, ఆర్థికపరంగా బలవంతపు చర్యలకు ఉదాహరణగా అభివర్ణించారు. దీనికి తమ నుంచి తప్పకుండా ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు.


# మారుతి నయా గ్రాండ్‌విటారా ప్రారంభ ధర రూ.11.42 లక్షలు



**న్యూఢిల్లీ-నవభూమి:** కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ దేశీయ మార్కెట్లోకి సరికొత్త మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అప్‌డేటెడ్ గ్రాండ్ విటారాను పరిచయం చేసింది. ఈ కారు ప్రారంభ ధర రూ.11.42 లక్షలు కాగా, గరిష్ఠంగా రూ.20.68 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడంతోపాటు ప్రీమియం లుకింగ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, కొనుగోలుదారులు కోరుకుంటున్న విధంగా డిజైన్ చేసినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. తొమ్మిది అంగుళాల స్మార్ట్‌ప్లే ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వైర్‌లెస్ చార్జింగ్ డాక్, ప్రీమియం సౌండ్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తయారు చేసింది.

జియో ఫైనాన్స్ నుంచి డిజిటల్ రుణాలు సెక్యూరిటీలపై డిజిటల్ రుణాల మంజూరు విభాగంలోకి జియో ఫైనాన్స్ లిమిటెడ్ ప్రవేశించింది. 9.99 శాతం ప్రారంభ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించింది. తక్కువ వడ్డీకే కేవలం పది నిమిషాల్లోనే రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపింది.

# జియో ఫైనాన్స్ నుంచి డిజిటల్ రుణాలు




**న్యూఢిల్లీ-నవభూమి:** సెక్యూరిటీలపై డిజిటల్ రుణాల మంజూరు విభాగంలోకి జియో ఫైనాన్స్ లిమిటెడ్ ప్రవేశించింది. 9.99 శాతం ప్రారంభ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించింది. తక్కువ వడ్డీకే కేవలం పది నిమిషాల్లోనే రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపింది. ఇందుకోసం జియో ఫైనాన్స్ ప్రత్యేకంగా యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఒకేచోట అన్ని రకాల ఆర్థిక సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ యాప్‌ను తీర్చిదిద్దినట్టు, తద్వారా వేగవంతంగా రుణాలు మంజూరు చేయడానికి వీలు పడుతుందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఆర్థిక అవసరాలకోసం షేర్లు, మ్యూచువల్ ఫండ్ల తాకట్టుపెట్టుకొని రుణాలు ఇస్తున్నది. మూడేండ్లలోపు కాలపరిమితితో రూ.కోటి వరకు రుణాలు ఇస్తున్నది.

# వడ్డీరేట్లు పావుశాతం తగ్గే అవకాశం

**ముంబై-నవభూమి:** రిజర్వు బ్యాంక్ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ద్వై-పాక్షిక ద్రవ్యపరపతి సమీక్షను బుధవారం ప్రకటించబోతున్నారు. ఈ సారి సమీక్షలో వడ్డీరేట్లను పావు శాతం తగ్గించే అవకాశాలున్నాయని విశ్లేషకుల అంచనా. ఫిబ్రవరి సమీక్షలోనూ ఆర్బీఐ వడ్డీరేట్లను పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. మే 2020 తర్వాత తొలిసారిగా వడ్డీరేట్లలో కోత పెట్టింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ బ్యాంకులు క్రమంగా వడ్డీరేట్లను తగ్గిస్తుండటం, ట్రంప్ టారిఫ్‌లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి ఈసారి సమీక్షలో వడ్డీరేట్లను కోత పెట్టాల్సిన అవసరం ఉన్నదని వ్యాఖ్యానిస్తున్నారు. బుధవారం ఉదయం 10గంటలకు ఆర్బీఐ తన సమీక్షను ప్రకటించబోతున్నది.

# ప్రెసిడెంట్ - ఛీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా రాజీవ్ చతుర్వేదిని నియమించిన డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్




**న్యూఢిల్లీ-నవభూమి:** డొమేస్టిక్ సేల్స్ - కస్టమర్ సర్వీస్ ప్రెసిడెంట్ - ఛీఫ్ బిజినెస్ ఆఫీసర్ గా శ్రీ. రాజీవ్ చతుర్వేదిని నియామకం చేసినట్లుగా డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్ -, డైమ్లర్ ట్రక్ AG వారి పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఈ రోజు ప్రకటించింది. ఇది ఏప్రిల్ 1, 2025 నుండి అమల్లోకి వస్తుంది. ఆయన శ్రీరామ్ వెంకటేశ్వరన్ నుండి ఈ బాధ్యతలను స్వీకరించారు. 30 సంవత్సరాలకు పైగా పరిశ్రమ నైపుణ్యతతో, రాజీవ్ వ్యాపార వ్యూహం, మార్కెట్ విస్తరణ, సేల్స్ మరియు ఆపరేషన్స్ లో విస్తృతమైన నైపుణ్యం కలిగి ఉన్నారు. ఈ కొత్త బాధ్యతలో, ఆయన DICV వారి దేశీయ వ్యాపారానికి నాయకత్వంవహిస్తారు, వృద్ధి, ఆపరేషనల్ శ్రేష్టతల పై దృష్టి కేంద్రీకరిస్తారు మరియు బ్రాండ్ మార్కెట్ స్థానాన్ని శక్తివంతం చేస్తారు.

శ్రీ. సత్యకమ్ ఆర్య, మేనేజింగ్ డైరెక్టర్ CEO, డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్, ఇలా అన్నారు, "మేము రాజీవ్ చతుర్వేదిని %DICV%కి ఆహ్వానించడానికి ఆనందిస్తున్నాము. నిర్మాణం భారీ సామగ్రి పరిశ్రమలో ఆయనకు గల విస్తారమైన అనుభవం, వ్యాపార వ్యూహంలో ఆయనకు గల నైపుణ్యం, మార్కెట్ విస్తరణ మరియు సేల్స్ తో కలిసి బ్రాండ్ కు మార్గదర్శకత్వంవహించడానికి మరియు మా దేశీయ వ్యాపారాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడానికి ఆయనకు అమోఘంగా సరిపోయాయి. రాజీవ్ గతంలో హ్యూండాయ్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్ మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఇండియా గా పని చేసారు. ఆయన దీనిలో స్థిరమైన లాభాలను సాధించడంలో వృద్ధి మరియు విస్తరణను ప్రోత్సహించడంలో కీలకమైన బాధ్యతవహించారు. దానికి ముందు, ఆయన టాటా హిటాచీ కన్‌స్ట్రక్షన్ మెషినరీలో ఆయన కీలకమైన నాయకత్వ స్థానాలను నిర్వహించారు. శ్రీ. రాజీవ్ చతుర్వేది, ప్రెసిడెంట్ ఛీఫ్ బిజినెస్ ఆఫీసర్, డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్ ఇలా అన్నారు, "నేను DICVలో భాగంగా ఉన్నందుకు గౌరవప్రదంగా భావిస్తున్నాను మరియు భవిష్యత్తులోని అవకాశాలు గురించి ఉత్సాహంగా ఉన్నాను. మేము గొప్ప అభివృద్ధిని సాధించగలమని, కొత్త పరిశ్రమ కొలప్రమాణాలను నెలకొల్పుతామని మరియు భారతదేశంలో వాణిజ్య వాహనాల విభాగంలో మా పోటీదారులను అధిగమించే శక్తిని కలిగి ఉంటామని నేను ఆశిస్తున్నాను."

# సీనియర్ కేర్‌ను అందుబాటు ధరలతో, అనుకూలమైన బీమా ఆఫర్‌లతో పునర్నిర్వచించిన జెన్ఎస్ లైఫ్

**న్యూఢిల్లీ-నవభూమి:** మీ 60ం జీవితానికి అనువైన యాప్ అయిన జెన్ఎస్ లైఫ్, భారతదేశ సీనియర్ సిటిజన్ల నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి, వారి స్వర్ణ సంవత్సరాల్లో ఆర్థిక భద్రత మరియు మనశ్శాంతిని అందించడానికి రూపొందించబడిన దాని ప్రత్యేకమైన బీమా ఆఫర్‌లను ప్రారంభించినట్లు ప్రకటించింది.

జెన్ఎస్ఎక్స్ టి వై ట్రైబ్ ద్వారా అభివృద్ధి చేయబడిన జెన్ఎస్ లైఫ్ 60ం సంవత్సరాల వయస్సు వారు జీవితాన్ని పూర్తిగా జీవించడానికి సాధికారత కల్పించడానికి అంకితమైన ఒక శక్తివంతమైన, సాంకేతికతతో కూడిన వేదిక. వృద్ధాప్యం చుట్టూ ఉన్న సాంప్రదాయ కథనాలను సవాలు చేసే లక్ష్యంతో, జెన్ఎస్ లైఫ్ 60ం సంవత్సరాల వయస్సును కొత్తగా కనుగొన్న స్వేచ్ఛ, పెరుగుదల మరియు అవకాశాల సమయంగా జరుపుకునే ఒక ఉద్యమాన్ని ఊహించింది. ఈ వేదిక వృద్ధులు ఎదుర్కొంటున్న సామాజిక-వ్యక్తిగత సవాళ్లైన ఒంటరితనం, కళంకం మరియు ప్రభావాన్ని కోల్పోవడం వంటి వాటిని సమాజం, ఉద్దేశ్యం మరియు సమగ్ర శ్రేయస్సును పెంపొందించడం ద్వారా పరిష్కరిస్తుంది."జెన్స్ లైఫ్( అనేది కేవలం ఒక యాప్ కంటే ఎక్కువబీ ఇది భారతదేశంలో వృద్ధాప్యాన్ని పునర్నిర్వచించటానికి ఒక ఉద్యమం," అని జెన్స్ లైఫ్ వ్యవస్థాపకురాలు మీనాక్షి మీనన్ అన్నారు. ఆమె ఇంకా, "60ం అనేది మీ స్వంత నిబంధనల ప్రకారం జీవితాన్ని గడపడానికి ఒక సమయం అని మేము విశ్వసిస్తున్నాము మరియు మా బీమా ఆఫర్లు వృద్ధులకు అవసరమైన ఆర్థిక భద్రతను కల్పించడానికి రూపొందించబడ్డాయి. వారి భావోద్వేగ, ఆర్థిక, జీవనశైలి మరియు సామాజిక అవసరాలను తీర్చే సమగ్ర పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నాము"అని అన్నారు.

భారతదేశంలో, సీనియర్ సిటిజన్లు తరచుగా బీమా చేయించుకోవడానికి ఇష్టపడరు, దీనివల్ల వారు ఆరోగ్య సంక్షోభాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులకు గురవుతారు. ముఖ్యంగా వయసు పెరుగుతున్న కొద్దీ ఆరోగ్యం మరియు ఆర్థిక భద్రత యొక్క ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుంటే, తగినంత కవరేజ్ లేకపోవడం ఒక క్లిష్టమైన ఆందోళన. ఇండియా ఏజింగ్ రిపోర్ట్ ప్రకారం, ఈ సంఖ్యలను పరిశీలిస్తే, ప్రస్తుతం సుమారు 149 మిలియన్ల మంది ఉన్న భారతదేశంలోని సీనియర్లు 2050 నాటికి 347 మిలియన్లకు పెరుగుతారని అంచనా. ఈ గణనీయమైన జనాభా మార్పు ఉన్నప్పటికీ, 98% మంది సీనియర్లు ఆరోగ్య బీమా కవరేజ్ లేకుండానే ఉన్నారు. ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తూ, భారతదేశంలోని సీనియర్లలో 40% కంటే ఎక్కువ మంది పేద సంపద క్వింటైల్‌లో ఉన్నారు, సుమారు 18.7% మంది ఎటువంటి ఆదాయం లేకుండా జీవిస్తున్నారు. ఈ ఆర్థిక కష్టం వారికి అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను మరింత పరిమితం చేస్తుంది, ఈ జనాభాకు అనుగుణంగా సమగ్ర బీమా పరిష్కారాల అత్యవసర అవసరాన్ని నొక్కి చెబుతుంది. ఈ జనాభా యొక్క ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా సరసమైన మరియు సజావుగా బీమా పరిష్కారాలను అందించడం ద్వారా జెన్ఎస్ లైఫ్ ఈ అంతరాన్ని పూడ్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రణాళికలు మరియు ప్రయోజనాలను ఇక్కడ చూడండి:

**సిల్వర్ ప్లాన్**

కేవలం రూ. 990తో, ఈ ప్లాన్ 2.5 లక్షల వ్యక్తిగత ప్రమాద జీవిత బీమా కవరేజీని మరియు ప్రమాదం కారణంగా ఆసుపత్రిలో చేరినప్పుడు 50,000 నగదును అందిస్తుంది
క్యూరేటెడ్ సేవలలో ప్రత్యేక తగ్గింపులు (15% నుండి 60% వరకు)
అత్యవసర పరిస్థితుల కోసం సేఫ్టీ సర్కిల్ ఫీచర్
రోజువారీ ప్రత్యక్ష ఆన్‌లైన్ ఈవెంట్‌లు
ఆసక్తి ఆధారిత కమ్యూనిటీలకు యాక్సెస్
60ం వయస్సు గల వారి సమస్యల కోసం అసలు కంటెంట్
ప్రత్యేక రేట్ల వద్ద ఆరోగ్య బీమా టాప్ అప్‌లు మరియు క్లిష్టమైన అనారోగ్య కవర్ 10 లక్షల వరకు ఉంటుంది

**గోల్డ్ ప్లాన్:**

రూ. 4900 వార్షిక ప్రీమియంతో, ఈ ప్లాన్ 5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా మరియు ప్రమాదం కారణంగా ఆసుపత్రిలో చేరినప్పుడు 1 లక్ష నగదును అందిస్తుంది (లిసిల్వర్ ప్లాన్ బీమా భర్తీ చేయబడింది)
5 లక్షల వరకు సైబర్ బీమా - డిజిటల్ స్కామ్‌లకు ఎక్కువగా గురయ్యే సీనియర్‌లకు కీలకమైన రక్షణ
ఆరోగ్య పర్యవేక్షణ (18 పరామితులు)
ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్స్ (ఇఎంఆర్)
ఔషధ రిమైండర్‌లు
15 రోజుల వరకు ఆసుపత్రిలో చేరడం, రెగ్యులర్ మరియు ఐసియు కోసం నగదు, సంవత్సరానికి 45 వేల నుండి 90 వేల వరకు
జెన్ఎస్ లైఫ్( యొక్క అందుబాటులోని మరియు సమగ్ర కవరేజ్, వృద్ధులు తమను తాము మరియు వారి కుటుంబాలను ఆర్థిక భారం లేకుండా రక్షించుకోగలదని నిర్ధారిస్తుంది.

సీనియర్ జీవితంలోని ప్రతి కోణానికి మద్దతు ఇవ్వడానికి రూపొందించబడిన సమగ్ర పర్యావరణ వ్యవస్థను జెన్ఎస్ లైఫ్. నిర్మిస్తోంది. దాని టెక్-ఎనేబుల్డ్ ప్లాట్‌ఫామ్ మరియు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ కమ్యూనిటీల ద్వారా, సీనియర్లు కనెక్ట్ అవ్వడానికి, నేర్చుకోవడానికి, పెరగడానికి మరియు అభివృద్ధి చెందడానికి జెన్ఎస్ లైఫ్. సురక్షితమైన మరియు భద్రమైన స్థలాన్ని అందిస్తుంది. ఈ ప్లాట్‌ఫామ్ స్నేహాలను పెంపొందిస్తుంది, వ్యక్తిగత వృద్ధిని ప్రోత్సహిస్తుంది మరియు సామాజిక సహకారాన్ని ప్రోత్సహిస్తుంది,

# ద్రవ్యోల్బణం నుంచి ఊరట దక్కేనా..?



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను బుధవారం రిజర్వ్ బ్యాంక్ 4.2 శాతం నుంచి 4శాతానికి తగ్గించింది. మెరుగైన వ్యవసాయ ఉత్పత్తి, ముడి చమురు ధరల తగ్గుదలను దృష్టిలో పెట్టుకొని సెంట్రల్ బ్యాంక్ ఈ చర్యలు తీసుకున్నది. వినియోగదారుల ధరల సూచిక (%జూ×%) ఆధారిత ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 2025 జనవరి-ఫిబ్రవరి కాలంలో 1.6 శాతం పాయింట్లు తగ్గి.. 2024 డిసెంబర్‌లో 5.2 శాతం నుంచి 2025 ఫిబ్రవరిలో 3.6 శాతానికి తగ్గింది. ఫిబ్రవరిలో ఆహార ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్ఠ స్థాయి 3.8 శాతానికి తగ్గింది.

2025-25 ఆర్థిక సంవత్సరం మొదటి ద్వైమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తూ.. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. ఆహార ద్రవ్యోల్బణం రేటు నిర్ణయాత్మకంగా సానుకూలంగానే ఉందని తెలిపారు. మెరుగైన వాతావరణం కారణంగా కూరగాయల ధరలు గణనీయంగా మెరుగుపడ్డాయని.. ద్రవ్యోల్బణం విషయంలో, ఆహార ద్రవ్యోల్బణంలో ఊహించిన దానికంటే వేగంగా తగ్గుదల ఉపశమనం ఇచ్చినప్పటికీ.. ప్రపంచ అనిశ్చిత నేపథ్యంలో జాగ్రత్తగా ఉన్నట్లు పేర్కొన్నారు. రబీ పంటలకు సంబంధించిన అనిశ్చిత గణనీయంగా తగ్గిందని, రెండవ ముందస్తు అంచనాలు గోధుమ ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉంటుందని, ప్రధాన పప్పుధాన్యాల ఉత్పత్తి సైతం గత సంవత్సరం కంటే ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కారణంగా ఆహార ద్రవ్యోల్బణం శాశ్వతంగా తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు గవర్నర్ చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని తగ్గడంలో ముడి చమురు ధరల తగ్గుముఖం పట్టడం సైతం కీలకమైందని ద్రవ్య విధాన కమిటీ తన 2025-26 తీర్మానంలో పేర్కొంది. మరోవైపు, ప్రపంచ మార్కెట్లో అనిశ్చితులు కొనసాగుతాయని, ప్రతికూల వాతావరణ సంబంధిత సరఫరా అంతరాయాలు తిరిగి తలెత్తే అవకాశం ఉందని భావిస్తున్నారు. దాంతో ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంటుందని.. సాధారణ రుతుపవనాలు సమయంలో సాధారణ వర్షాపాతం ఉంటుందని ఆర్‌బీఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 4 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ద్రవ్యోల్బణం మొదటి త్రైమాసికంలో 3.6 శాతం, రెండవ త్రైమాసికంలో 3.9 శాతం, మూడవ త్రైమాసికంలో 3.8 శాతం, నాల్గవ త్రైమాసికంలో 4.4 శాతంగా ఉంటుంది. ప్రభుత్వం వచ్చే వారం రిటైల్ ద్రవ్యోల్బణ డేటాను విడుదల చేయనున్నది.

# వరుసగా ఐదురోజు బంగారం ధర ఢమాల్.. హైదరాబాద్‌లో ఎంత తగ్గిందంటే..?



**న్యూఢిల్లీ-నవభూమి:**ఇటీవల రికార్డు స్థాయిలో పెరిగిన బంగారం ధరలు దిగివస్తున్నాయి. వరుసగా ఐదోరోజు పసిడి ధరలు దిగివచ్చాయి. డిమాండ్ పడిపోవడంతో మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 99.9 ప్యూరిటీ గోల్డ్ ధర రూ.200 వరకు తగ్గింది. దాంతో తులం బంగారం ధర రూ.91,250కి తగ్గిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. 99.5 ప్యూరిటీ గోల్డ్ ధర సైతం రూ.200 తగ్గి తులానికి 90,800కి చేరుకుంది. మరో వైపు ఇటీవల దిగివచ్చిన వెండి ధరలు మాత్రం మంగళవారం పెరిగాయి. రూ.200 పెరిగి కిలో.. రూ.92.700కి పెరిగింది. విదేశీ మార్కెట్లలో స్పాట్ బంగారం 0.82 శాతం పెరిగి ఔన్సుకు 3,007.60 డాలర్లకు పెరిగింది.ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ రూపాయి బలహీనత కారణంగా వెండి ధర పెరిగిందన్నారు. పెట్టుబడిదారులు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని.. డాలర్ ఇండెక్స్ 102 వద్ద స్థిరంగా ఉందన్నారు. ఇది బులియన్ ధరలపై పెద్దగా ప్రభావం చూపలేదన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లోని సీనియర్ కమోడిటీ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ మాట్లాడుతూ మార్కెట్‌లో పాల్గొనే వారంతా యూఎస్ ఫెడరల్ రిజర్వ్ తాజా పాలసీ సమావేశం నిర్ణయాలతో పాటు స్థూల ఆర్థిక డేటా కోసం నిరీక్షిస్తున్నారన్నారు. ఆసియా ట్రేడింగ్ స్పాట్ సిల్వర్ ఔన్స్‌కు 0.69శాతం పెరిగి 30.29 డాలర్లకు చేరింది. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరలను పరిశీలిస్తే.. 22 క్యారెట్స్ గోల్డ్ తులానికి రూ.82,250 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.89,730కి చేరింది. మరో వైపు వెండి ధర కిలోకు రూ.1.03లక్షలు పలుకుతున్నది.

# వార్ వన్‌సైడ్ కాదు.. మరింత ముదురుతున్న వాణిజ్య యుద్ధం



***ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇప్పుడు హాట్ టాపిక్.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలే. అయితే ట్రంప్ అనుకున్నది ఒకటి.. అవుతున్నది మరొకటిలా తయారైంది పరిస్థితి. అగ్రరాజ్యం అధినేతకు చైనా ఎంతకీ మింగుడుపడటం లేదుమరి. అమెరికా ప్రతీకార సుంకాలకు ప్రపంచ దేశాలు ఆలోచనలకే పరిమితమైతే.. డ్రాగన్ మాత్రం దీటుగా స్పందించింది. తామూ సుంకాలు వేస్తామని తేల్చిచెప్పింది. దీంతో వెనుకకు తగ్గకపోతే మరో 50 శాతం సుంకాలు తప్పవని ట్రంప్ హెచ్చరించినా తగ్గేదేలే అంటున్నది చైనా.***

**బీజింగ్/వాషింగ్టన్-నవభూమి::** వాణిజ్య యుద్ధం ముదురుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అమెరికాతో చైనా ఢీ అంటే ఢీ అంటుండటంతో వార్ వన్‌సైడ్ కాదని స్పష్టమైపోతున్నది మరి. అగ్రరాజ్యం అధినేత డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలపై డ్రాగన్ కూడా అంతే దూకుడుతో వ్యవహరిస్తున్నది. అమెరికా దిగుమతుల్లో చైనా వాటా 13.4 శాతంగా ఉన్నది. బుధవారం నుంచి అమల్లోకి వచ్చే అదనపు టారిఫ్‌ల్లో చైనాపై ట్రంప్ 34 శాతం విధించారు. దీనికి దీటుగా చైనా కూడా తమ దేశంలోకి వచ్చే అమెరికా వస్తూత్పత్తులపై గురువారం నుంచి మరో 34 శాతం సుంకాలుంటాయని తేల్చిచెప్పింది. అయితే ఈ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోకపోతే అదనంగా మరో 50 శాతం సుంకాలు తప్పవని ట్రంప్ సోమవారం తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో హెచ్చరించారు. ఇదే జరిగితే ఇప్పటికే పడుతున్న 20 శాతం సుంకాలతో చైనా వస్తూత్పత్తులపై అమెరికాలో సుంకాల భారం మొత్తంగా 104 శాతానికి చేరుతుంది. మరోవైపు ట్రంప్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని చైనా దుయ్యబట్టింది. అంతేగాక ఈ విషయంలో ఎంతదాకైనా వెళ్తామని మంగళవారం కుండబద్దలు కొట్టింది.

**చివరిదాకా పోరాడుతాం**

ఈ ట్రేడ్ వార్‌లో చివరిదాకా పోరాడేందుకు సిద్ధమని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి లిన్ జైన్ స్పష్టం చేశారు. ఆ దేశ వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి సైతం అమెరికా బ్లాక్‌మెయిల్ సంస్కృతికి చైనా ఎప్పటికీ తలొగ్గబోదన్నారు. ఈ విషయంలో ఎంతదాకైనా వెళ్తామని తేల్చిచెప్పారు. ట్రంప్ తప్పు మీద తప్పు చేస్తున్నారని హెచ్చరించారు. నిజానికి అమెరికా అధ్యక్ష పీఠం ఎక్కిన వెంటనే చైనాపై ట్రంప్ 20 శాతం అదనపు సుంకాలు వేశారు. కాగా, ప్రతీకార సుంకాలు చైనా ప్రొడక్ట్స్ ధరలను అమెరికా మార్కెట్లలో విపరీతంగా పెంచనున్నాయి. దీనివల్ల చైనాకు భారీగా నష్టమే. ఇక ఇప్పటికే చైనా మందగమనాన్ని ఎదుర్కొంటున్నది. ఈ టారిఫ్ వార్‌తో చైనా ఆర్థిక వృద్ధిరేటు 2 నుంచి 2.5 శాతం తగ్గవచ్చన్న అంచనాలున్నాయి.

**హాలీవుడ్ సినిమాలపై చైనా నిషేధం?**

అమెరికాతో చైనా వాణిజ్య యుద్ధం హాలీవుడ్ సినీ పరిశ్రమనూ తాకింది. చైనాలో విడుదలయ్యే హాలీవుడ్ సినిమాలపై నిషేధం విధించాలని డ్రాగన్ యోచిస్తున్నది. ట్రంప్ తాజా సుంకాల బెదిరింపు నేపథ్యంలోనే ఈ దిశగా అడుగులు పడుతున్నాయి. మరోవైపు ఇదే గనుక జరిగితే హాలీవుడ్ పరిశ్రమకు భారీగా ఆదాయం తగ్గిపోనున్నది.

**టారిఫ్‌లు వద్దు : మస్క్**

టారిఫ్‌ల విషయంలో వెనుకకు తగ్గాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేసినట్టు వార్తలొస్తున్నాయి. చైనాపై మరో 50 శాతం అదనపు సుంకాలుంటాయన్న హెచ్చరికల నేపథ్యంలో ఇది ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

**మాంద్యంలోకి అమెరికా!**

కొత్త టారిఫ్ విధానంతో అమెరికాకు మాంద్యం ముప్పు పొంచి ఉన్నదని ఆ దేశ ఆర్థిక సేవల దిగ్గజం జేపీ మోర్గాన్ సీఈవో జేమీ డైమన్ హెచ్చరించారు. ట్రంప్ దూకుడు ప్రపంచాన్ని వాణిజ్య యుద్ధం వైపునకు ఎగదోస్తున్నదని ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు.

**ద్వైపాక్షిక వాణిజ్యంపై దృష్టి**

టారిఫ్ వార్ నేపథ్యంలో అమెరికాతో ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చల్ని భారత్ వేగవంతం చేస్తున్నది. ఈ క్రమంలోనే ఈ అంశంపై భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జైశంకర్, అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రుబియో ఫోన్‌లో సంభాషించుకున్నారు.

**ఆగిన జేఎల్‌ఆర్ ఎగుమతులు**

అమెరికాకు జాగ్వార్ అండ్ లాండ్‌రోవర్ (జేఎల్‌ఆర్) కార్ల ఎగుమతుల్ని టాటా గ్రూప్ తాత్కాలికంగా ఆపేసింది. అమెరికాలోకి వచ్చే కార్లపై 25 శాతానికి పెరిగిన దిగుమతి సుంకాల నేపథ్యంలో ఒక నెల విరామం ఇచ్చినట్టు కంపెనీ వర్గాలు చెప్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, వాచీలు తదితర మరికొన్ని లగ్జరీ ఉత్పత్తుల ఎగుమతులూ అమెరికాకు నిలిచిపోతున్నాయి.

**చమురు ధరలు పతనం**

వాణిజ్య యుద్ధం సెగ అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలపైనా పడుతున్నది. బ్యారెల్ ముడి చమురు రేటు 50 డాలర్లకు దిగజారింది. దీంతో చమురు, ఇంధన, ఖనిజాల ఎగుమతులపైనే ఆధారపడ్డ రష్యా.. అమెరికాపై మండిపడుతున్నది. రష్యా అధ్యక్షుడు ఈ సంక్షోభం నివారణపై దృష్టి సారించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. నిజానికి ఇటీవలి టారిఫ్‌ల్లో రష్యాను అమెరికా మినహాయించింది. అయినప్పటికీ ట్రేడ్ వార్ ప్రభావం పరోక్షంగా రష్యాకు తాకుతున్నది. దీంతో రష్యా ఏ రకంగా ముందుకెళ్తుందన్నది ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్ గురువారం 10 । ఏప్రిల్ । 2025



## ప్రియుడితో వివాహిత మహిళ.. ఇది చూసి హత్య చేసిన మరో ప్రియుడు



**చండీగఢ్-నవభూమి:**వివాహిత మహిళకు ఇద్దరు వ్యక్తులతో సంబంధం ఉన్నది. ఈ నేపథ్యంలో మరో వ్యక్తితో ఆమె కలిసి ఉండటం చూసి ప్రియుడు ఆగ్రహంతో ఊగిపోయాడు. కత్తితో పొడిచి ఆమెను హత్య చేశాడు. మహిళ భర్త ఫిర్యాదుతో ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన హర్యానాలోని గురుగ్రామ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 24 ఏళ్ల నీలమ్ తన భర్తతో కలిసి బినోలా గ్రామంలోని అద్దె ఇంట్లో నివసిస్తున్నది. అదే ప్రాంతంలో ఆమె పని చేస్తున్నది. ఈ నేపథ్యంలో వినోద్, సుధీర్‌తో ఏర్పడిన పరిచయం వారిద్దరితో వివాహేతర సంబంధానికి దారి తీసింది.కాగా, ఏప్రిల్ 7న సాయంత్రం వేళ నీలమ్ ఇంటికి ప్రియుడు వినోద్ వచ్చాడు. మరో ప్రియుడు సుధీర్‌తో కలిసి ఆమె ఉండటం చూశాడు. దీంతో తనను దూరంగా ఉంచడంపై ఆగ్రహించాడు. నీలమ్‌తో గొడవ పడ్డాడు. దీంతో అక్కడి నుంచి వెళ్లిపోవాలని వినోద్‌కు ఆమె చెప్పింది. అయితే వంటింట్లో ఉన్న కత్తితో నీలమ్ కడుపులో పొడిచి పారిపోయాడు.మరోవైపు తీవ్రంగా గాయపడిన నీలమ్‌ను రేవారిలోని ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మరణించింది. దీంతో నీలమ్ భర్త ఫిర్యాదుతో పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ జిల్లా కంద్వాచక్ గ్రామానికి చెందిన నిందితుడు వినోద్‌ను అరెస్ట్ చేశారు. తనను పట్టించుకోకపోవడంతో నీలమ్‌ను హత్య చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఎంతకు తెగించింది.. ప్రియుడితో అడ్డంగా దొరికిపోయి..



**న్యూఢిల్లీ-నవభూమి:**వివాహేతర సంబంధాలతో పచ్చని కాపురాల్లో చిచ్చురేపుతున్నాయి. తమ సంబంధాలకు అడ్డుగా ఉన్న జీవితభాగస్వాములు ప్రాణాలు తీయడానికి కూడా వెనుకాడటం లేదు. మరీ ముఖ్యంగా మహిళల్లో పెరుగుతోన్న ఈ ధోరణి తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇటీవల మీరట్‌లో మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ తివారీ హత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా, ఓ మహిళ ప్రియుడితో ఉండగా తన భర్తకు అడ్డంగా దొరికిపోయి.. ఆయన నిలదీయడంతో రివర్స్ అయ్యింది. నేవీ అధికారి మాదిరిగా చంపుతానంటూ ప్రియుడితో కలిసి బెదిరింపులకు దిగింది. విస్తుగొలిపే ఈ ఘటన గురుగ్రామ్‌లో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే హర్యానాలోని ఝజ్జర్ జిల్లా ఖర్మాన్ గ్రామానికి చెందిన మౌసం క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పంజాబ్‌లోని మోగా జిల్లాకు చెందిన మహిళను మౌసం వివాహం చేసుకున్నాడు. రెండేళ్ల సహజీవనం చేసిన వీరి పెళ్లికి పెద్దలు అభ్యంతరం తెలిపారు. ఇరువురి కులాలు వేర్వేరు కావడంతో అంగీకరించలేదు. దీంతో పెళ్లైన తర్వాత కుటుంబానికి దూరంగా గురుగ్రామ్‌లోని బసయ్ ఎన్‌క్లేవ్‌లో కాపురం పెట్టారు. ఆమె సైతం కాపర్‌హెడ్ అనే కంపెనీలో పనిచేస్తోంది. కొద్ది రోజులు వీరి సంసారం సజావుగానే సాగింది. అయితే, మౌసమ్ గ్రామానికి చెందిన యువకుడు నవీన్‌తో అతడి భార్య ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది.ఈ క్రమంలో ఆదివారం రాత్రి డ్యూటీకి వెళ్లిన మౌసమ్.. సోమవారం ఉదయం 6 గంటలకు తిరిగొచ్చేసరికి గదిలో భార్య కనిపించలేదు. దీంతో ఇల్లంతా వెతికి చివరకు టెర్రస్‌కు వెళ్లాడు. అక్కడ దృశ్యాన్ని చూసి షాకయ్యాడు. ప్రియుడితో భార్యను చూడకూడని స్థితిలో చూశాడు. ప్రియుడు, భార్య కలిసి అతడిపై తిరగబడ్డారు. నవీన తుపాకి తీసి తలకు గురిపెట్టాడు. అనంతరం ఇద్దరూ కలిసి నేవీ అధికారి సౌరభ్‌కు పట్టిన గతే నీకు పడుతుందని బెదిరించారు. మౌసమ్ అరుపులకు ఇంతలో చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకున్నారు. ఇతంలోనే గన్‌తో అతడ్ని తలపై కొట్టి అక్కడ నుంచి నవీన్ పారిపోయాడు.దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేశారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, అతడి కోసం గాలిస్తున్నామని పోలీస్ అధికారులు తెలిపారు. త్వరలోనే నిందితుడ్ని పట్టుకుంటామని చెప్పారు.

## అప్పుడు ఆ ఉగ్రవాదులిద్దరూ 231 సార్లు మాట్లాడుకున్నారట..!



**న్యూఢిల్లీ-నవభూమి:**ముంబైలో 26/11 ఉగ్రదాడుల కుట్రదారుడు తహవూర్ రాణా ను అమెరికా భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడిని ప్రత్యేక విమానంలో భారత్‌కు తరలిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఐఏ రాబట్టిన కీలక విషయాలను ఓ జాతీయ మీడియా సంస్థ వెల్లడించింది. 2008 ముంబై ఉగ్రదాడికి ముందు రాణాతో పాకిస్థాన్-అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీ టచ్‌లో ఉండేవాడని ఎన్‌ఐఏ తెలిపినట్లు ఆ మీడియా పేర్కొంది.

26/11 దాడికి ముందు ఎనిమిది సార్లు హెడ్లీ భారత్‌కు వచ్చాడని, ఆ సమయంలో 231 సార్లు అతను రాణాతో సంప్రదింపులు జరిపాడని ఆ మీడియా సంస్థ తన కథనంలో తెలిపింది. దాడులకు ముందు 2006 సెప్టెంబర్ 14న హెడ్లీ తొలిసారి భారత్‌కు వచ్చి రెక్కీ నిర్వహించాడని.. అప్పుడు 32 సార్లు రాణాతో మాట్లాడాడని పేర్కొంది. హెడ్లీ భారత్‌కు వచ్చినప్పుడల్లా.. రాణాతో ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, ఇంకోసారి 66 సార్లు.. ఇలా చాలాసార్లు మాట్లాడినట్లు తెలిపింది. దాడులకు సంబంధించిన ప్రాంతాల ఎంపికలో హెడ్లీకి రాణా ఎలా సహకరించాడో ఎన్‌ఐఏ పత్రాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయని వెల్లడించింది.ఇదిలావుంటే ముంబై దాడుల మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీతో రాణాకు అంతకుముందే పరిచయముంది. దాదాపు 15 ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో రాణాకు హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబైలో ఉగ్రవాదుల దాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉంది. ప్రస్తుతం రాణాకు అమెరికాలో చట్టపరమైన అవకాశాలన్నీ చేజారాయి. దాంతో అతడిని భారత్‌కు అప్పగించారు. ప్రస్తుతం అతడిని తీసుకుని భారతీయ అధికారుల బృందం ప్రత్యేక విమానంలో ఇండియాకు తిరుగుపయనమైనట్లు తెలుస్తోంది. ఈ రాత్రికి లేదంటే రేపు తెల్లవారుజామున ఆ విమానం భారత్‌కు చేరుకోనున్నట్లు సమాచారం.

## వక్ఫ్ సవరణ చట్టం అమలుపై సీఎం మమత సంచలన ప్రకటన



**కోల్‌కతా-నవభూమి:** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టం అమలుపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ప్రకటించారు. పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ చట్టం అమలు చేయబడదు అని మమత తేల్చిచెప్పారు. కోల్‌కతాలో జైన్ కమ్యూనిటీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో మమత పాల్గొని ప్రసంగించారు.వక్ఫ్ సవరణ చట్టంతో మైనార్టీలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని సీఎం మమత పేర్కొన్నారు. మైనార్టీ ప్రజలు, వారి ఆస్తులను తాను పరిరక్షిస్తానని ఆమె స్పష్టం చేశారు. విభజించి పాలించాలనుకుంటే బెంగాల్‌లో కుదరదు. తనపై విశ్వాసం ఉంచండి. మీరంతా కలిసికట్టుగా ఉంటామని బలమైన సందేశం ఇవ్వండి. రాజకీయ ఉద్యమం ప్రారంభించాలంటూ రెచ్చగొట్టే వాళ్లను పట్టించుకోవద్దని మమతా బెనర్జీ సూచించారు.వక్ఫ్ బిల్లుపై ముర్షిదాబాద్ జిల్లాలో హింస చెలరేగడాన్ని ప్రస్తావించిన మమతా బెనర్జీ.. బంగ్లాదేశ్‌లో పరిస్థితిని చూడండి. ఈ సమయంలో బిల్లు ఆమోదించి ఉండకూడదు. బెంగాల్‌లో 33 శాతం మైనారిటీలు ఉన్నారు. వారి విషయంలో నేను ఏం చేయాలి?" అని ప్రశ్నించారు. బెంగాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఇండియా అన్నీ కలిసి ఉండేవని చరిత్ర చెబుతోందని, ఆ తర్వాత విభజన చోటుచేసుకుందని, ఇక్కడ నివసించాలని ఎవరైతే అనుకున్నారో వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ప్రజలంతా ఐక్యంగా, బలంగా నిలబడితే ఏదైనా సాధ్యమేనని మమత స్పష్టం చేశారు.

## పీరియడ్స్ వచ్చే ఒంటరి తల్లులతో ఒకరోజు పడుకుంటా..: రాజకీయ నాయకుడి చెత్త ఆఫర్



**న్యూఢిల్లీ-నవభూమి:**ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ నాయకులు వ్యక్తిగతంగా ఎలా ఉన్నా ప్రజల ముందు మాత్రం చాలా మంచివారిగా నటిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో, ప్రచారం చేస్తున్నప్పుడు మరింత హుందాగా నడుచుకుంటారు. ప్రజలను ఆకట్టుకునేందుకు అనేక హామీలు ఇస్తూ.. అధికారంలోకి వస్తే అలా చేస్తాం, ఇలా చేస్తామంటూ వివరిస్తారు. ఇదంతా అందరికీ తెలిసిందే. కానీ మనం ఇప్పుడు చూడబోయే ఓ రాజకీయ నాయకుడు మాత్రం ఒంటరిగా ఉండే తల్లులకు ఓ చెత్త ఆఫర్ ఇచ్చాడు. ఇప్పటికీ వారికి రుతుస్రావం అవుతుంటే వారితో తాను ఒకరోజు పడుకోవడానికి సిద్ధం అని వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రచ్చ లేపుతున్న ఈ కామెంట్లు చేసింది ఎవరో మనం ఇప్పుడు తెలుసుకుందాం.ఫిలిప్పీన్‌కు చెందిన రాజకీయ నాయకుడు క్రిస్రియన్ సియా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ప్రస్తుతం ఈయన పాసిగ్ సిటీలో ఓ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఈక్రమంలోనే నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయితే అక్కడ ప్రజలను ఉద్దేశించి.. చేయబోయే అభివృద్ధి పనుల గురించి మాట్లాడడానికి బదులుగా ఆయన ఒంటరి తల్లులపై నీచమైన కామెంట్లు చేశారు. ముఖ్యంగా అక్కడి ప్రజలను ఉత్తేజపరచడానికి ఓ చెత్త జోక్ వేశారు. ఇప్పటికీ రుతుస్రావం అవుతున్న ఒంటరి తల్లులతో తాను ఒకరోజు రాత్రి పడుకోవడానికి ఆఫర్ ఇస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అక్కడున్న వారంతా అప్పుడు విరగబడి నవ్వారు. కానీ ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా అతడిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

ఏప్రిల్ 3వ తేదీన క్రిస్టియన్ సియా ఈ కామెంట్లు చేయగా.. ఆ తర్వాత వారం రోజుల పాటు అంతా ఆయన విమర్శలు గుప్పించారు. మహిళల గురించి, అందులోనూ ఒంటరి తల్లుల గురించి ఇంత దారుణంగా ఎలా మాట్లాడగల్గుతారంటూ కామెంట్లు చేశారు. వెంటనే అతడి అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈక్రమంలోనే ఫిలిప్పీన్స్ ఎన్నికల కమిషన్ (కోమెలెక్) సియాకు రెండు వేర్వేరు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని, ఎందుకు ఆయన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయకూడదో చెప్పాలని అందులో కోరింది.తీవ్ర వ్యతిరేకత రావడంతో తాను చేసిన వ్యాఖ్యలపై క్రిస్టియన్ సియా స్పందించారు. తాను జోక్ చేయాలనే ఉద్దేశంతోనే అలా మాట్లాడినట్లు వివరించారు. తనకు ఒంటరి స్త్రీలపై అలాంటి ఉద్దేశం లేదని.. ప్రజలను ఉద్దేశ పరచాలనే ఉద్దేశంతో అలా మాట్లాడినట్లు పేర్కొన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు ఎవరైనా బాధ పడి ఉంటే క్షమించాలని కూడా కోరారు. కానీ ఈయన ఇచ్చిన వివరణలో ఎలాంటి నిజాయితీ లేదంటూ.. ప్రజలు విమర్శలను కొనసాగించారు. ఇందుకు ఫలితంగా కాంగ్రెస్ పార్టీ అధికారులు తమ పదవులను వదులుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా పాసిగ్ నగర కౌన్సిలర్ ఆశావాది షామ్స్ సప్సప్-లీ సియా బృందం నుంచి తప్పుకున్నారు. తన పదవికి రాజీనామా చేశారు. అలాగే మేయర్ అభ్యర్థి సారా డిస్కాయా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఆంధ్రా ఫోటోగ్రాఫర్-అమెరికా అమ్మాయి ఇన్‌స్టా లవ్



**న్యూఢిల్లీ-నవభూమి:**ఈ రోజుల్లో సోషల్ మీడియాలో ప్రేమలు చిగురిస్తున్నాయి. చాలా మంది తమ జీవిత భాగస్వాములను ఆన్‌లైన్‌లోనే వెతుక్కుం టున్నారు. తాజాగా అమెరికాకు చెందిన అమ్మాయి, భారత్‌కు చెందిన అబ్బాయి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారడంతో. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అమెరికాకు చెందిన ఒక మహిళ.. తన ఇన్‌స్టాగ్రామ్ స్నేహితుడ్ని వివాహం చేసుకోడానికి భారత్‌కు వచ్చింది. ప్రేమకు సరిహద్దులు, కులం, మతం, ప్రాంతీయ బేధాలు లేవని.. మరోసారి ఈ సంఘటన నిరూపించింది. వివరాల్లోకి వెళ్తే.. అమెరికాకు చెందిన జాక్లిన్ ఫోరెరోకి.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ చందన్ సింగ్ రాజ్‌పుత్ అనే యువకుడితో ఇన్‌స్టాలో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం స్నేహానికి దారితీసి ప్రేమగా మారడంతో.. వివాహం బంధంతో ఒక్కటి కావాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు ఇరు కుటుంబాల పెద్దలను ఒప్పించారు.

ఈ క్రమంలో జాక్లిన్ తన తల్లితో కలిసి అమెరికా నుంచి ఏపీకి వచ్చింది. తమ ప్రేమ కథ ఎక్కడ? ఎలా మొదలైంది? పూర్తి వివరాలతో కూడిన వీడియోను ఆమె ఇన్‌స్టాలో షేర్ చేసింది. 'హాయ్ అనే ఓ పలకరింపుతో ఇన్‌స్టాగ్రామ్‌లో మా పరిచయం మొదలయ్యింది. ఆ తర్వాత బలపడి మనస్ఫూర్తిగా ఒకరి ఇష్టాలు, కష్టాలు, అభిరుచులు, అభిప్రాయాలు మరొకరం తెలుసుకునే స్థాయికి చేరింది.. మా 14 నెలల పరిచయంలో మేము ఎప్పుడు ప్రేమలో పడ్డామో మాకే తెలియదు.. త్వరలోనే మా జీవితంలో అతి పెద్ద అధ్యాయం మొదలుపెట్టబోతున్నాం' అని తెలిపింది.'మా పరిచయం సాధారణంగానే మొదలైంది. కానీ అది ప్రేమగా మారుతుందని నేను ఊహించలేదు. త్వరలోనే మేమిద్దరం ప్రేమలో పడ్డాం.. ఇది నా జీవితంలో ఒక కొత్త అధ్యాయం' అన్నారు.

'చందన్ చాలా సాదాసీదాగా ఉంటాడు.. అతడ్ని నేనే ముందుగా పలకరించాను. ఇరువురి అభిరుచులు చాలా వరకు కలిశాయి.. మేం ఎనిమిది నెలలుగా ఆన్‌లైన్ డేటింగ్‌లో ఉన్నాం.. పెళ్లితో మా ప్రేమ, బంధాన్ని శాశ్వతం చేసుకోవాలని నిర్ణయించుకున్నాం.. ఈ విషయం మా అమ్మకు చెప్పడంతో ఆమె అంగీకరించింది.. చందన్‌తో పెళ్లి కోసం. మా అమ్మ, నేను ఇండియా వచ్చాం.. కానీ, మా బంధన్ని చూసి రకరకాలుగా కామెంట్స్ చేశారు. మరీ ముఖ్యంగా మా మధ్య ఉన్న వయసు తేడా గురించి విమర్శలు చేశారు' అని తెలిపింది."వయసులో నేను చందన్ కన్నా 9 ఏళ్లు పెద్ద.. కానీ మాకు ఇదేమంత సమస్య అనిపించలేదు' అని ఫోరెరో చెప్పడం గమనార్హం. 'మా జర్నీలో ఎన్నో ఇబ్బందులు, సవాళ్లను ఎదుర్కున్నాం. కానీ దేవుడి ఆశీస్సులతో వాటన్నింటిని అధిగమించాం.. ఆ దేవుడే మిమ్మల్ని కలిపి..కలిసి ఉండాలని దీవించాడు' అమెరికా అమ్మాయి చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ ప్రేమకథ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.నెటిజన్లు ఈ జంటకు మద్దతుగా నిలుస్తున్నారు. వయసు గురించి పట్టించుకోవద్దని, విమర్శలను మనసుకు తీసుకోవద్దని సూచిస్తున్నారు. జీవితంలో మీరు సంతోషంగా ముందుకు సాగండి అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా, ఈ జంట పేరుతో ఓ యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. కాగా, చందన్ సింగ్ రాజ్‌పుత్‌ది ఆంధ్రప్రదేశ్‌లోని ఓ మారుమూల గ్రామమని చెబుతున్నా.. ఆ ఊరు పేరు ఏంటి? అనేది స్పష్టంగా తెలియదు. అంతేకాదు, అతడు తెలుగులో కూడా మాట్లాడటం లేదు. ఈ జంట

## రండి.. కలిసి పోరాడుదాం.. భారత్‌కు చైనా రిక్వెస్ట్



**న్యూఢిల్లీ-నవభూమి:**చైనాపై వరుస సుంకాలతో వాణిజ్య యుద్ధాన్ని ట్రంప్ మరింత తీవ్రం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ టారిఫ్‌లపై పోరాటానికి చేతులు కలుపుదామని భారత్‌ను చైనా కోరింది. అమెరికా సుంకాలను అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు హాని కలిగించే దుర్వినియోగం'గా పేర్కొంది. అమెరికా'ఏకపక్ష విధానాలపై పోరాటానికి ప్రపంచ సహకారం అవసరమని పేర్కొంది. భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేసింది. న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యు జింగ్.. భారత్-చైనా వాణిజ్య సంబంధాన్ని 'పరస్పర ప్రయోజనకరమైనది'గా అభివర్ణించారు. అమెరికా సుంకాలను దృష్టిలో ఉంచుకుని 'సవాళ్లను అధిగమించడానికి కలిసి నిలబడాలని భారత్‌ను కోరారు.

"చైనా-భారత్ ఆర్థిక, వాణిజ్య సంబంధాలు పరస్పర ప్రయోజనంపై ఆధారపడి ఉన్నాయి. ముఖ్యంగా అభివృద్ధి చెందుతోన్న దేశాల హక్కులను హరించేలా అమెరికా సుంకాలు విధిస్తోన్న నేపథ్యంలో రెండు అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలు సవాళ్లను అధిగమించడానికి కలిసి నిలబడాలి" అని పేర్కొంది. "వాణిజ్య, సుంకాల యుద్ధాలలో విజేతలు ఉండరు. అన్ని దేశాలు విస్తృతమైన సంప్రదింపుల సూత్రాలను సమర్థించాలి.. బహుపాక్షికతను పాటించాలి.. ఏకపక్షవాదం, రక్షణవాదాన్ని సంయుక్తంగా వ్యతిరేకించాలి" అని విజ్ఞప్తి చేసింది. చైనాపై సుంకాలను పెంచుతామని అమెరికా బెదిరింపులకు పాల్పడిన తప్పుల మీద తప్పుచేస్తోందని వ్యాఖ్యానించింది. అమెరికా తన దారిలో ముందుకెళ్తే.. చివర వరకూ చైనా పోరాడుతుందని స్పష్టం చేసింది.ఇదిలా ఉండగా, ట్రంప్ మంగళవారం చైనా వస్తువులపై అదనంగా 50 శాతం సుంకం విధించారు. దీంతో చైనాపై సుంకాలు 104 శాతానికి చేరుకున్నాయి. భారత్‌పై కూడా 26 శాతం సుంకాలు వేసిన విషయం తెలిసిందే. చైనాలో ఏప్రిల్ 2న 34 శాతం టారిఫ్‌లు విధించగా.. దీనికి బదులుగా చైనా అంతే స్థాయిలో ప్రతీకార సుంకాలు వేసింది. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్.. 24 గంటల్లో వాటిని ఉపసంహరించకుంటే.. 50 శాతం అదనంగా వేస్తామని హెచ్చరించారు. అయినా, చైనా ఈ బెదిరింపులకు లొంగకపోవడంతో నిజం చేశారు.అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం గణాంకాల ప్రకారం..2024లో చైనా, అమెరికా వాణిజ్యం విలువ సుమారు 582.4 బిలియన్ల అమెరికా డాలర్లుగా అంచనా.2024లో చైనాకు అమెరికా వస్తువుల ఎగుమతులు 143.5 బిలియన్ల డాలర్లు.. చైనా నుంచి దిగుమతులు మొత్తం 438.9 బిలియన్ డాలర్లు. అంటే, చైనాతో పోల్చితే వాణిజ్య లోటు 295.4 బిలియన్ డాలర్లుగా ఉంది. పారిశ్రామిక, వ్యవసాయ వస్తువులు, ఉత్పత్తులను కొనుగోలు చేసేలా చైనాపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ట్రంప్ తాజా సుంకాలు విధించారు.

## రైల్వే ఉద్యోగం కోసం ప్రేమించి పెళ్లి చేసుకున్నవాడినే చంపేసింది..

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రేమ కోసం, ప్రేమించిన వాళ్ల కోసం.. ప్రాణా లు తీయడమో, ప్రాణాలు తీసుకోవడమే చేసే వాళ్లను మనం చాలానే చూశాం. కానీ ఉద్యోగం కోసం ప్రేమించి పెళ్లి చేసుకున్న వాడి ప్రాణాలనే తీసేసిందో మహిళ. ముఖ్యంగా భర్త రైల్వే ఉద్యోగం చేస్తుండగా.. అతడు చనిపోయే ఆ ఉద్యోగం తనకు వస్తుందని భావించింది. ఎలాగైనా సరే ఆ ఉద్యోగాన్ని తానే పొందాలని.. కట్టుకున్న వాడికి మత్తు మందిచ్చి ఆపై గొంతు నులిమి హత్య చేసింది. ఏమీ తెలియనట్లుగా ఆస్పత్రికి తీసుకెళ్లింది. గుండెపోటు వచ్చిందంటూ అందరినీ నమ్మించింది. కానీ పోస్టుమార్టం నివేదికతో సీన్ రివర్స్ అయింది. ఆమె చేసిన నేరం బయట పడింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.ఉత్తర ప్రదేశ్ బిజ్నోర్ జిల్లా ముక్రంద్‌పూర్ గ్రామానికి చెందిన 29 ఏళ్ల దీపక్ కుమార్ ముందుగా సీఆర్పీఎఫ్ జవాన్‌గా పని చేశాడు. అయితే ఇతడికి 2023 మార్చిలో రైల్వేలో ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం అందులోనే టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. అయితే దీపక్ ఉద్యోగం చేయడానికి కొన్నేళ్ల ముందు నుంచే అదే ప్రాంతానికి చెందిన 27 ఏళ్ల శివానీని ప్రేమించాడు. ఉద్యోగం వచ్చాకా ఇరు కుటుంబాలకు ఈ విషయం తెలుపగా వారు కూడా పెళ్లికి అంగీకరించారు. ఇలా వీరిద్దరూ 2023 జూన్ 17వ తేదీన పెళ్లి చేసుకున్నారు. దీపక్ ఇంట్లోనే కాపురం పెట్టారు. కొన్నాళ్లు బాగానే ఉన్నప్పటికీ.. ఆ తర్వాత శివానీకి అత్తగారితో గొడవలు జరగడం ప్రారంభం అయింది. ఎంత చెప్పినా ఇద్దరూ వినకపోవడంతో చేసేదేం లేక దీపక్ వేరు కాపురం పెట్టాడు.ముఖ్యంగా నజీదాబాద్‌లోని ఆదర్శ నగర్‌కు భార్యను తీసుకు వచ్చి కాపురం ఉంటున్నాడు. ఇక్కడి నుంచే రోజూ ఉద్యోగానికి వెళ్లి వస్తున్నాడు. ఇలా వీరి కాపురం హాయిగానే సాగగా.. ఆరు నెలల క్రితమే వీరికి బాబు పుట్టాడు. ఇదంతా బాగానే ఉండగా శివానీకి భర్త చేస్తున్న ఉద్యోగంపై కన్ను పడింది. భర్తకు బదులుగా తానే రైల్వే జాబ్ చేయాలనుకుంది. కానీ ఇప్పుడు చదివి ఉద్యోగం సంపాదించడం కష్టం కాబట్టి.. తన భర్త చనిపోతే ఆ ఉద్యోగం తనకే వస్తుందని భావించింది. ఎలాగైనా సరే అతడిని చంపేసి ఉద్యోగాన్ని పొందాలనుకుంది. అందుకోసం ఓ పథకం కూడా వేసింది. ముఖ్యంగా శ్రీరామనవమి పండుగ రోజు భర్తతో మత్తు మందు కలిపిన పాలు తాగించింది. ఆపై గొంతు నులిమి హత్య చేసింది.తన పుట్టింటి వారికి, అత్తింటి వారికి ఫోన్ చేసి పూజ చేస్తుండగా దీపక్‌కు గుండెపోటు వచ్చిందని ఆస్పత్రికి తీసుకెళ్తున్నట్లు శివానీ ఫోన్ చేసి చెప్పింది. నేరుగా ఆస్పత్రికి రమ్మని వివరించింది. ఇలా అంతా కలిసి ఆస్పత్రికి వెళ్లగా.. అప్పటికే దీపక్ ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అయితే అతడు రైల్వే ఉద్యోగి కావడంతో పోస్టుమార్టం నిర్వహించాలని వైద్యులు చెప్పారు. కానీ అందుకు శివానీ అంగీకరించలేదు. ఏం చెప్పినా ఆమె వినకపోవడం, దీపక్ మెడపై గాయలు ఉండడం గనిమించారు అత్తింటి వారు. ముఖ్యంగా దీపక్ సోదరుడు పియూష్ కచ్చితంగా పోస్టుమార్టం చేయాలని పట్టుబట్టాడు. అలాగే పోలీసులకు కూడా శివానీపై తనకు అనుమానం ఉందంటూ ఫిర్యాదు చేశాడు.ఈక్రమంలోనే కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ముఖ్యంగా దీపక్ భార్య శివానీని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు దీపక్ కుటుంబ సభ్యులు శివానీ ఒక్కతే హత్య చేసి ఉండదని.. మరెవరైనా సాయం చేసి ఉంటారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఉద్యోగమో, డబ్బు కోసమో ఆమె ఇలా చేసుండకపోవచ్చని, మరేదైనా ప్రేమ వ్యవహారం కూడా ఉండి ఉండవచ్చని అంటున్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ఇంట్లో మంటలు.. యువతిని రక్షించగా హిజాబ్ తెచ్చుకునేందుకు వెళ్లి మృతి



**జైపూర్-నవభూమి:**గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇంట్లో మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది ఒక యువతిని రక్షించారు. అయితే హిజాబ్ తెచ్చుకునేందుకు తిరిగి గదిలోకి ఆమె వెళ్లింది. ఈ నేపథ్యంలో మంటల్లో కాలి మరణించింది. ఆ యువతితోపాటు పాటు 14 నెలల చిన్నారి కూడా ఈ అగ్ని ప్రమాదంలో చనిపోయింది. మరో 14 మందికి కాలిన గాయాలయ్యాయి. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఏప్రిల్ 7న సాయంత్రం 4.30 గంటల సమయంలో గులాబ్‌సాగర్ ప్రాంతంలోని మహ్మద్ సత్తార్ చౌహాన్ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఇంట్లో ఆహారం తయారు చేస్తుండగా గ్యాస్ లీక్ వల్ల సిలిండర్ పేలింది. దీంతో మూడంతస్తుల బిల్డింగ్‌కు మంటలు, పొగలు వ్యాపించాయి.కాగా, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. రెండో అంతస్తులోని గదిలో ప్రార్థన చేస్తున్న 19 ఏళ్ల సాదియా అక్కడ మంటల్లో చిక్కుకున్నది. ఈ విషయం తెలుసుకున్న ఆమె కుటుంబ సభ్యులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. సాదియాను రక్షించి ఆ గది నుంచి బయటకు తీసుకొచ్చారు. అయితే ఉమ్రా దీక్షలో ఉన్న ఆమె హిజాబ్ తెచ్చుకునేందుకు తిరిగి ఆ గదిలోకి వెళ్లింది. మంటల్లో కాలిన డోర్ సాదియాపై పడింది. తీవ్ర కాలిన గాయాలైన ఆమెను హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించింది.మరోవైపు ఈ అగ్ని ప్రమాదంలో సాదియాతో పాటు 14 నెలల చిన్నారి కూడా చనిపోయింది. మరో 14 మందికి కాలిన గాయాలయ్యాయి. వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉన్నది. అయితే సాదియాతో పాటు ఇతర కుటుంబ సభ్యులు ఏప్రిల్ 10న ఉమ్రా యాత్రకు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఈ అగ్ని ప్రమాదం బారిన పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## భర్తకు దూరంగా బాక్సర్ మేరీ కోమ్.. విడాకులు తీసుకోబోతున్నారా..?



**న్యూఢిల్లీ-నవభూమి:**భారత బాక్సింగ్ లెజెండ్ మేరీ కోమ్ పస్తుతం తన భర్తకు దూరంగా ఉంటున్నారా..? త్వరలో వాళ్లిద్దరూ విడాకులు తీసుకోబోతున్నారా..? మణిపూర్ అసెంబ్లీ ఎన్నికలువారి మధ్య చిచ్చుపెట్టాయా..? అంటే ఈ ప్రశ్నలకు అవుననే సమాధానమే ఎక్కువగా వినిపిస్తోంది. బాక్సర్ మేరీ కోమ్ తన భర్త నుంచి విడాకులు తీసుకోబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది.మీడియా కథనం ప్రకారం.. బాక్సర్ మేరీ కోమ్ 2005లో ఆంఖోలర్ అకా ఓన్లర్‌ను 2005లో వివాహం చేసుకుంది. వారికి నలుగురు పిల్లలున్నారు. వారిలో ముగ్గురు అబ్బాయిలు కాగా, ఒకరు అమ్మాయి. ఇన్నాళ్లు కలిసి ఉన్న ఈ కుటుంబం ఇప్పుడు విడిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. మేరీ కోమ్ తన నలుగురు పిల్లలను తీసుకుని ఫరీదాబాద్‌కు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఆమె భర్త అకా ఓన్లర్ తన తరఫు కుటుంబసభ్యులతో ఢిల్లీలోనే ఉన్నట్లు సమాచారం.మణిపూర్ అసెంబ్లీ ఎన్నికలే వారి మధ్య చిచ్చుపెట్టినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అకా ఓన్లర్ ఓడిపోయారు. ఎన్నికల ప్రచారం కోసం ఆయన ఏకంగా రెండు నుంచి మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. భారీగా ఖర్చుపెట్టి భర్త ఓడిపోవడంపై కోమ్ అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ విషయంలోనే ఇద్దరి మధ్య వివాదం మొదలైందని, చివరికి మేరీ కోమ్ తన నలుగురు పిల్లలను తీసుకుని ఫరీదాబాద్‌కు వెళ్లిపోయిందని ప్రచారం జరుగుతోంది.అయితే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం అకా ఓన్లర్‌కు ఇష్టం లేదని, మేరీ కోమ్ బలవంతపెట్టి మీర ఆయనను బరిలో దింపిందని సదరు జాతీయ మీడియా సంస్థ పేర్కొంది. మేరీ కోమ్ కోసం, పిల్లల బాగోగులు చూసుకోవడం కోసం ఓన్లర్ తన ఫుట్‌బాల్ కెరీర్‌ను ఫణంగా పెట్టాడని, ఇప్పుడు కోమ్ అతడిని వదిలేసి దూరంగా ఉంటోందని ఓ బాక్సర్ చెప్పాడు. అంతేగాక కోమ్ మరో మహిళా బాక్సర్ భర్తతో చనువుగా ఉంటున్నట్టు కూడా పేరు చెప్పడానికి ఇష్టపడని ఆ బాక్సర్ తెలిపాడు.

## రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు ఫ్రాన్స్‌తో మెగా డీల్..!

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం కోసం కేంద్రం మరో ముందడుగు వేసింది. రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి ఫ్రాన్స్ దేశంతో మెగా డీల్ కుదుర్చుకుంది. రూ.63 వేల కోట్ల విలువైన ఈ గవర్నమెంట్ టు గవర్నమెంట్ డీల్ పై రెండు ప్రభుత్వాలు త్వరలో సంతకాలు చేయనున్నాయి.ఒప్పందంలో భాగంగా భారత నావికాదళానికి ఫ్రాన్స్ నుంచి 22 సింగిల్ సీటర్, నాలుగు టు సీటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు అందుబాటులోకి రానున్నాయి. కేంద్ర ప్రభుత్వ వర్గాలు బుధవారం ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించాయి. అయితే ఈ ఒప్పందానికి సంబంధించి ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

## 'కన్నప్ప' రిలీజ్ డేట్.. ప్రకటించిన యూపీ సీఎం యోగి



మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానా యకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే ఈ సినిమాను మొదటగా ఏప్రిల్ 25న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అనుకొన్ని కారణాల వలన ఈ సినిమా వాయిదా పడింది. అయితే తాజాగా ఈ మూవీ విడుదల తేదీని మళ్లీ ప్రకటించారు మేకర్స్. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను బుధవారం కలిసిన కన్నప్ప టీం.. యోగి చేతుల మీదుగా కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ మూవీని జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. రిలీజ్ డేట్ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం సీఎం యోగి మూవీ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

నవచిత్ర



## మళ్లీ లవ్‌లో.. నటాషా తాజా పోస్ట్



భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యా నుంచి నటాషా స్టాంకోవిక్ విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటి నుండి నటాషా లవ్ లైఫ్ గురించి చాలా గుసగుసలు వినిపిస్తున్నాయి. చాలా సార్లు నటాషా పేరు తన ప్రాణ స్నేహితుడు అలెగ్జాండర్ అలెక్స్ ఇలిక్‌తో లింకప్ చేస్తూ కథనాలు వెలువడ్డాయి. ఇప్పుడు నటాషా సోషల్ మీడియాలో అలాంటి ఒక నిగూఢమైన పోస్ట్‌ను షేర్ చేసింది. దీన్ని చూసి అందరూ ఆమె మళ్ళీ ప్రేమలో పడిందంటూ ఊ వి ా న న్తు న్నా ర ు. నిజానికి నటాషా స్టాంకోవిక్ ఇటీవలి పోస్ట్ సారాంశం ఇలా ఉంది. ఇది చదవగానే, ప్రేమ మళ్ళీ ఆమె జీవితంలోకి ప్రవేశించిందని అందరూ భావించారు. నటాషా తన పోస్ట్‌లో మళ్ళీ ప్రేమలో పడటం బాగుంది అని సింపుల్ క్యాప్షన్ ఇచ్చారు. ఇది మాత్రమే కాదు.. ఈ పోస్ట్‌లో సీక్రెట్ వ్యక్తిని ట్యాగ్ చేసింది. ఈ పోస్ట్‌లో నటాషా స్టాంకోవిక్ ఏofficiallyvaddy ని ట్యాగ్ చేసారు. ఎవరు ఈ అఫీషియల్లీ వడ్డీ? అనేది తెలుసుకోవాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. అయితే ఇది రణబీర్ కపూర్ ఇన్‌స్టా ఖాతా అని కొద్దిరోజుల క్రితం వాదనలు వినిపించాయి. అతడు త్వరలో సోషల్ మీడియాలో అధికారికంగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. రణబీర్ సాఫ్ట్ లాంచ్ ఇలాంటి పోస్ట్‌ల ద్వారా జరుగుతోంది. కానీ ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. %ూశ్రీంశీ =ఖు౦% - ఆస్తి గొడవలు కాదు.. పెట్స్ కోసమే వచ్చా: మనోజ్ హార్దిక్ -నటాషా వివాహం అయిన నాలుగు సంవత్సరాల తర్వాత విడిపోయారు. మొదట వారిద్దరూ సోషల్ మీడియాల ద్వారా అభిమానులకు ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ వార్త అందరినీ షాక్‌కు గురిచేసింది. ప్రస్తుతం కుమారుడు అగస్త్యకు సహతల్లిదండ్రులుగా కొనసాగుతున్నారు.

## పుష్ప 2 స్టైల్ లో రానా సతీమణి.. స్టన్నింగ్!



టాలీవుడ్ హీరో రానా సతీమణి మిహీకా బజాజ్ గురించి అందరికీ తెలిసిందే. సినీ ఇండస్ట్రీతో సంబంధం లేని ఆమె ఓ ప్రముఖ ఈవెంట్స్ మేనేజర్. కరోనా టైమ్ లో రానా, మిహీకా పెళ్లి చేసుకోగా.. ఇప్పుడు ఇద్దరూ హ్యాపీ లైఫ్ ను లీడ్ చేస్తున్నారు. అయితే మిహీకా బజాజ్ దగ్గుబాటి సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా కనిపిస్తుంటారు. స్పెషల్ అప్డేట్స్ షేర్ చేసే మిహీకా.. సినీ ఇండస్ట్రీకి సంబంధం లేకపోవడంతో ఆ జోలికి వెళ్లరు. రానా మూవీలకు సంబంధించిన అప్డేట్స్ కూడా ఇవ్వరు. ఫ్యామిలీ విషయాలు అప్పుడప్పుడు పంచుకుంటూ ఉంటారు. అందులో రానా గురించే ఎక్కువగా కనిపిస్తుంటాయి పోస్టులు. అవి సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు వైరల్ అవుతుంటాయి. అదే సమయంలో తన గ్లామరస్ ప్రజెంటేషన్ తో హీరోయిన్లకు గట్టి పోటీ ఇస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్ గా నిలుస్తుంటారు మిహీకా. చిన్న గ్యాప్ తీసుకుని నెట్టింట స్పెషల్ ఫోటో షాట్స్ పోస్ట్ చేస్తుంటారు. మోడ్రన్ ఔట్ ఫిట్స్ లో పిక్స్ తీసుకుని.. హీరోయిన్లకు మించిన అందంతో ఓ రేంజ్ లో నెటిజన్లను అలరిస్తుంటారు దగ్గుబాటి కోడలు. తాజాగా స్పెషల్ పిక్ ను షేర్ చేశారు మిహీకా. అందులో వైట్ అండ్ వైట్ శారీలో కనిపించారు. స్పెషల్ ఏంటంటే ఆమె బ్లౌజ్ పై ఉన్న రెడ్ కలర్ హ్యాండ్ ప్రింట్ అందరినీ ఆకర్షిస్తోంది. ఆమె ఇచ్చిన క్యాప్షన్ కూడా ఆకట్టుకుంటోంది. "హ్యాండ్ ప్రింట్? లిమిట్. ఎడిషన్. ఒకే రకమైనది. హృదయపూర్వకంగా రెడీ చేసినది" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. అయితే మిహీకా.. పుష్ప రాజ్ స్టైల్ ఫాలో అయ్యారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. రీసెంట్ గా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయిన పుష్ప-2 సినిమాలో అల్లు అర్జున్ ఔట్ ఫిట్స్ పై హ్యాండ్ ప్రింట్ ఉంటుందన్న విషయం తెలిసిందే. అప్పట్లో పుష్ప రాజ్ స్టైల్ షర్ట్స్ ఫుల్ వైరల్ అయ్యాయి. ఆన్ లైన్ వెబ్ సైట్స్ లో కూడా కనిపించాయి. ఇప్పుడు అదే స్టైల్ ను మిహీకా ఫాలో అయ్యారని, క్రేజీగా ఉందని నెటిజన్లు చెబుతున్నారు. పుష్ప బ్రాండ్, పుష్ప గాడి ఫ్రెండ్ వైఫ్ అంటూ కామెంట్స్ సెక్షన్ నింపుతున్నారు. సో బ్యూటిఫుల్ అండ్ స్టన్నింగ్ మిహీకా మేడమ్ అంటూ పొగిడేస్తున్నారు. మొత్తానికి పుష్ప స్టైల్ ఫాలో అయ్యి ఒక్క పిక్ తో ఫుల్ ట్రెండింగ్ లోకి వచ్చారు మిహీకా.

## ఇంట్లో లేకున్నా రూ.లక్ష కరెంటు బిల్లు ఎలా వచ్చింది..? కాంగ్రెస్ సర్కార్‌పై కంగన ఫైర్



బాలీవుడ్ స్టార్ నటి, మండి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ నివాసానికి రూ.లక్ష కరెంటు బిల్లు ) వచ్చింది. ఆ బిల్లు చూసి నటి ఒక్కసారిగా షాక్ అయ్యింది. ఈ మేరకు హిమాచల్ ప్రదేశ్ లోని కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో మండిపడింది. తాను అసలు ఆ ఇంట్లోనే ఉండటం లేదని.. అలాంటప్పుడు రూ.లక్ష కరెంటు బిల్లు ఎలా వస్తుందని ప్రశ్నించింది. మీడియాతో బుధవారం నటి మాట్లాడారు. మనాలి లోని తన నివాసానికి రూ.లక్ష కరెంటు బిల్లు వచ్చినట్లు చెప్పారు. ఈ మధ్య కాలంలో తాను అసలు ఆ ఇంట్లోనే ఉండటం లేదని తెలిపారు. అలాంటప్పుడు అంత బిల్లు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఆ బిల్లు చూసి తాను షాక్‌కు గురైనట్లు చెప్పారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఇలాంటి పరిస్థితులు సిగ్గు చేటు అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న సోదరీ సోదరులను తాను ఒకటి కోరుతున్నానని, అందరం కలిసి సమస్యలపై క్షేత్ర స్థాయిలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశం, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తోడేళ్ల చెర నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం అంటూ నినదించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## పవన్ కళ్యాణ్ కొడుకు మార్క్ శంకర్ హెల్త్ బులిటెన్ విడుదల.. డాక్టర్స్ ఏమన్నారంటే..!



ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనయుడు సింగపూర్ లోని పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో శంకర్ చేతులకి, కాళ్లకి గాయాలు కావడంతో పాటు ఊపిరితిత్తులోకి కూడా పొగ చేరడంతో ఆయన ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారు. అయితే ఈ రోజు ఉదయం మార్క్ శంకర్‌ని పరామర్శించేందుకు పవన్ కళ్యాణ్‌తో పాటు మెగాస్టార్ చిరంజీవి, కొణిదెల సురేఖ సైతం సింగపూర్ చేరుకున్నారు. తాజాగా మార్క్ శంకర్ హెల్త్ గురించి అందరు ఆందోళన చెందుతున్న సమయంలో పవన్ కళ్యాణ్ టీమ్ మార్క్ శంకర్ హెల్త్ అప్ డేట్ విడుదల చేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి చిన్న కుమారుడు మార్క్ శంకర్ కి సింగపూర్ లోని ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్ వెళ్ళిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. మార్క్ ను చూశారు. చేతులు, కాళ్ళకు కాలిన గాయాలు కావడంతోపాటు ఊపిరితిత్తులకు పొగ చూరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. అక్కడి వైద్యులు, అధికారులతో మాట్లాడారు. మార్క్ కోలుకొంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ పట్టేయడం మూలంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందులపై పరీక్షలు చేస్తున్నామని తెలియచేశారు. భారత కాలమాన ప్రకారం బుధవారం ఉదయం అత్యవసర వార్డు నుంచి గదికి తీసుకువచ్చారు. మరో మూడు రోజులపాటు వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు తెలియచేశారు అంటూ జనసేన పార్టీ టీమ్ అధికారికంగా వెల్లడించింది. ప్రస్తుతం చిన్నారికి బ్రోన్కో స్కోపీ చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. బ్రోన్కో స్కోపీ అనేది ఊపిరితిత్తుల లోపలి భాగాలను, ముఖ్యంగా వాయునాళాలను ట్రాకియా, బ్రాంకీ మరియు బ్రాంకియోల్స్ పరిశీలించడానికి చేసే వైద్య పరీక్ష/చికిత్స. దీన్ని బ్రోన్కోస్కోప్ అనే ప్రత్యేకమైన నాజూకైన పొడవైన కెమెరా పరికరంతో చేస్తారు. ఊపిరితిత్తుల లోపలి భాగాల్లో ఉన్న అసహజ గడ్డలు లేదా ఫంగస్, ఇన్ఫెక్షన్లు పరిశీలించడానికి. అదేవిధంగా ఊపిరితిత్తుల క్యాన్సర్, ట్యూమర్‌లను గుర్తించడానికి చేస్తారు.

## ఒక్క హిట్టు.. ఒకే ఒక్క హిట్టు.. టాలెంట్ ఉన్నా లక్కు మాత్రం సున్నా!



సినీ ఇండస్ట్రీలో హీరోయిన్‌గా ఎదగాలంటే అందం, టాలెంట్ మాత్రమే ఉంటే సరిపోదు. కాస్త అదృష్టం కూడా ఉండాలి. లేకపోతే ఎన్ని సినిమాలు చేసినా హిట్టు కోసం మొహం వాచిపోతూ కాలం వెళ్లదీయాల్సి ఉంటుంది. సరిగ్గా ఇప్పుడు ఇదే పరిస్థితిలో ఉంది ముంబయి బ్యూటీ కావ్య థాపర్. ముట్టుకుంటే మాసిపోతుందనేలా ఉంటే పాలలాంటి శరీరం.. చూపు తిప్పుకోలేని అందం ఉన్నా ఈ బ్యూటీ హిట్టు కోసం దండయాత్రలు చేస్తూనే ఉంది. ఆఫర్లు వస్తున్నా వాటిని హిట్లుగా మలుచుకోలేక అన్‌లక్కీ హీరోయిన్‌గా మిగిలిపోతోంది. 2018లో 'ఈ మాయ పేరేమిటో' చిత్రంలో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన కావ్య థాపర్.. ఏక్ మినీ కథ, పిచ్చైకారన్ 2 (తెలుగులో 'బిచ్చగాడు 2') చిత్రాలు మంచి పేరు తెచ్చిపెట్టాయి. అక్కడి నుంచి తెలుగులో వరుస ఆఫర్లు దక్కించుకుంది. గతేడాది ఏకంగా నాలుగు సినిమాలతో ప్రేక్షకులని పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వంలో గ్లామరస్ రోల్‌లో అలరించింది. అయితే ఇందులో ఊరు పేరు భైవరకోన మాత్రమే హిట్టయినా.. పేరంతా మెయిన్ లీడ్‌లో యాక్ట్ చేసిన వర్ష బొల్లమ్మ కొట్టేసింది. దీంతో ఈ సినిమా విజయం కావ్యకు ఏమాత్రం బూస్ట్ ఇవ్వలేకపోయింది. మిగిలిన మూడు సినిమాలు ఫ్లాప్ కావడంతో ఆమె కెరీర్‌పై బాగానే దెబ్బ పడింది. అయితే అందాలు దాచుకోకుండా బాగా కష్టపడుతున్నా.. స్క్రిప్ట్ సెలక్షన్‌లో తప్పులు చేయడం వల్లే కావ్య కెరీర్ మూడు అడుగులు ముందుకి... ఆరు అడుగులు వెనక్కి అన్న అందంగా తయారైంది. 'విశ్వం' తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని ట్రిప్‌కి వెళ్లొచ్చిన కావ్య థాపర్ మళ్లీ కెరీర్ మీద ఫోకస్ చేస్తోంది. ధమాకా, మజాకా చిత్రాల దర్శకుడు నక్కిన త్రినాథరావు అప్ కమింగ్ ప్రాజెక్టులో కావ్య థాపర్ తీసుకున్నట్లు టాక్ నడుస్తోంది. హవీష్ హీరోగా నటిస్తోన్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే మొదలైంది. లవ్, సెంటిమెంట్‌ని కామెడీతో కలిపి తీయడంతో త్రినాథరావు దిట్ట. సినిమా చూపిస్త మావా, నేను లోకల్, హలో గురూ ప్రేమ కోసమే, ధమాకా, మజాకా చిత్రాలే అందుకు నిదర్శనం. మరి ఈ డైరెక్టర్ అయినా కావ్య జాతకం మారుస్తాడో లేదో వేచి చూడాలి.

## మంచు 'వార్' మళ్లీ స్టార్ట్.. మోహన్ బాబు ఇంటి వద్ద మనోజ్ ఆందోళన



టాలీవుడ్ ప్రముఖ మంచు ఫ్యామిలీ గొడవలు ఇంకా క్లియర్ అయినట్లు కనిపించడం లేదు. ఆ మధ్య గొడవలు, కేసులు, ఫిర్యాదులు, విమర్శలు, ప్రతి విమర్శలతో విషయం తారాస్థాయికి చేరగా.. కొద్ది రోజుల నుంచి కాస్త సైలెంట్ గా ఉన్నారు. ఆ తర్వాత ఇన్ డైరెక్ట్ గా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకోగా.. ఇప్పుడు మళ్లీ రచ్చకెక్కారు. మోహన్ బాబు కుమారుడు, హీరో మంచు మనోజ్ కారు చోరీ అయిందని రీసెంట్ గా ఆయన డ్రైవర్.. నార్సింగి పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఆ సమయంలో తన సోదరుడు విష్ణు 150 మందితో జల్ పల్లిలోని ఇంట్లోకి ప్రవేశించి తన వస్తువులు పగలగొట్టారని మనోజ్ ఆరోపించారు. కార్లు ఎత్తుకెళ్లిపోయారని ఆయన వ్యాఖ్యానించారు. అలాంటి పరిణామాలపై తండ్రి మోహన్ బాబుతో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నానని, కానీ అందుబాటులోకి రావడం లేదని తెలిపారు మనోజ్. తాజాగా జల్ పల్లి లోని మోహన్ బాబు ఇంటి వద్ద ఆయన ఆందోళనకు దిగారు. ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా గేటు తెరవకపోవడంతో గేటు బయటే బైఠాయించారు. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు జరగకుండా మోహన్ బాబు ఇంటి వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దీంతో ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. మనోజ్ ఆందోళనకు దిగిన విజువల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. : మనోజ్ ఇక ఫిర్యాదులో పలు విషయాలను పోలీసులకు తెలిపారు మనోజ్ డ్రైవర్. గత నాలుగు నెలలుగా మనోజ్ దగ్గర డ్రైవర్ గా పనిచేస్తున్నానని, ముప్ప విల్లాస్ లోని ఆయన ఇంట్లోనే నివాసముంటున్నానని చెప్పారు. 1వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో మనోజ్ కారును గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లారని డ్రైవర్ తెలిపారు. కారును చూసిన భద్రతా సిబ్బంది మనోజ్ నడుపుతున్నట్లు భావించి గేట్లు తెరవగా, వారు వెళ్లిపోయారని వెల్లడించారు. అయితే ఏప్రిల్ 1వ తేదీన తన పాప పుట్టినరోజు సందర్భంగా జైపూర్ వెళ్లానని మనోజ్ తెలిపారు. తన కారుతో పాటు తన భార్య కార్లను ఎత్తుకెళ్లి రోడ్డు మీద వదిలేశారని మనోజ్ ఆరోపించారు. తన కారును దొంగిలించి విష్ణు ఇంట్లో ఎవరో పార్కింగ్ చేశారని అన్నారు. ఆ విషయాన్ని పోలీసులు గుర్తించి రికవరీ కోసం వెళ్లినప్పుడు దాన్ని మాదాపూర్ కు తరలించారని చెప్పారు. మరి ఈ విషయంలో చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

## భర్తకు దూరంగా బాక్సర్ మేరీ కోమ్.. విడాకులు తీసుకోబోతున్నారా..?



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత బాక్సింగ్ లెజెండ్ మేరీ కోమ్ ప్రస్తుతం తన భర్తకు దూరంగా ఉంటున్నారా..? త్వరలో వాళ్లిద్దరూ విడాకులు తీసుకోబోతున్నారా..? మణిపూర్‌అసెంబ్లీ ఎన్నికలు వారి మధ్య చిచ్చుపెట్టాయా..? అంటే ఈ ప్రశ్నలకు అవుననే సమాధానమే ఎక్కువగా వినిపిస్తోంది. బాక్సర్ మేరీ కోమ్ తన భర్త నుంచి విడాకులు తీసుకోబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది. మీడియా కథనం ప్రకారం.. బాక్సర్ మేరీ కోమ్ 2005లో ఆంఖోలర్ అకా ఓన్లర్‌ను 2005లో వివాహం చేసుకుంది. వారికి నలుగురు పిల్లలున్నారు. వారిలో ముగ్గురు అబ్బాయిలు కాగా, ఒకరు అమ్మాయి. ఇన్నాళ్లు కలిసి ఉన్న ఈ కుటుంబం ఇప్పుడు విడిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. మేరీ కోమ్ తన నలుగురు పిల్లలను తీసుకుని ఫరీదాబాద్‌కు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఆమె భర్త అకా ఓన్లర్ తన తరఫు కుటుంబసభ్యులతో ఢిల్లీలోనే ఉన్నట్లు సమాచారం. మణిపూర్ అసెంబ్లీ ఎన్నికలే వారి మధ్య చిచ్చుపెట్టినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అకా ఓన్లర్ ఓడిపోయారు. ఎన్నికల ప్రచారం కోసం ఆయన ఏకంగా రెండు నుంచి మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. భారీగా ఖర్చుపెట్టి భర్త ఓడిపోవడంపై కోమ్ అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ విషయంలోనే ఇద్దరి మధ్య వివాదం మొదలైందని, చివరికి మేరీ కోమ్ తన నలుగురు పిల్లలను తీసుకుని ఫరీదాబాద్‌కు వెళ్లిపోయిందని ప్రచారం జరుగుతోంది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం అకా ఓన్లర్‌కు ఇష్టం లేదని, మేరీ కోమ్ బలవంతపెట్టి మీర ఆయనను బరిలో దింపిందని సదరు జాతీయ మీడియా సంస్థ పేర్కొంది. మేరీ కోమ్ కోసం, పిల్లల బాగోగులు చూసుకోవడం కోసం ఓన్లర్ తన ఫుట్‌బాల్ కెరీర్‌ను ఫణంగా పెట్టాడని, ఇప్పుడు కోమ్ అతడిని వదిలేసి దూరంగా ఉంటోందని ఓ బాక్సర్ చెప్పాడు. అంతేగాక కోమ్ మరో మహిళా బాక్సర్ భర్తతో చనువుగా ఉంటున్నట్టు కూడా పేరు చెప్పడానికి ఇష్టపడని ఆ బాక్సర్ తెలిపాడు.

## కాజీరంగా నేషనల్ పార్క్‌లో సచిన్ జీపు సఫారీ..



**న్యూఢిల్లీ-నవభూమి:** వీడ్కోలు అనంతరం క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్ తన విలువైన సమయాన్ని కుటుంబం కోసం కేటాయిస్తున్నారు. సమయం దొరికినప్పుడల్లా ఫ్యామిలీతో కలిసి ట్రిప్‌కు వెళ్తూ సందడి చేస్తున్నారు. అంతేకాదు, సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ తనకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు షేర్ చేసుకుంటున్నారు. సచిన్ తాజాగా తన కుటుంబంతో కలిసి అస్సాం లో పర్యటించారు. అక్కడి కాజీరంగా నేషనల్ పార్క్‌ను సందర్శించారు. పార్క్‌లో జీపు సఫారీ చేస్తూ సందడి చేశారు. అంతేకాదు.. అక్కడ ఏనుగులకు ఆహారం కూడా అందించారు. ఈ సందర్భంగా అక్కడ ఎంతో సరదాగా గడిపారు. సచిన్ రాకపై సమాచారం తెలుసుకున్న అభిమానులు.. భారీగా అక్కడకు చేరుకున్నారు. ఆయనతో సెల్ఫీలు, ఫోటోలు తీసుకునేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

నవక్రీడ

## పంజాబ్ కింగ్స్ ఆల్‌రౌండర్ మ్యాక్స్‌వెల్‌కు జరిమానా..



**చెన్నై-నవభూమి:** చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి నందుకు పంజాబ్ కింగ్స్ ఆల్ రౌండర్ జరిమానా విధించారు. మాక్స్‌వెల్‌కు మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు ఓ డీమెరిట్ పాయింట్‌ని జోడించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి లోని ఆర్టికల్ 2.2లోని లెవల్ 1 తప్పదానికి పాల్ప డ్డాడు. ఇందుకు సంబంధించి మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయా నికి మ్యాక్స్‌వెల్ సైతం అంగీకరించాడని, దాం తో మ్యాచ్‌ఫీజులో 25శాతం కోత విధిస్తున్నట్లు బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే, మ్యాక్స్‌వెల్ చేసిన తప్పేంటో మాత్రం చెప్ప లేదు. సీఎస్‌కేతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ బ్యాటింగ్‌లో విఫలమ య్యాడు. కేవలం ఒక పరుగు చేసిన పెవిలి యన్‌కు చేశాడు. సీఎస్‌కే స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఈ మ్యాచ్ లో పంజాబ్ జట్టు 18 పరుగుల తేడాతో విజ యం సాధించిం ది. పంజాబ్ జట్టు ప్రస్తుతం నాలుగు మ్యాచ్‌ల్లో మూడు విజయాలు, ఒక ఓటమితో ఆరు పాయింట్లతో పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానంలో ఉంది. ఇదిలా ఉండగా.. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిం చినం దుకు ఒక ఆట గాడికి జరిమానా విధిం చడం ఇదే తొలిసారి కాదు. ఈ ఐపీఎల్ సీజ న్‌లో పలువురు ఆట గాళ్లకు జరిమానా విధిం చారు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**